website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్

విడిప్రతి : రూ. 15/-
అక్టోబర్ 2016 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-



శ్రీమత్ బాలా త్రిపురసుందరీదేవి అమ్మవారు, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

మయూర్ అగరుబత్తీలు
మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు
మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ॥
ఉచితం

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur



# సర్వదేవ ప్రతిష్ఠా కల్పః

(ఋగ్వేదాగమకల్పః వైదికా గమగ్రన్థః)


సంకల్ప కర్త : ఆయుర్వేదాగమాచార్య, అర్షవిద్యా విశారధః

డా॥ అయిలావఝ్ఝల రామకృష్ణ శాస్త్రి

ఋగ్వేద ప్రకాశం సర్వదేవతలకు ప్రతిష్ఠా క్రమణిక.

వెల : 550/-

రిజిష్టర్ పార్శిల్‌లో పంపబడును.



# ఋగ్వేద సూక్త మంజరి

వెల : 250/-

(రిజిష్టర్ పార్శిల్‌తో సహా)

సంకలన కర్త : ఉభయాశాఖా ప్రయోక్త, జ్యోతిష్య వాచస్పతి

బ్రాహ్మణపల్లి మురళీమోహనశర్మ


యం.ఓ/డి.డి./ ఆన్‌లైన్‌లో పంపవచ్చును. ఆంధ్రాబ్యాంకు నెం. 073210100063431 (ఎ. నాగేశ్వర శర్మ) IFS Code : ABN516011502 చెక్ ట్రాన్స్‌ఫర్ / నెట్ ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. ఆన్‌లైన్‌లో నగదు కట్టేవారు అదనంగా రూ. 60/- చెల్లించవలెను. (బ్యాంకు సర్వీసు చార్జి)

యం.ఓ. పంపేవారు : అయిలావఝ్ఝల రామకృష్ణశాస్త్రి

ప్లాట్ నెం. 90-815/ఎ, భావనారాయణ నగర్, మైదుకూరు రోడ్, గుంతపల్లె క్రాస్ రోడ్డు దగ్గర, YSR బొమ్మకు తూర్పుగా, బద్వేలు - 516 227. కడప జిల్లా.

సెల్ : 98493 36284, 97049 92065

# " యజ్ఞోపవీతం " పాఠకులకు అద్భుత అవకాశం



యజ్ఞోపవీతం చందాదారులు " సాయి సన్నిధి " పత్రికను తెప్పించుకొనుటకు అద్భుత అవకాశం కల్పిస్తుంది. వార్షిక చందా : రూ. 200/-లు. యజ్ఞోపవీతం పత్రిక చందాదారులు రూ. 180/- పంపితే మీకు సంవత్సరం పాటు " సాయి సన్నిధి " పత్రిక పంపబడును.



కొత్తగా " యజ్ఞోపవీతం " మరియు " సాయి సన్నిధి " ఒక సంవత్సరం పాటు పత్రిక తెప్పించుకోదలచిన వారికి కేవలం రూ. 350/- పంపిన ఒక ఏడాది పాటు రెండు పత్రికలు పంపబడును.

వివరములకు : 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

# ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No:
నెం:30186257961For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No:
నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
డి.డి.లు యజ్ఞోపవీతం, మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

## ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


## యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, ప్రకటనల విభాగం.




ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.

**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


సంపుటి : 14 (9) అక్టోబర్ 2016 సంచిక : 7


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. *పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక




మా ప్రతినిధులు :4
సంపాదకీయం :5
నవంబరు నెల శుభముహూర్తాలు :6
రెండేళ్ళకే విమర్శలను ఎదుర్కొంటున్న కార్పొరేషన్ :7
బ్రాహ్మణ ధర్మం-శ్రీతోటపల్లి శ్రీధర్‌శర్మ. : 8
భారతీయ విద్యావిధానం గొప్పతనం :9
**ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం :10,11
వార్తలు :12
ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి :13
వార్తలు :14,15,16
ఫోటోవార్తలు :17
**ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు శ్రీరాముడు -శ్రీలక్కరాజు :18
వార్తలు :19
వీధుల్లో బిచ్చమెత్తుకున్న వ్యక్తి రూ.30కోట్ల టన్నవర్ :20
**ధారావాహికం:** సోదరి బృందంతో కృష్ణవేణి-ముళ్ళపూడి,మున్నలూరి :21,22
భారతదేశంలోని వివిధరాష్ట్రాలలో బ్రాహ్మణుల జనాభా వివరాలు :23
రామాయణంలో సుందరాకాండ- మానసిక విశ్లేషణా శాస్త్రం :24
పురాణ మీమాంస :25
సమాజానికి బ్రాహ్మణులు చేసిన సేవ :26,27
వార్తలు :27
భగవద్గీత అంటే ఏమిటి? :28
**ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం :29
నిత్యసాధన :30
చండీ హెూమ విశిష్టత :31
**ధారావాహికం :** చిన్నారుల పేజి-రఘుమహారాజు-కౌత్సుడు :32
**ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం-
ఈ ట్రిప్స్ పాటిస్తే కళ్ళద్దాలు వాడాల్సిన పనిలేదు :33
అక్టోబర్ నెల రాశిఫలాలు :34,35
యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం :36
హైదరాబాద్ వివాహ సమాచారం :37
వివాహ పరిచయవేదిక సమాచారం-ప్రకటనలు :38



**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.(తొలగించాం)

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.(తొలగించాం)

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57/-అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించకపోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.- సంపాదకులు.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,**మార్కాపురం **శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ.యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా లేకుండా** నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 944045 8966*****కు** *యస్.యమ్.యస్ తప్పక పంపాలి.* అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**పక్రాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

***చందాదారులకు విజ్ఞప్తి;*** పోస్టల్‌వారు చందా నెంబరు, చందా ముగింపు వివరాలు అడ్రసుపై ప్రింట్‌చేయ కూడదని తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర వివ రాలు ఈ నెలనుండి తెలుపలేకపోతున్నాం. -సంపా॥

## సెప్టెంబర్ నెలలో యజ్ఞోపవీతం చందా చేర్పించిన ఆత్మీయులు

మా ఉండి ప్రతినిధి శ్రీ కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం -7వార్షిక చందాలు.

మాహైదరాబాద్ ప్రతినిధి శ్రీ డి.కాశీనాథ్‌శర్మ, శ్రీఏ.సుదర్శనరావు చెరొక వార్షిక చందా

మా నెల్లూరు ప్రతినిధి. శ్రీ వంకా శ్రీహరి ప్రసాదరావు - 3 వార్షిక చందాలు.


మా ఆత్మీయులు శ్రీ యం.సూర్యనారాయణ ఒంటుమల్లి,కృష్ణాజిల్లా- 3 వార్షిక చందాలు.

త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం -2 వార్షిక చందాలు

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

**శీలమనేది ఒక వ్యక్తి గెలుచుకునే వస్తువు కాదు. జాగ్రత్తగా కాపాడుకొనేదే శీలం.**

గాయత్రి యంత్రం






## సంపాదకీయం

# రాజకీయ ఒత్తిళ్ళలో బ్రాహ్మణ కార్పొరేషన్

బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఇపుడు ప్రతి విషయం లో రాజకీయ జోక్యం వుండడంతో కార్పొరేషన్ లక్ష్యాలకు తూట్లు పడుతున్నాయి.

కార్పొరేషన్ తెలుగు దేశం పార్టీ ఏర్పాటు చేసినా బ్రాహ్మణజాతి అభ్యున్నతి కోరుతూ ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. అన్ని కార్పొరేషన్ల నడవడిక మాదిరిగానే రాను రాను దీని దశ,దిశలు మారిపోతున్నాయి.

శ్రీచెంగవెల్లి వెంకట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైనప్పటి నుండి కార్పొరేషన్ కార్యకలాపాలు చాలా కాలంపాటు పారదర్శకంగా సాగాయి. తర్వాత ఆయన కార్పొరేషన్ పథకాల ప్రచారానికి వెళ్ళే ప్రాంతాలలో రాజకీయ ఒత్తిళ్ళతో ఆయా సభల్లో వారి ప్రాతినిధ్యంతో జరిగాయి. ఇహ ఐ.వై.ఆర్.కృష్ణారావు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనప్పటి నుండి తెలుగుదేశం పార్టీ జోక్యం ఎక్కువైందనే చెప్పాలి. ఆయన స్వంత జిల్లాలోనే బ్రాహ్మణులకు సుమారు ఐదు దశాబ్దాలుగా బ్రాహ్మణులకు సేవనందిస్తున్నవారిని ప్రక్కన పెట్టి కేవలం తెలుగు దేశం పార్టీ అర్హతగా వారిని ఆయన కార్పొరేషన్ నిధులతో ఖర్చు చేసిన సభలో వారికి పెద్దపీట వేశారు.అంతటితో ఆగలేదు. ఆయన జిల్లాలో బ్రాహ్మణ సహకార కో ఆపరేటివ్ సొసైటీలో ఎక్కువ సంఖ్యలో డైరెక్టర్ల నియామకం జరిగింది.అయితే కృష్ణారావు తన వర్గాన్ని ఏర్పాటుకు కృషిచేశారని పిస్తుంది. వారంతా తెలుగుదేశం పార్టీవారే కాదు. ఇతరులూ ఉన్నారు.

బ్రాహ్మణ సహకార సొసైటీలో పదవుల పందారం ఏ ప్రాతిపదికన జరిగిందో అధికార తెలుగుదేశం పార్టీవారికే తెలియదు.ఒక్క కృష్ణారావుకే ఎరుక.

బ్రాహ్మణ కుటుంబాల సర్వే అని సుమారు 8నెలల క్రితం చేసిన ప్రకటన నత్తనడక నడుస్తుంది.ఈ సర్వేను ఒక ప్రవేట్ సంస్థద్వారా చేస్తున్నామని,ఆయా ప్రాంతాల బ్రాహ్మణ సంఘాలవారు సహకరిచాలని 13జిల్లాల స్థాయిలో సమావేశాలలో వెల్లడించారు. అయితే ఏమైందో తెలియదు. ఆఖరుకు జిల్లాస్థాయిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నియమింపబడిన కార్పొరేషన్ కో ఆర్డినేటర్లకు అప్పగించారు.వాళ్ళలో కొందరు చాలా శ్రద్ధగా పనిచేస్తున్నారు. మరికొందరు ఇదెక్కడి తద్దినంలా భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలవారు సహకరించకపోతే కొన్ని ప్రాంతాల్లో ఆయా బ్రాహ్మణ సంఘాలకు అప్పగిస్తే,వారు సర్వే ప్రారంభించేసరికి తాము తెలుగుదేశం పార్టీ వారమని తామే సర్వే చేయాలని కోఆర్డినేటర్లను ఒత్తిడిచేసి కార్పొరేషన్ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలు చేపట్టారు.ఇది రాజకీయజోక్యంతో సాగుతున్న చర్య కాదా?



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకుడు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# నవంబరు నెల
## శుభ ముహుర్తాలు

నవంబరు-3,గురువారం-కార్తీక శుక్ల చవితి,మూల,కన్య తెల్వారురుఝామున గం॥ 3.57ని॥లకు వివాహం.

నవంబరు-4,శుక్రవారం-కార్తీక శుక్ల పంచమి,మూల,ధనస్సు ఉద॥ గం॥11లకు వివాహం.

నవంబరు-6.ఆదివారం-కార్తీక శుక్ల సప్తమి,శ్రవణం కన్యాలఘ్నం తెల్లవారురుఝామున 3.46ని॥లకు వివాహం.

నవంబరు-12,శనివారం-కార్తీక శుక్ల త్రయోదశి,అశ్వని కన్యాలఘ్నం తెల్లవారుఝామున గం॥ 3.22ని॥లకు వివాహం.

నవంబరు-12,శనివారం-కార్తీక శుక్ల త్రయోదశి,రేవతి,ధనస్సు ఉదయం.గం॥10.29లకు వివాహం,గృహారంభం, గృహ ప్రవేశం.

నవంబరు-13,ఆదివారం-కార్తీక శుక్ల చతుర్ధశి,అశ్వని,ధనస్సు లఘ్నం ఉదయం.గం॥ 10.25ని॥లకు వివాహం, గృహారంభం.

నవంబరు-16,గురువారం-కార్తీక బహుళ తదియ ,మృగశిర,కన్యా లఘ్నం,తెల్లవారురుఝామున గం॥ 3.07ని॥లకు, వివాహం.

నవంబరు-16,గురువారం-కార్తీక బహుళ తదియ ,మృగశిర,తులా లఘ్నం,తెల్లవారురుఝామున గం॥ 5.58ని॥లకు, వివాహం.

నవంబరు-16,గురువారం-కార్తీక బహుళ విదియ ,రోహిణి,ధనస్సు లఘ్నం,ఉదయం గం॥ 10.13ని॥లకు, వివాహం,గృహారంభం,గృహప్రవేశం.

నవంబరు-18,శుక్రవారం-కార్తీక బహుళ పంచమి,పునర్వసు,కన్యా రాత్రి గం॥ 2.50ని॥లకు వివాహం.

నవంబరు-20,ఆదివారం-కార్తీక బహుళ అష్టమి,మఖ్ఖా,తులా లఘ్నం తెల్లవారురుఝామున గం॥ 5.42ని॥లకు వివాహం

నవంబరు-23,బుధవారం-కార్తీక బహుళ దశమి,ఉత్తర కన్య,రాత్రి తెల్లవారురుఝామున గం॥ 5.31ని॥లకు వివాహం

నవంబరు-23,బుధవారం-కార్తీక బహుళ దశమి,ఉత్తర,ధనస్సు,ఉదయం.గం॥ 9.46ని॥లకు వివాహం,గృహారంభం, గృహప్రవేశం.

నవంబరు-24,గురువారం-కార్తీక బహుళ ఏకాదశి,హస్త,కన్యలఘ్నం రాత్రి గం॥2.35ని॥లకు వివాహం.

నవంబరు-24,గురువారం-కార్తీక బహుళ ఏకాదశి,హస్త,తులా లఘ్నం,తెల్వాఆరురుఝామున గం॥ 5.27ని॥లకు వివాహం

నవంబరు-24,గురువారం-కార్తీక బహుళ ఏకాదశి హస్త,ధనస్సు,ఉదయం గం॥ 9.42ని॥లకు వివాహం,గృహారంభం

నవంబరు-25,శుక్రవారం-కార్తీక బహుళ ద్వాదశి,చిత్తా,కన్య,రాత్రి గం॥ 2.31ని॥లకు- వివాహం.

నవంబరు-25,శుక్రవారం-కార్తీక బహుళ ద్వాదశి,చిత్తా,తులా లఘ్నం,తెల్లవారురుఝామున గం॥ 5.23ని॥లకు వివాహం

నవంబరు-26,శనివారం-కార్తీక బహుళ ద్వాదశి,స్వాతి,కన్యాలఘ్నం.రాత్రి.గం॥ 2.27ని॥లకు వివాహం.

నవంబరు-26,శనివారం-కార్తీక బహుళ త్రయోదశి,స్వాతి,తులా లఘ్నం తెల్లవారురుఝామున గం॥ 5.19ని॥లకు వివాహం.

నవంబరు-26,గురువారం-కార్తీక బహుళ ద్వాదశి,చిత్తా,ధనస్సు లఘ్నం,ఉదయం.గం॥ 9.34ని॥లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం.

నవంబరు-27,ఆదివారం-కార్తీక బహుళ త్రయోదశి,స్వాతి,ధనస్సు లఘ్నం,ఉదయం గం॥ 9.30ని॥లకు వివాహం, గృహారంభం.

నవంబరు-30,బుధవారం-మార్గశిర శుక్ల విదియ మూల తుల తెల్వాఆరురుఝామున గం॥5.03ని॥లకు వివాహం.

# రెండేళ్ళకే విమర్శలను ఎదుర్కొంటున్న కార్పొరేషన్

బ్రాహ్మణ కార్పొరేషన్ పట్ల మొట్టమొదటిసారిగా విశాఖ శారదాపీఠం స్వామీజీ శ్రీస్వరూపానందేంద్ర పబ్లిక్ డయాస్ మీద విమర్శాస్త్రాలు సంధించారు. అప్పటికి స్వామిజీ వెల్లడించిన స్థాయిలో అప్పటికి అంత పరిస్థితిలో లేదని **యజ్ఞోపవీతం** కూడా కార్పొరేషన్‌ను సమర్థించింది. అయితే ఇక రాను రాను కార్పొరేషన్ కార్యకలాపాల్లో రాజకీయ జోక్యం ఎక్కువయ్యింది. దీనికి కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఐ.వై. ఆర్ ఇండిపెండెంట్‌గా తన పనులు తాను చక్కపెట్టుకుంటున్నారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన వారినే జిల్లా స్థాయిలో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు కో ఆర్డినేటర్లగా నామినేట్ చేశారు. ఇంతవరకు ఎవరూ తప్పుపట్టేలాలేదు. వారు కూడా పెద్దగా కార్పొరేషన్ కార్యకలాపాలపై ఒత్తిళ్ళు తెచ్చిన దాఖలాలు లేవు. కాకపోతే తమ ప్రాతినిధ్యంతో ఆయా ప్రాంతాల్లో జరిగే అవగాహన సదస్సులలో సభావేదికపై ఆశీనులవుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దశాబ్దాలకాలంగా వున్న బ్రాహ్మణ సంఘ నేతల్ని వేదికపైకి పిలిచే సాంప్రదాయం ఐ.వై.ఆర్. పాల్గొన్న సభల్లో జరగడంలేదనే చెప్పాలి.

జిల్లా కోఆర్డినేటర్ల దృష్టికి వచ్చిన సమస్యలను ఐ.వై.ఆర్ పెద్దగా పట్టించుకొని పరిష్కరించిన విషయాలు ఏమీ లేవనే చెప్పాలి. భారతీస్కీం ఒకటీ సమర్ధవంతంగా అంటే 95శాతం నిర్వహించబడుతుంది. చాణిక్యపథకం తగినస్థాయిలో అందరికీ వినియోగపడడం లేదు. కారణాలు అనేకం. చరక ఆరోగ్యభీమ ఇచ్చేపథకం, కశ్యప-60 ఏళ్ళ వాళ్ళకు పెన్షన్ పథకం, గరుడ-అంతిమ సంస్కార పథకం కేవలం జూన్ నెలతో గడువు ముగించారు. ఈ మూడు పథకాలు నిరవధికంగా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నా, జిల్లా స్థాయి కో ఆర్డినేటర్లు సమావేశాల్లో తెలియజేసినా ఫలితం లేదు.

ఇక బ్రాహ్మణ సర్వే విషయం గత 8నెలలుగా తాము ప్రతిష్ఠాకరంగా భావిస్తూ నిర్వహించనున్నామని ప్రకటించిన ఈ విషయంపై తీవ్రస్థాయిలో నిర్లక్ష్యమే జరుగుతుంది. 13జిల్లాల్లో కనీసం 3జిల్లాల్లో కూడా ఈ సర్వే పూర్తికాలేదు. దీంట్లో రాజకీయ జోక్యం పెరిగిపోయి బ్రాహ్మణ సర్వే ఫారాలు విచ్చలవిడిగా పంపిణీ అయ్యాయి. అవి ఎంతవరకు కార్పొరేషన్ వరకు చేరతాయో లేదో తెలియదు. **ఉదాహరణకు:** మార్కాపురంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షునికి సర్వే ఫారాలు ఇచ్చిన తర్వాత, తెలుగుదేశంపార్టీ పై ఓడిపోయిన శాసనసభ్యుని జోక్యంతో ఈ పారాలు మళ్ళీ పంపిణీ చేశారు. దీంతో రెండవసారి రాజకీయ ప్రమేయంతో తీసుకున్న వ్యక్తి తన ఫాలోయర్స్‌కు ఎలాంటి నియమ నిబంధనలు తెలుపకపోవడంతో మార్కాపురంలో ఒక్కో ఇంటికి రెండు, మూడు ఫారాలు అందినవారికి అందాయి. అందనివారికి అసలు అందలేదు. సీరియల్ నెంబరు ఉదహరించబడిన ఈ ఫారాల గతి ఇలా తయారయ్యింది. ఇంతే కాదు మొదట ఇదే ఫారం ఇచ్చిన వ్యక్తి ఫారాలు చెల్లవని, తామిచ్చిన ఫారాలే చెల్లుతాయని ప్రచారం చేస్తూ మళ్ళీ ఈ ఫారాలనే పంపిణీ జరిగింది. ఇలా రాష్ట్రంలోని ఒక్క మార్కాపురంలోనే జరిగిందా? ఇతర ప్రాంతాల్లో కూడా ఇలా జరుగుతుందా అన్నది తెలియాల్సి వుంది. ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి ఆయా బ్రాహ్మణ సంఘాల సహకారంతో సర్వే చేస్తామన్న కార్పొరేషన్ అలా చేయకుండా జిల్లా స్థాయిలో వున్న వారి కో ఆర్డినేటర్లకు అప్పగించబడింది. వారు నానాతిప్పలు పడుతున్నారు. శాస్త్రీయంగా ఒక నిర్దిష్ట ప్రణాళికలా జరగాల్సి సర్వే చంద్రబాబు చేపట్టిన సర్వేలా ఉండనున్నది అని చెప్పేందుకు సందేహం లేదు. అన్నీ తప్పులు తడకలుగా వుంది ఆ సర్వే వల్ల ఏ ప్రయాజనం చేకూరలేదు. ఇదీ అలా తయారవుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

ఒక బ్రాహ్మణ సహకార సొసైటీలో డైరెక్టర్ల నియామకంలో ఐ.వై.ఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ పదవులకు అర్హత ఆయన వెల్లడించాల్సి వుంది. ఈసొసైటీలో సభ్యత్వం తీసుకోవడానికి ప్రతి బ్రాహ్మణుని అర్హత వుండగా, ఒక వర్గానికి, ఒక పార్టీస్థాయిలో సభ్యత్వాలను తీసుకోవడం విమర్శలకు తావిస్తున్నది. ఇంకా దీని కార్యకలాపాలు ప్రారంభం కాలేదు అయితే తీవ్రస్థాయిలో రాజకీయజోక్యం జరుగుతందని చెప్పడంలో సందేహం లేదు. విజయవాడలో సమావేశం జరుగుతుంటేనే ప్రకాశం జిల్లాకు చెందిన వారు పలువురు ఆన్‌లైన్‌లో సొసైటీకి సభ్యత్వ చెల్లిస్తే వారికి రశీదు రాకపోతే వారు ఐ.వై.ఆర్ ముందే ప్రశ్నించారు. ఆయన కలుగజేసుకొని అందరికీ సభ్యత్వం ఇస్తానని హామీతో ఆరోజు గొడవ ఆగిపోయిందని ప్రత్యక్షంగా చూచినవారు వెల్లడించిన విషయం.

ఐ.వై.ఆర్. ఒక ఐ.ఏ.యస్‌గానే తన పనులు ఆయన ఇండిపెండెంట్ నిర్వహిస్తున్నారనే చెప్పాలి. ఇది పబ్లిక్‌లో కలిసి (మిగతా కార్పొరేషన్ల ఛైర్మన్ల కార్యకలాపాలు చూస్తే తెలుస్తుంది) పనిచేయలేకపోతున్నారనే చెప్పాలి. సభలు, సమావేశాల్లో పాల్గొనడంతో ఆయన నిత్య కార్యకలాపాలు ప్రారంభించబడి పూర్తవుతున్నాయి.

ప్రజల్లో మమేకమవ్వడానికి ఐ.వై.ఆర్ కృషిచేయాలి. సమస్యలను సావధానంగా వినాలి, ఆ సమస్యకు పరిష్కారం గురించి తన వ్యక్తిగత పలుకుబడో లేదా తన హోదాతోనే ఆయన దరి చేరిన వారికి న్యాయం జరిగేలా చూడాలి. ప్రతి బ్రాహ్మణుని సమస్య ఆయనది కావాలి. తగిన పరిష్కారం వెతకి పరిష్కరించబడాలి. ఇది సామాన్య బ్రాహ్మడు ఆశ ఇది. ఇందులోని విషయాలను వారు పరిశీలించి ఒక ప్రభుత్వ అధికారిగా గాక ఒక ఆత్మీయుడుగా, ఒక ఇంటి పెద్దగా భావించేలా తగు అడుగులు వేయాలని కోరుతున్నాం. **-ఓరుగంటి మల్లిక్, సంపాదకులు**

# బ్రాహ్మణ ధర్మం.

– శ్రీ తోటపల్లి శ్రీధర్‌శర్మ.

ఒకరు మనల్ని గౌరవిస్తున్నారన్నా,నమస్కరిస్తున్నారన్నా ఆ ఘనత మనది కాదు. ఆ గొప్పతనం మనం పాటిస్తున్న వైదిక సాంప్రదాయంది. మనం నేర్చుకున్న వేదానిది.

ఎంత కాలం మనం వైదిక ధర్మానికి కట్టుపడి వుంటామో,నియమనిబంధనలతో మడి ఆచారాలతో విప్ర ధర్మాలతో సంస్కారవంతమైన జీవనాన్ని గడుపుతామో,అంత కాలం వరకే ఈ గౌరవ మర్యాదలు మనం పొందగలుగుతున్నాము.

ఏ వర్ణస్థులైనా వారి ధర్మాలను వారు వదిలేసినా వారు సంఘంలో గౌరవింపబడుదురేమో గానీ బ్రాహ్మణుడు మాత్రం,(అందునా వైదిక వృత్తిలో ఉన్నవారు మాత్రం) వాని ధర్మాలను వదలిన మరుక్షణమే అతడు భ్రష్టుడుగా పరిగణింప బడతాడు.అందుచేతనే ఏ పురాణ కథలోనైనా పాపకర్మాలతో పతనమైన వారి గురించి చెప్పే సందర్భంలో ఆ పాత్రను బ్రాహ్మణుడిగానే చూపించారు.

అందువలన ఈ గౌరవ పురస్కార సత్కార్యములు మనకే అనుకొని మురిసిపోయి గర్వించకుండా లోక మంతా గౌరవించుచున్నది మన శ్రౌత,మార్త,నిత్య కర్మానుష్టాన సాంప్రదాయాన్ని మాత్రమే అను విషయం గుర్తించి, ఆ బాధ్యతను మనం సక్రమంగా శిరోధార్యంగా మోస్తున్నంత కాలమే ఈ ప్రపంచంలో మన మనుగడ మన ఉనికి. అలాకాక వాటిని విస్మరించిననాడు (వదిలేసిన నాడు) లోకంలో మనమంతా హీనంగా చూడబడేవాడు మరొకడు ఉండడు.

అందరూ అనుకుంటున్నట్లు బ్రాహ్మణీకం అనేది ఓ ఘనత ఏమాత్రం కాదు. ఇది పులిమీద స్వారీ వంటిది. జాగ్రత్తగా దానిమీద స్వారీ చేసినంత వరకే.(నియమంగా ఉన్నంత వరకే) మీ గౌరవం ఒక్కసారి దానిమీదనుంచి దిగావా? అదే అంతానికి కారణమవుతుంది.

**ఇది ఎవరికో నేను ఉపదేశిస్తున్నది కాదు. నాకు నేనే అంతర్ముఖుడనై చెప్పుకుంటున్న ఉపదేశం.ఈ క్రింది కథ సారాంశం చూస్తే ఎందుకో ఇది మనగురించే చెప్పిన కథలా అనిపించింది. –**

ఈ కలియుగంలో ఈ నాస్తిక సమాజంలో వైదిక ఆచార వ్యవహార ధర్మాలను పాటించడం నిజంగా అతి భారమే. అందుకే ఆ బరువులు మోసే గాడిద పాత్రతో పోల్చుకోవడానికి మనమేమీ బిడియ పడక్కరలేదు.అది మోసిన దేవతా విగ్రహమే మన పవిత్రమైన వైదిక ధర్మం.అది మోసినంతకాలమే మనకు గౌరవం.ధర్మాన్ని వదిలేస్తే మనకి దానిలా సంఘంలో చీత్కార అవమానాలే. ఒక సారి ఈ కథ మీరు చదవండి–

## జ్ఞానోదయం

ఒక ఊరిలో ఒక శిల్పి ఉండేవాడు. అతను చాలా అద్భుతంగా బొమ్మలు చెక్కేవాడు. అలా చెక్కిన బొమ్మలను తన గాడిదపై తీసుకెళ్ళి ప్రక్క ఊరితోని సంతలో అమ్ముకొనేవాడు. ఒకరోజు ఆ శిల్పి ఒక దేవత బొమ్మను చెక్కాడు. బొమ్మ చాలా అందంగా,దైవత్వంతో ఉన్నట్లు ఉంది. ఆ బొమ్మను జాగ్రత్తగా గాడిదమీద పెట్టుకొని ప్రక్క ఊరికి తీసుకొని వెళుతున్నాడు. దారిలో వెళ్ళేవారు ఆ దేవత బొమ్మను చూచి,నిజంగా ఆబొమ్మను దేవతగా భావించి,దండం పెట్టుకొని వెళుతున్నారు. అయితే ఇదంతా గాడిదకి మరొక రకంగా అనిపించింది. అందరూ తనను చూచి,తనకే నమస్కారం చేస్తున్నారని అనుకున్నది.అలా నడుస్తున్న కొద్దీ అందరూ ఆగి ఆగి నమస్కారాలు చేయడంతో గాడిదకు గర్వం పెరిగింది. ఇంతమందికి నేను పెద్దమనిషిలాగా గౌరవం ఇవ్వాలని పించేలా అనిపిస్తున్నానా అని ఆశ్చర్య పోయింది. ఇక నేనెవ్వరి మాట విననవసరంలేదని అనుకున్నది. కొందసేపు అయ్యాక దానికి కాళ్ళు నొప్పులు పుట్టాయి. దారిమధ్యలో ఆగిపోయింది. గాడిద ఆగిపోయినా దానిపైన దేవతకి ప్రజలు ఇంకా దండాలు పెడుతూనే పోతున్నారు.గాడిద ఆగిపోయిందేమిటా అని శిల్పి గాడిదను ఎంత సముదాయించినా అది కదలలేదు.ఊరివాళ్ళంతా నాకు గౌరవ మిస్తుంటే నేను గొప్ప కదా! మరీ గొప్పవాళ్ళు మరి యజమానుల మాటని ఎందుకు వినాలి అనుకొని అక్కడ నుండి కదలలేదు.శిల్పికి విసుగు వచ్చి దేవతా విగ్రహాన్ని గాడిదపై నుండి తీసి తన తలపైన పెట్టుకుని ముందుకు సాగాడు. ఆ పోతే పోయాడు అనుకొని గర్వంతో కళ్ళుమూసుకుంది గాడిద. కొద్దిసేపటి తర్వాత ఒక్కరు కూడా తన దగ్గర లేరు. అందరూ తన యజమాని వెనుకే దండాలు పెట్టుకొని వెళుతున్నారు. ఇంతలో దారిలో అడ్డంగా వున్నదని ఒకతను గాడిద వీపుపై కర్రతో కొట్టాడు. దాంతో గాడిదకు జ్ఞానోదయం అయింది. అనవసరంగా నన్ను నేను గొప్పగా ఊహించుకున్నాను.ఇంకాసేపు ఇక్కడే వుంటే నా వీపు పగిలిపోయేలా వుంది అని యజమాని దగ్గరికి పరిగెత్తింది. **తనకు దక్కే మర్యాదలు మనం పాటిస్తున్న ధర్మానికే గానీ మనకు కాదు. అది వ్యక్తిగతంగా మనకే అనుకొని గర్వపడి విర్రవీగడం అవివేకం.**

# భారతీయ విద్యావిధానం గొప్పతనం

ఆంగ్లేయుల దాస్యం నుంచి మనదేశం 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్య పొందింది.కానీ ఆంగ్లేయుల దాస్య శృంఖలాలలో మనం ఈనాటికీ చిక్కుకొని ఉన్నాము. ఆంగ్లేయులు భారతీయ విద్యా విధానానికి మహోపకారం చేశారని భావిస్తున్నాం.కానీ వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంది. ఆంగ్లేయులు మన విద్యావిధానికి ఉపకారం చేయకపోగా,భారతదేశంలో గల సుసంపన్నమైన విద్యావిధానాన్ని నాశనం చేశారు.మనదేశానికి స్వాతంత్ర్య వచ్చిన తర్వాత ఉత్తమ చరిత్రవేత్త అయిన ఆచార్య ధర్మపాల్ లండన్,ఫ్రాన్స్,జర్మని మొదలైన దేశాలకు వెళ్ళి 40సంవత్సరాలు విశేష అధ్యయనం చేశాడు. అనేక ప్రమాణాలు సమకూర్చుకున్నాడు.వాటిని లోతుగా పరిశీలిస్తే- ఆంగ్లేయులు రాకముందు భారతదేశంలో విద్యావిధానం మహోన్నతంగా ఉందని తెలుస్తుంది. **భారతీయ విధానం గురించి ఎంతో సమాచారం సేకరించిన మెకాలే 1835 ఫిబ్రవరి 2న బ్రిటీష్ పార్లమెంటులో ప్రసంగించాడు. ఆ ప్రసంగంలోని వివరాలన్నీ నేటికీ రికార్డులలో లభ్యమవుతున్నాయి. వాటిలో కొన్ని విశేషాలు (మెకాలే చెప్పినవి)-**

**1.**నేను భారతదేశమంతటా చూసాను. ఆ దేశంలో ఎక్కడా ఏ ప్రదేశంలోనూ చూద్దామన్నా దరిద్రుడు నాకు కనపడలేదు.

**2.**సూరత్ (గుజరాత్) పట్టణంలో వున్న సంపద యూరప్‌లోని అన్ని పట్టణాలలో ఉన్న సంపదకంటే ఎక్కువ.

**3.**భారతదేశంలో మహత్తర సంపద ఉండడానికి కారణం - ఆ దేశంలోని విద్యా వ్యవస్థయే.

**4.**భారతదేశంలో దాదాపు 100పాళ్ళు అక్షరాస్యత ఉన్నది. దక్షిణ భారత దేశంలో అక్షరాస్యత నూటికి నూరు పాళ్ళు సంపూర్ణంగా వుంది.పశ్చిమ భారతదేశంలో 98శాతం ఉన్నవి. ఇతర ఉత్తరదేశంలో దాదాపు 82శాతం, మధ్య భారతంలో 87శాతం అక్షరాస్యత వుంది. భారతదేశం విద్యాసంపన్నమని నేను చెప్పగలను.

**5.**భారత దేశంలో 7లక్షలా 32వేల రెవిన్యూ గ్రామాలు వున్నవి. వాటిలో పాఠశాల లేని ఊరు లేదు.స్కూలును వారు గురుకులాలు అంటారు. అన్నివర్గావారికి చదువు చెబుతారు.

**6.**ఒక్కో గురుకులంలో 200నుంచి 20వేల మంది విద్యార్థులు చదువు కుంటారు. వాటిల్లో మానిటోరియం బోధనా పద్ధతి ఉన్నది.

**7.**గురుకులాల్లో విద్యాశిక్షణలను ఇస్తారు. నైతికత ఆధ్యాత్మికత,న్యాయం మొదలైన విద్యలు భోధిస్తారు.గణితం,రసాయన శాస్త్రం మొదలైనవి బోధించడం శిక్షణ అంటారు.

**8**.గురుకులాల్లో 18 విషయాలలో గణితం,ఖగోణ శాస్త్రం,విజ్ఞానం,ఇంజనీరింగ్,రసాయన శాస్త్ర మొదైనవి బోధిస్తారు. ఒక విషయం పూర్తి అయిన తర్వాత మరొక విషయం బోధిస్తారు.

**9.**భారత దేశంలో ఇపుడు 1835లో 15వేల 800హయ్యర్ స్టడీ సెంటర్స్ (విశ్వవిద్యాలయాలు ఉన్నాయి).

**10.**భారతదేశంలో 32వేల కంటే ఎక్కువ స్కూళ్ళు వుండగా బ్రిటన్‌లో 240స్కూళ్ళు మాత్రమే ఉన్నాయి.

**11.**గురుకులాల్లో మెటలర్జీ నేర్పిస్తారు.తప్పులేని లోహాన్ని తయారు చేసే విధానం భారతదేశం నుంచే వచ్చింది.

**12.**దక్షిణ దేశంలో కావేరి నదీ సమీపంలో ఒక గురుకులం వుంది. అది సివిల్ ఇంజనీర్‌కి సంబంధించింది.ఈ గురుకులంలోని ఆచార్యులు, విద్యార్థులు క్రీస్తు శకం 12వేల 38లో ప్రపంచంలోనే మొట్టమొదటి ఆనకట్ట నిర్మించాడు.

**13.**హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగాడే విశ్వవిద్యాలయం శస్త్ర చికిత్సా బోధనకు ప్రసిద్ధమైనది. అక్కడ కాలిన భాగంలో చర్మాన్ని తీసి ముక్కుకి పెట్టడం నను కళ్ళారా చూచాను(మైకెల్).అది 21రోజుల్లో పూర్తిగా నయమైంది. దీన్ని రైనోప్లాస్టీ అంటారు. ఇలా ఆంగ్లేయులు రాకపూర్వం భారత దేశంలో విద్యా వ్యవస్థ గురించి ఎన్నో విశేషాలు మెకాలే ప్రస్తావించారు. ఇది దృష్టిలో పెట్టుకొనే మెకాలే భారతదేశాన్ని నాశనం చేయాలంటే ఇపుడు ఉన్న విద్యావిధానాన్ని ధ్వసం చేయక తప్పదు.అలా చేయకపోతే ఆదేశాన్ని బానిసల రాజ్యంగా చేయలేము అన్నారు.ఫలితంగా మెకాలే విద్యావిధానం రూపొందించడం మనపై రుద్దబడింది.

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**




వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

గతసంచిక తరువాయి. . .

వ్యాస ప్రణీతమగు

ఆధ్యాత్మ రామాయణం.



## కిష్కింధా కాండము

శ్రీరాముడు లక్ష్మణ సమేతుండై పంపాసరోవరం చేరెను. సకల సరోవరములందునూ శ్రేష్ఠమగు పంపా సరోవరమునుగని రామభద్రుడు ఆనందాశ్చర్య పరవశుడయ్యెను. ఆ సరస్సు క్రోసు దూరము విస్తీర్ణము కలిగి, అతి లోతైనదిగా ఉండిననూ,నిర్మలమైన జలములతోనూ,విరివిగా వికసించిన పద్మములు,కుముదములతో శోభిల్లుచుండెను.అందు హంస కారుండవాది పక్షిగణములు సంచరించు చుండెను. నీటికోళ్లు నీటి పక్షులు,క్రౌంచములు మున్నగు పక్షుల మధురారవములతో మంజులపై ఆ సరోవరము మనోహరముగ ఉండెను.

అక్కడ ఆ సరస్సు జలములకు ముగ్ధుడైన శ్రీరాముడు ఆ జలములను స్పృశించి,లక్ష్మణ సహితుడైన స్నాన ఆచమనాదులు ఆచరించి,ఆ సరోజలములను త్రాగి.చల్లని నీడ పట్టున నడచుచూ,ఋష్యమూక గిరిలోయలు మీదుగా ధనుర్బాణ ధారులూ, జితేంద్రియులూ,జటావర్క తేజోవంతులు,అమిత పరాక్రమశాలుడగు రామలక్ష్మణ అన్నదమ్ము లిరువురూ,ఋష్య మూక గిరి శోభను తిలకించుచు నడుచుచుండగా-వారి రాకను నల్వురు వానరులతో నిలిచి ఉన్న సుగ్రీవుడు తిలకించి,వేంటనే భీతితో, గిరి పై నున్న శిఖరము నధిరోహించినాడు. హనుమంతుణ్ణి జూచి - హనుమా ఎవ్వరీ ఇరువురు వీరవర్యులు? ద్విజవేషమున వెళ్లి తెలుసుకొనుము. నన్ను కడతేర్చుటకై వాలిచే పంపబడిన వారు కారు కదా? నీవు వారిరువురితో సంభాషించి వారి అంతరంగమును గ్రహించి రమ్ము. వారు ఇరువురూ శిష్ఠ మనస్కులాదుష్టహృదయులా,అన్నది అన్నియునూ వినయము నటిస్తూ, వివరముగా తెలుసుకొని రమ్ము అంటూ సుగ్రీవుడు హనుమంతుణ్ణి పంపెను.

హనుమంతుడు అట్లేయని బ్రహ్మచారి బ్రాహ్మణ రూపమున శ్రీరాముణ్ణి వినయముతో,ముందుకు వంగి రామపాదములకు నమస్కరించి,మీ ఇరువురు పురుషశ్రేష్ఠులూ ఎవరు? దిశావలయమంతా ప్రకాశించు తేజస్సుతో ఉన్నారు. చూడ చూడ మీరు ముల్లోకములను సృజించువారని నా మనము చెప్పుచున్నది. మీరు ప్రకృతి పురుషులా లేక ముఖ్య దేవతా పురుషులా? ప్రపంచ కారణభూతులుగా తెలియుచున్నది.జగము అంతా నిండి ఉన్నవారనిపిస్తున్నది. భూభారము హరించుటకు శ్రితభక్త జన పరిపాలనకు,మాయారూప సంకల్పంఉతో,మానుషా కారమలో వీరిరువురూ సంచరించు చున్నట్లు తోచుచున్నది. పరమాత్ములకగు మీరు క్షత్రియాకృతిని ఉంటూ జగదు త్పత్తి స్థితి లయములను, దుర్మార్గుల వినాశనమునకు ఉద్యమించుటకు అవతరించి వారివలె తోచుచున్నది. సర్వ తంత్ర స్వతంత్రులు గనూ,సర్వహృదయ నియామకులగు నరనారాయణులై ఇందు చరించు చున్నట్టు గన్పించు చున్నది. అని హనుమ పలుకంగనే- శ్రీరాముడు లక్ష్మణుని ఉద్దేశిస్తూ "చూడుము లక్ష్మణా- ఇతడు అనేక వ్యాకరణ శాస్త్రమును అధ్యయనం చేసిన వానిలా కన్పట్టుచున్నారు. ఇతడు మాట్లాడు మాటల్లో పొల్లుమాట ఒక్కటీ లేదు. కించితైననూ అపశబ్దము లేదు" అని యని,హనుమను ఉద్దేశిస్తూ-

భూసురోత్తమా! నేను దశరధ పుత్రుడగు రాముడను, ఇతడు నా తమ్ముడు లక్ష్మణుడు.నా భార్యయగు సీతతో కలిసి పితృ కార్య పాలన కారణంగా అడవికి వచ్చితిని. దండ కారణ్యములో ఉంటిమి. ఇచట ఎవడో ఒక రాక్షసునిచేత నా సతి సీత అపహరింప బడినది. ఆమెను అన్వేషిస్తూ,ఇటకు వచ్చినాము, అని చెబుతూ బ్రాహ్మణోత్తమా! మీరెరుగరు' తెలుపుమని ప్రత్యుత్తర మొసగెను.

మహాభాగా! బుద్ధిశాలీ,సజ్జనుడూ పర్వతమున ఉంటున్నాడు. అతడు వాలి తమ్ముడు.అన్న వాలి చేత సుగ్రీవుడు ఇంటినుంచి తరిమివేయ బడినాడు. ఇతని భార్యను కూడా అపహరించినాడు. ఇహ నేను అంనీదేవి తనయుడను,నా పేరు హనుమంతుడు. రామా! నీకు సుగ్రీవునితోడి స్నేహము యుక్తముగా ఉందును. నీ సతిని అపహరించిన వాణ్ణి హతమార్చుటకు ఇతని సహాయము నీకు లభించగలదు. తమకు సమ్మతమైనచో ఇపుడే అతనివద్ద కేగుదము. రమ్ము'అనిన ఆంజనేయుని ప్రియ వచనములకు రాముడు సంతసిల్లుచూ,'కపివర్యా నేను అతని చెలిమి చేయుటకే వచ్చియుంటిని. మిత్రుడు కానున్న అతనికి ఏదైనా సహాయము చేయవలసి యున్నచో తప్పక చేసెదను. ఎట్టి సంశయము లేదు. అని అభయమొసంగగనే-హనుమంతుడు తన నిజ రూపము దాల్చి-రామా! నా ఇరు భుజములపై మీరిరువురూ అధిరోహించుడు,సుగ్రీవుడున్న కొండకొమ్మునకు పోయెదము' అనగనే

మిగతా ప్రక్కపేజీలో . . .

## 10వ పేజీ తరువాయి భాగం . . . .



రాముడు,లక్ష్మణుడు హనుమ భుజములపై కూర్చుండిరి. హనుమంతుడు ఒక్కపెట్టున ఎగిరి క్షణములో వారిరువుర్నీ గిరిశృంగము చేర్చి-ఒక చెట్టుకొమ్మ నీడను నిలిచిరి. హనుమంతుడు సుగ్రీవుని కడకేగి- రాజా! భయమును వీడుము. రామలక్ష్మణులు వచ్చి యున్నాడు. రామునితో స్నేహముచేసే అవకాశము లభించినది.నీవు అగ్నిసాక్షిగా ఆ రఘువరునితో చెలిమి చేసుకొనుము.ఉపేక్షించ వలదు అన-సుగ్రీవుని సహితముగా రామలక్ష్మణులున్న చెట్టుకడకు వచ్చిరి. హనుమ ఆ చెట్టుకొమ్మ నొకదానిని విరిచి సంతోష సంబర ములుప్పరిల్లుచుండగా వారిరువుర్నీ కూర్చుండ చేసెను. అందరూ ఆనందముతో ఆసీనులయ్యిరి. శ్రీరాముడు మొదట్నుంచీ జరిగిన విషయములన్నింటినీ పూస గ్రుచ్చినట్టు సుగ్రీవునకు తెలియచెప్పగా,అటు తరువాత సీతాపహరణం విషయం లక్ష్మణుడు తెలిపెను.

లక్ష్మణుని మాటలు విన్న సుగ్రీవుడు – రామా సీతాన్వేషణము నేను చేసెదను.శతృసంహారమునకు సహకరింతును.శతృపంహారమునకు సహకరింతును అంటూ,రామా! నేను చూచినది వివరింతును వినుము. ఒకసారి గిరిశిఖరముపై నా మంత్రులతో ఉంటిని-రామా! రామా! యని ఆక్రోశించుచూ, ఆకాశ మార్గమున కొనిపోబడుచున్న స్త్రీని కూడా కంటిమి. మమ్ము చూచిన ఆ పడతి ఒంటిపైనున్న నగలు తీసి ఉత్తరీయమున కట్టి- మేమున్న క్రిందకు చూచి ఆక్రోశించుచూ వదిలిపెట్టినది. నేను వెంటనే ఆ నగలవునో కాదో చూచి తెలుపుము- యని నగలమూటను తెప్పించి రాముని ఎదుట నుంచెను.

నగలను చూచిన వెంటనే రాముడు 'హా సీతా! అని విలపించెను. మాటిమాటికీ ఆ నగలను హృదయమునకు హత్తుకుంటూ సామాన్య మానవుని వలె విలపించడం చూచి-లక్ష్మణుడు రాముణ్ణి ఊరడించుచూ, అగ్రజా! మనం త్వరలోనే వానర రాజు సుగ్రీవుని సహాయముతో యుద్ధమున రావణుని వధించి,శుభలక్షణపతి సీతను తోడ్కొని వత్తుము అని అంటూ రాముణ్ణి ఓదార్చెను.

ఆ మాటలకు తోడుగ సుగ్రీవుడు హే-రామచంద్రా! నేనిపుడే ప్రతిజ్ఞ చేయుచున్నాను.యుద్ధమునందు రావణుని చంపి, జానకిని నీకు సమర్పింతును అని చెబుతుండగా, హనుమంతుడు అగ్నిని రగిల్చి-రామ సుగ్రీవు లిరువురు చేతనూ సవచ్ఛమైన మనస్సులతో ప్రతినలు చేయించగా,ఒకరి నొకరు ఆలింగనం చేసుకునిరి. అంత సుగ్రీవుడు వినమపూర్వకముగా తన ఉదంతమును వివరించసాగెను.

పరమ దుర్మార్గుడు,మాయపుత్రుడైన మాయావి అను వాడు కిష్కిందకు వచ్చి,వాలిని యుద్ధమునకు పిలిచెను. వాని పిలుపుల అరుపుల సింహనాదము సహించలేని వాలి,ధృఢంగా తన ముష్టిఘూతమును మాయావిపై ప్రయోగించెను.

దానితో అదిరి బెదరిన మాయాని తన గుహకు పరుగెత్తను. వాలియునూ నేనును వాణ్ణి వెంబడిస్తూ పరుగెత్తెను. వాలియునూ నేనును వాణ్ణి వెంబడిస్తూ పరిగెత్తి తిమి. మాయాని గుహలో చొరబడడం జూచి, మా యన్న వాలి గుహలోకి చొరబడుతూ,నన్ను గుహ బయటనే ఉండ మని చెప్పెను. ఒక నెల అయిననూ గాలి గానీ, మాయావి గానీ బయటకు రాలేదు. సరికదా, నెల దాటిన తరువాత గుహ నుండి రక్తము ప్రవాహము వలె బయటకు వచ్చు చున్నది. అది జూచి అన్న వాలిని మాయావి సంహరించి ఉండునని, మరల మాయావి ఎప్పటికైన కిష్కింద పైకి దండయాత్ర చేయ గలడని తలచి,ఒక పెద్ద బండ శిలను ఆ గుహకు కప్పివేసి-వాలి మరణించెనని దు:ఖిస్తూ ఇంటికి చేరితిని.

వారిని ఆ రాక్షసుడు హతమార్చెనని అక్కడివారిని చెప్పితిని. అందరూ దు:ఖితులైరి.రాజు లేకుండా ఉండరాదని అందరూ నన్ను కిష్కింద రాజుగా రాజ్యాభిషిక్తుణ్ణి చేయ దలచిరి. నాకు ఇష్టము లేకున్ననూ నేను రాజ్యాభిషిక్తుడనైతిని. ఇలా రాజ్యమును పరిపాలించుచుండగా ఒకనాడు వాలి తిరిగి వచ్చి నన్ను పరుషపు మాటలాడుచూ,ముష్టి ఘూతముతోబలముగ కొట్టనా రంభించినాడు. ఆ ముష్టిఘూతంబులను తట్టుకోలేక,నగరము విడిచి బయటకు పరుగెత్తితిని.రక్షణ కోసం పలు ప్రదేశములు తిరిగి ఈ ఋష్యమూక పర్వతం చేరితిని,నా అన్న వాలి ఋషి శాపమునకు భీతిల్లి, ఈ పర్వతమునకు రానేరడు. ఆ నాటి నుంచి మూఢాత్ముడూ, మహా భయంకరుడైన వాలి నా భార్యను కూడా చెర బట్టి అతడే అనుభవించుచున్నాడు. అప్పట్నుంచి భార్యను కోల్పోయి ఆశ్రయమునూ కోల్పోయి దు:ఖముతో ఇక్కడ కాలము గడుపుచున్నాను. రామా! ఈనాడు నీ పాదస్పర్శతో సుఖమునూ, శాంతినీ పొంద కలిగితిని" అంటూ ఒక నిట్టూర్పు విడిచాడు. అతి దు:ఖితుడైన సుగ్రీవుణ్ణి జూచి- రాముడు మరింత బాధపడినాడు.మిత్రమా! నీ శతృవగు వాణ్ణీ,నీ భార్యను అపహరించిన వాణ్ణీ, వేగమే వధించి వైచెదను.అంటూ సుగ్రీవునకు అభయముసగెను.

**మిగతా వచ్చేనెలలో . . .**

**యజ్ఞోపవీతం పత్రిక**
**ప్రతి బ్రాహ్మణుని హృదయ స్పంధన!**
**ప్రతి బ్రాహ్మణుడు ఈ పత్రిక ద్వారా లబ్ది పొందాలి!!**

## బహుముఖ ప్రజ్ఞాశాలి భానుమతి



డాక్టర్ భానుమతి రామకృష్ణ 92వ జయంతిని ఒంగోలు సి.వి.యన్ రీడింగ్‌రూం ఆవరణలో గాయత్రీ అధ్యాత్మిక సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ఇటీవల జరిగింది. ఈ కార్యక్రమం మండలి అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్ మాట్లాడుతూ వరవిక్రయం 1939లోని కాళింది పాత్రతో చిత్రరంగ ప్రవేశం చేసి లైలామజ్ను, 1949, మల్లేశ్వరి (1951),పల్నాటి యుద్ధం(1966), తదితర చిత్రాలలో నటించారు పద్మశ్రీ బిరుదు ఇచ్చినారని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో విప్పగుంట మల్లికార్జునరావు,బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కన్వీనర్ కామరాజుగడ్డ కుసుమకుమారి,సీనియర్ రంగస్థల నటులు రామపాటి ఆశీర్వాదం,కనమల రాఘవులు,విడసల మల్లికార్జున రావు,కల్యాణ్ వెంకటేష్. కె.కాశిబాబు తది తరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణ సేవా సంఘ యువజన అధ్యక్షులుగా ఆకొండి

కాట్రేని కోన: బ్రాహ్మణ సేవాసంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా కాట్రేనికోన గ్రామానికి చెందిన ఆకొండి మహేష్‌శర్మ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కాకినాడ చల్లా జగన్నాధశాస్త్రి కళ్యాణ మండ పంలో సెప్టెంబరు 20వతేదీన ఎన్నికలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు ఎదురుపాకకు చెందిన గొంతుర్తి సత్యప్రసాద్ కార్యదర్శిగా వేణుగోపాల్,యువజన విభాగంలో మహేష్‌శర్మ ఎన్నికయ్యారు. మహేష్‌శర్మ పలు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలు సద్వినియోగం పరచుకొనేలా కృషిచేస్తున్నారు. భారతీ పురోహిత సంక్షేమ సమాఖ్యలో ఉపకార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా పౌరోహిత సంఘం,బ్రాహ్మణ సంఘాలు మహేష్‌శర్మ నియామకంపట్ల హర్షం వ్యక్తం చేసింది.


### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.


చందాదారులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!


## మీరు చదవదగిన పుస్తకాలు!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు రూ.30/


**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిష్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

యజ్ఞోపవీతం
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966



# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి, సెల్: 9848666973.

**1.ప్రశ్న: కార్తీకమాసంలో 365 వత్తులు ఇంట్లో వెలిగించవచ్చా? దేవాలయంలోనే వెలిగించాలా?**

***సమాధానం:*** కార్తీక మాసంలో చేసే దీపారాధన చాలా విశేష మైనది. కార్తీక దీపాలు ఇంటా బయటా పెట్టడం జరుగుతుంది. ప్రత్యేక పర్వదినాలలోనే గాక,నిత్యం సంవత్సరంలోని 365 రోజులు దీపారాధన చేయాలి. ఆ భావంలో ఎపుడూ జరుగ కున్నా అన్ని లోపాలకు పరిహారంగా 365 వత్తులు కార్తీక పౌర్ణమినాడు వెలిగించడం చేస్తాము. భవిష్యపురాణం

*"పౌర్ణమా స్యాంతు సంధ్యాయాం కర్తవ్యస్త్రి పురోత్సవ:*
*దద్యాత్ పూర్వోక్తమంత్రేణ సుదీపాంశ్చ సురాలయే॥*

అని త్రిపురములను దగ్ధం చేసినందున దీపాలు వెలిగించడం దేవాలయమునందు చెప్పబడింది. కానీ, 365 వత్తులు వెలిగించే విధానం ఇంట్లో కూడా తప్పక చేసుకోవచ్చు. ఇంట్లో తులసి కోట వద్ద,ఆ కార్యక్రమం నిర్వహించుకోవాలి.జన్మాంతర సంబంధం కలవారు కూడా మనతో ఋణ సంబంధం వల్ల మన ఇంటి పశుపక్ష్యాధికంగా కానీ కీటకముల రూపములో కానీ ఉండవచ్చు.వానికి కూడా ముక్తిని ప్రసాదించడం కోసం ఇంటి వద్ద వెలిగించడం మేలే. గ్రామస్థులంతా ఆలయంలోనే వెలిగించా లనుకుంటే నడిచే చోటుండదు. పవిత్ర దీపాలు కాళ్ళకు తగులుతాయి.అంతేకాక దీపాలు చూచుట వల్ల చాలా సుకృతం చేకూరుతుంది. దాన్ని ఇంట్లోవారంతా పొందగలుగుతారు.

***కీటా: పతంగా మశకాశ్చ వృక్షే।***
***జలే స్థలే యే విచరంతి జీవా:।***
***దృష్ట్వా ప్రదీపం నహిజన్మభాగిన:।***
***తే ముక్త రూపాహి భవంతి తత్రే॥***

**2. ప్రశ్న: అనారోగ్యంతో శిరస్నానం చేయలేకపోతే కంఠ స్నానం చేసి సంధ్యానుష్ఠానం చేసుకొనవచ్చా?**

***సమాధానం:*** తప్పక చేసుకొనవచ్చు.కానీ అవకాశం ఉన్నంత వరకు పురుషులకు శిర స్నానమే కర్తవ్యము.అసలు పురుషులకు స్నానమంటే శిరస్నానం చల్లనీటితో చేయుటమేలు.ఆరోగ్య సమస్య ఉన్నా వేడినీళ్ళతో చేయవచ్చు. చన్నీటితో అవసరం ఉన్నంతవరకు వేన్నీళ్ళు కలుపుకొని స్నానంచేస్తే,అది చన్నీటి స్నానం చేసిన దానితోనే సమానం. అంతేకాదు -

**"అశౌచే సౌచేవాపి కాలేసంధ్యా విధీయతే"** అని సకాలంలో సంధ్యవార్చునపుడు ఉన్నపళంగా కాళ్ళు కడుక్కొని చేసుకోవచ్చు. అనారోగ్యదశలో అసలు స్నానమే చేయకూడనప్పుడు వంటికి విబూది రాసుకొని స్నానం చేయుటం కూడా తగినదే. ఇలా స్నానాలు అనేక విధాలుగా ఉన్నాయి. అన్నిటికంటే ముఖ్యం సకాలంలో నిర్వహించడం.

**3.ప్రశ్న: అనారోగ్యంలో పుష్కర స్నానం చేయలేకున్నా జలాలు సంప్రోక్షణ చేసుకుంటే స్నాన ఫలితం వస్తుందా?**

***సమాధానం:*** పుష్కరాలలో చేసే స్నానానికి సంకల్పాది విధానం నదీమదాన స్నానానుమతి ప్రార్థన అర్ఘ్య ప్రదాన విధులు వున్నాయి. అవి అన్నీ సక్రమంగా నెరవేర్చి పూర్ణ ఫలితం పొందాలంటే శార్ధత్రికోటి తీర్థాలు సకల దేవతలు వుండే నదీ ప్రదేశముననే కర్తవ్యం అశక్తులు వకింత తృప్తికై చేసే వాటివే.స్నానాలవల్ల వకింత ఫలితాన్ని కాక సంపూర్ణ ఫలితాన్ని ఆశించడం అర్థరహితం. కానీ ఆర్తులుగా చేసే పుణ్యకార్యాలకు భగవంతుడు పూర్ణ ఫలితం కూడా ఇవ్వవచ్చు. భక్తి శ్రద్ధలు లేక అప చారాలు చేస్తూ,నదీలో స్నానం చేసేవారికంటే అశక్తులై ఇలా స్నానం ప్రోక్షణా రూపంలో చేసుకున్నవారు ఎక్కువ ఫలితాన్నే పొందగలుగుతారు.



కడపలో వినాయక చవితి సందర్భంగా జరిగిన జరిగిన కార్యక్రమ దృశ్యం.

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..............................................................

ఊరు:..............................................................

మీప్రశ్న:..........................................................

..................................................................

..................................................................

పంపినవారి సంతకము.

## చంచల్‌గూడా జైలులో ఖైదీలకు సంస్కృత భాష

ఖైదీలకు సంస్కృత భాషపై అవగాహన కల్పించేందుకు జైలు అధికారులు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సంస్కృత భారతీ స్వశ్చంధ సంస్ధ ఆధ్వర్యంలో ఇటీవల ఖైదీలకు సంస్కృత భాషపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జైలు డిప్యూటీ సూపరిండెంట్ విశ్వేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సంస్కృత భాష నేర్చుకోవాలన్న ఉత్సాహం వున్న ఖైదీలను ఎంపిక చేశారు. 30మంది ఖైదీలను కలిపి ఒక బ్యాచ్‌గా ఏర్పాటు చేశారు. ఒక్కో బ్యాచ్‌కు సంస్కృత భాషపై 20రోజలు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో 33మంది ఖైదీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రాచీన భాష నేర్చుకోవడంతో ఖైదీల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. ప్రాచీన భాషను కూడా నేర్చుకున్నామన్న ఆనందం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డి. యస్. శంకరయ్య,జైలర్లు వెంకటేశం,విజయకుమార్, డిప్యూటి జైలర్లు దేవసింగ్,రాజశేఖరరెడ్డి,హర్షవర్ధన్ సంస్ధ ప్రతినిధులు రామానుజాచార్యులు,కోటిరెడ్డి,త్యాగయ్య,మున్నీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతంలో ఐక్యరాజసమితి శాసనపత్రం

ఐక్యరాజసమితి: ఐక్యరాజసమితి శానసపత్రం ఇన్నాళ్ళుగా యు. యన్. అధికారిక భాషలైన ఇంగ్లీషు,రష్యన్,ఫ్రెంచ్,ఫానిష్, అరబిక్,చైనీస్ భాషల్లోనే ఉంది. తాజాగా ఆ పత్రాన్ని సంస్కృతంలోకి అనువదించారు. లఖ్‌నవ్‌లోని సురపసిద్ధ అఖిల భారత సంస్కృత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జితేంద్రకుమార్ త్రిపాఠీ అనువాదం చేశారు. ఆయనకు కృతజ్ఞతలు చెబుతూ సంస్కృత ప్రతి ముఖచిత్రాన్ని ఐక్యరాజ సమితిలో భారత శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

## సత్రశాల బ్రాహ్మణ సత్రంలో సంస్కృతిక కార్యక్రమాలు

గుంటూరుజిల్లా సత్రశాల గాయత్రి బ్రాహ్మణ సంఘం సత్రశాల బ్రాహ్మణసత్రంలో పుష్కరాల సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో చక్కగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన నరసరావుపేట ఉప విద్యాశాఖాధికారి పి. వి. జె. రామారావుకు వేదపండితుల ఆశీర్వచనములతో చిరు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం చేసే కార్యక్రమాలను అభినందిస్తూ, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అభించే సదుపాయాలు అందరికీ తెలియజేయాలని బ్రాహ్మణ ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నదాన సత్రం అభివృద్ధికి కృషిచేస్తున్న దుగ్గిరాజు గోపాలకృష్ణని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ కార్యదర్శి సాగి నాగరాజు,ఉపాధ్యాయులు చంద్రశేఖర్, అనంతరామయ్య,మల్లికార్జునశర్మ,ఫణికుమార్ పలువురు బ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## వార్తలు


## వేదపాఠశాలలన్నీ ఒకే గొడుగుక్రిందకు రావాలి!

హైదరాబాద్: రాష్ట్రంలో వేదపాఠశాలల దుస్థితి నిర్వహణ తీరు వేదవిద్య వేదవిద్యబోధకుల పట్ల అధికారుల వ్యవహార శైలిపై ఉమ్మడిహైకోర్టు తీవ్ర ఆవేదన వ్యక్తంచేసింది. వేదపాఠశాలల విషయంలో ప్రభుత్వం అధికార యంత్రాంగం ఓ విధానమంటూ లేకుండా వ్యవహరిస్తున్నాయని ఆక్షేపించింది. వేద జ్ఞానం,హిందూమతాచార సంప్రదాయాలను బోధించే పాఠశాలలన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్న హైకోర్టు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఈ విషయంలో అవసరమైతే హిందూదేవాదాయ థార్మిక చట్టానికి సవరణలు చేయడంగానీ లేదా ఓ సొసైటీని ఏర్పాటు చేయడం గానీ చేయాలంది. ఈ పాఠశాలల్లో సిలబస్ రూపకల్పన అర్హులైన సిబ్బంది నియామకం, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఆ సొసైటీకి అప్పగించాలని అదేశించింది. వేదపాఠశాలల నిర్వహణను ఆయా దేవస్థానాలు అధికారుల ఇష్టారాజ్యానికి వదిలివేయడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. మతాచార సాంప్రదాయాలను నిర్వహించే వ్యక్తుల సమర్థతను నిర్ధారించే నిబంధన లేకపోవడం వల్ల అనర్హులు,తప్పుడు వ్యక్తులు తమను తాము అన్ని విషయాలలో అర్హులమని చెప్పుకొనే పరిస్థితి తలెత్తుతున్నదని తెలిపింది. హిందూదేవాదాయ థార్మిక చట్టంక్రింద విధులు నిర్వర్తిస్తున్నప్పుడు మతపరమైన అంశాలను క్రమబద్దీకరించేందుకు ప్రముఖులైన వేదపండితుల మార్గదర్శకత్వంలో ఓ విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వానికి తేల్చి చెప్పింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టీస్ ఏ. రామలింగేశ్వరరావు ఇటీవల తీర్పు వెలువడించారు. విజయవాడలోని స్మార్త వేదసంస్కృత పాఠశాల ఆచార్యుడి పోస్టు నుంచి తనను తప్పించడాన్ని సవాల్‌చేస్తూ ఉండవల్లి వెంకట సూర్యనారాయణశర్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టీస్ ఏ. రామలింగేశ్వరరావు దేవాదాయశాఖ అధికారులు శర్మ పట్ల వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సంస్కృత పండితుడైన శర్మ పట్ల ఓ పారిశ్రామిక కార్మికుడి కంటే ఘోరంగా వ్యవహరించారని మండి పడ్డారు. సంస్కృత బోధనలో అపార అనుభవం ఉన్న శర్మను ప్రక్కన పెట్టి అనుభవంలేని వ్యక్తిని ఆచార్యుడిగా నియమించారని అన్నారు. శర్మను విధుల్లోకి తీసుకొని,మిగిలిన వారితో సమానంగా జీతం చెల్లించాలని అధికార్లను ఆదేశించారు. రాష్ట్రంలో వేదపాఠశాలల నిర్వహణ తీరును ఈ కేసు అద్దం పడుతుందని న్యాయమూర్తి ఈ సందర్భంగా ఘాటుగా వ్యాక్యానించారు.

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**

**మీరు ఇతరులపట్ల మంచిగా ఉన్నప్పుడు మీ ద్వంద స్వభావాన్ని జయించినట్లే!**

## దేవుడి మాన్యాలకు పరిహారం లభించేనా?



అమరావతి: కొన్ని దశాబ్దాల కాలంలో ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ దేవాలయాలకు సంబంధించిన 4వేల 300ఎకరాలకు పైగా భూములను ఆయా ప్రభుత్వాలు వివిధ శాఖల అవసరాల కోసం సేకరించగా, వాటికి పరిహారం రాబట్టాలని దేవాదాయశాఖ నిర్ణయించింది. ఆయా శాఖలతో మాట్లాడినా ఫలితం రాకపోవడంతో ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారాన్ని రాబట్టేందుకు సిద్దమౌతుంది. అత్యధికంగా సాంఘీక సంక్షేమ శాఖ భూములు తీసుకున్నదని దేవాదాయశాఖ వర్గాలవారి సమాచారం. ఆలయభూముల్ని ప్రభుత్వ భూములు పరిగణిస్తూ,వివిధ శాఖలు ఆలయాలకు పరిహారం చెల్లించలేదు. అర్చక సమాక్య 2005లో హైకోర్టు ఆశ్రయించింది. ఈనేపథ్యంలో దేవాదాయశాఖ అసలుతో పాటు ఆ మొత్తంపై 9శాతం వడ్డీని లెక్క కట్టింది. మొత్తంగా 14శాఖల నుంచి దాదాపు రూ.274కోట్లు రావాలని అంచనా వేసింది. కొద్దిరోజుల క్రితం శాఖాపరమైన కీలకఅంశాలపై దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సమీక్ష నిర్వహించినపుడు ఇతర శాఖలనుంచి,ఆలయభూములకు సంబంధించి రావల్సిన పరిహారం గురించి ముఖ్యకార్యదర్శి జి.యస్.వి. ప్రసాద్, కమీషనర్ వై.వి.అనూరాధ మరికొందరు అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.శాఖల వారిగా తీసుకున్న భూములు రావలసిన పరిహారం వివరాలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడతానని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని ఒకేసారి కాకపోయినా,రెండు,మూడు విడతల్లో అయినా ఆయా శాఖల నుంచి రాబట్టేలా ముఖ్యమంత్రిని కోరాలని దేవాదాయశాఖ నిర్ణయించినట్లు తెలిసింది.

## బ్రాహ్మణ కార్పొరేషన్ సేవలు అందరికీ అందడంలేదు



విలేకరులతో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ శర్మ

కాకినాడ: ఏ.పి.బ్రాహ్మణ **వెల్‌ఫేర్ కార్పోరేషన్ పథకాలు పూర్తి స్ధాయిలో పేద బ్రాహ్మణులకు అందడం లేదని ఏ.పి. బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆరోపించింది. బ్రాహ్మణ వెల్‌ఫేర్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు కార్పొరేషన్ కోసమంటూ చందాలు వసూలు చేయడం సబబుగా లేదని బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోనూరి సతీష్‌శర్మ ఆరోపించారు.** బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య తూర్పుగోదావరిజిల్లా శాఖ అధ్వర్యంలో ఇటీవల చాణిక్య సంకల్పం అనే సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన సతీష్‌శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్‌కు రూ.500కోట్లరూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం **అమలు చేస్తున్న భారతీ స్కీం తప్ప మరే పథకాలు బ్రాహ్మణులకు చేరడంలేదన్నారు. కార్పొరేషన్ తరుపున జిల్లాలకు కో ఆర్డినేటర్లను నియమించినా వారికి సరైన అవగాహన లేక అర్హులైన పేద బ్రాహ్మణులకు పథకాలు అందడం లేదన్నారు. వేద విద్య నేర్చు కుంటున్న పేద విద్యార్ధులకు కార్పొరేషన్ నుంచి ఎలాంటి సహాయం అందడంలేదని సతీష్‌శర్మ ఆరోపించారు. శ్రీకృష్ణసుధామ పథకం అంటూ ఛైర్మన్ బయట వ్యక్తులనుంచి చందాలు వసూలు చేయడం, తమతో కలిసి భోజనం చేసినవారు రూ.వెయ్యి కార్పరేషన్‌కు కట్టాలని అనడం వంటి విధానాలను ఆయన తప్పుపట్టారు. ఇటీవలే చిత్తూరులో ఓ బి.సి.మహిళల నుంచి రూ.5లక్షలు ఈ పథకం క్రింద తీసుకున్నారని రేపటిరోజున వారు ఎన్నికల్లో పోటీచేస్తే కార్పొరేషన్ మద్దతిస్తుందా?అంటూ ఆయన ప్రశ్నించారు.** రాష్ట్రంలో బ్రాహ్మణుల సంఖ్య గణనీయంగా ఉం దన్నారు.ప్రస్తుతం బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి ఒకే యం.యల్. ఏ. ఉన్నారని,వచ్చే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు 5యం.యల్.ఏ.ఒక యం.యల్.సి. సీట్లు ఇవ్వాలని శర్మ డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ప్రభుత్వం రూ.130కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య కార్య దర్శులు మాదిరాజు శ్రీనివాస్,ఓలేటి రాంబాబు ఆయన వెంట వున్నారు.

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు..........................................................................

పుట్టిన తేది...................................

పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం.....................  (దగ్గరిపట్టణంపేరు)...........

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం..................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................

.............................................................................

.............................................................................

<u>గమనిక:</u>

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో ముగ్గుకు ఆత్మీయులను పరిచయం చేయండి!**

**యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**

**దానానికి మితి ఉండదు.**

## పేదబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి




ఏలూరు:పేదబ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 2015-16 సంవత్సరంలో రూ.31 కోట్ల రూపాలయలు ఖర్చు చేసి 11వేల మందికి లబ్ది చేకూర్చిందని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు చెప్పారు. స్థానిక శనివారపుపేట శ్రీరాంనగర్ అగ్రహారంలోని శ్రీశ్రీవిద్యా సంస్థల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ అవగాహన సదస్సులో ఐ.వై.ఆర్. కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తసుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. **గత ఏడాదిలో జిల్లాలో వెయ్యి 288మంది లబ్దిదారులకు రూ.3.6 కోట్ల రూపాయలు కర్చుచేశామని అన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో రూ.13 కోట్లు కర్చుచేసి 12వేలమంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చగా,అందులో జిల్లాకు 1.22కోట్లతో 1300మంది పేద బ్రాహ్మణులకు ఆదుకున్నామని అన్నారు.** అలాగే ప్రథమంగా ప్రతి ఒక్కరికీ **రూ.25వేల ఋణం అందిస్తామని,వారికి నచ్చిన వ్యాపారం చేసుకుని సక్రమంగా తిరిగి చెల్లించినవారికి ఇంకా ఎక్కువ ఋణం అందజేస్తామన్నారు.** అనంతరం పలు గ్రూపుల ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్సును కృష్ణారావు సందర్శించారు.ఈ ప్రదర్శనలో అరుంధతి గ్రూపు,శ్రీశక్తి సంఘాల గ్రూపుల వారు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తులప్రదర్శన అమ్మకం స్టాల్సును కృష్ణారావు పరిశీలించారు. సంఘ సభ్యులు తాము తయారుచేసిన వివిధ తినుబండారాలను కృష్ణారావు స్వయంగా రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేసి,సంఘ గ్రూపులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీశ్రీ విద్యాసంస్థల అధినేత యం.బి. యస్‌శర్మ పాల్గొన్నారు.సమావేశంలో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ మైలవరపు రాజేంద్ర కుమార్,బ్రాహ్మణ కోఆప రేటివ్ సొసైటీ సభ్యులు యం.వి. యస్.శర్మ,దేవాదాయశాఖ సహాయ కమీషనర్ దుర్గాప్రసాద్, ప్రముఖ జర్నలిస్ట్ యం. శ్రీహరి రావు, గోపీకృష్ణ దినపత్రిక ఎడిటర్ బి.వెంకటరమణ పాల్గొన్నారు. **(కొండూరి సుబ్రహ్మణ్యం)**

**మీ ఊరిలో జరిగే బ్రాహ్మణ సర్వేకు**
**మీ కుటుంబ వివరాలకు తెలిపి**
**మీ అభ్యున్నతికి బాట వేయండి!!**

## అవమానభారంతో పూజారి ఆత్మహత్య

వార్తలు



మృతుడు భాస్కరాచార్యులు

హైదరాబాద్: తండ్రి సమక్షంలో చేయి చేసుకునానరన్న మనోవేదనతో పురోహితుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సెప్టెంబర్ 19వతేదీన హైదరాబాద్‌లో జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలుకు సమీపంలోని కానూరు గ్రామానికి చెందిన వాడపల్లి శ్రీనివాసాచార్యుల కుటుంబం విద్యానగర్ పేజ్-2 నారాయణక్షేత్రంలో నివాస ముంటుంది. శ్రీనివాసాచార్యులు పౌరోహిత్యంతో జీవనం సాగిస్తూం డగా ఆయన కుమారుడు భాస్కరకృష్ణ స్వరూప్(26) బ్యాంక్ కాలనీ లోని సాయిబాబా మందిరంలో అర్చకుడిగా పనిచేస్తున్నాడు. ఇంటికి సమీపంలోని యువతితో భాస్కరకృష్ణ స్వరూప్ మాట్లాడుతున్నట్లు గుర్తించిన స్థానిక పెద్దలు పంచాయితీ పెట్టారు. ఒకరితో మరొకరు మాట్లాడకూడదని ఒప్పంద పత్రం రాయించారు. మరుసటి రోజు ఉదయం.11గంటలకు మరోసారి స్థానిక పెద్దలు తండ్రీ కొడుకులను పాఠశాలకు పిలిపించారు.భవానీ దీక్షమాల తొలగించి మరీ భాస్కర కృష్ణ స్వరూప్‌పై చేయి చేసుకున్నారు.మనస్తాపానికిగురైన భాస్కరకృష్ణ స్వరూప్ ఇంటికెళ్ళి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.**"నాన్నా, క్షమించు నా మూలంగా మీకు అవమానం జరిగింది.జై దుర్గామాత"** అని వ్రాసి ఉన్న ఆత్మహత్యాపత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు.మృతుని తండ్రి ఫిర్యాదుమేరకు మెహర్ సాయి హైస్కూలు కర స్పాండెంట్ భాస్కరరాజు,పద్మానగర్ పేజ్-2 అసోసి యేషన్ అధ్యక్షులు కృష్ణమనాయుడులను విచారిస్తున్నామని యస్.ఐ.కోటేశ్వరరావు తెలిపారు.

### ఈ అర్చకుని ప్రాణం ఖరీదు రూ.5లక్షలు!!

ఆత్మహత్యకు గురైన ఈ అర్చకుని ప్రాణం ఖరీదును పెద్దమనుషుల పంచాయితీలో తేల్చివేశారు. కేసు ఊసే లేకుండా పోలీసులు కల్పించిన వెసులుపాటును ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు చక్కగా వినియోగించుకున్నారు. మూడురోజుల ఈ కేసు విషయంపై స్థానికంగా ఆందోళనలు,ఉద్రిక్తపరిస్థితులు నెలకొనడంతో బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు ఇచ్చేందుకు ఒప్పంద చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### పేదబ్రాహ్మణుల పెళ్ళికి రూ.50వేల ఆర్థిక సహాయం ఇవ్వాలి!

రైల్వేకోడూరు: బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణ కుటుంబీకులు పెళ్లి చేసుకొనేందుకు రూ.50వేల ఆర్థిక సహాయం అందజేయాలని బ్రాహ్మణ సేవాసంఘ అధ్యక్ష,కార్యదర్శులు పవన్‌కుమార్‌శర్మ, రాజగోపాల్‌శర్మలు కోరారు. సెప్టెంబర్ 25వతేదీనస్థానిక అమ్మవారిశాల నియోజకవర్గస్థాయిలో జరిగిన సమావేశం జరిగింది.పేదబ్రాహ్మణులకు ఇళ్ళస్థలాలు,పక్కాగృహాలు మంజూరు చేయాలని మంజూరు చేయాలని కోరారు. పూజారులకు నెలవారీ జీతాలు మంజూరు చేయాలని కోరారు. ఈసమావేశంలో జగత్పతిశర్మ, రామచంద్రరావు, సుబ్రహ్మణ్యశర్మ,సుదర్శనశర్మ,రామ్మోహన్,వేణుమాధవ్,కిరణ్‌కుమార్, రఘురామయ్య,శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


# హిందూ మత విశ్వాసాలకు ఇటు ముస్లిం మహిళ,అటు క్రిస్టియానిటీ నుండి హిందూ మతంవైపుకు మళ్ళిన ప్రముఖ గాయకుడు, హిందూ మత సాంప్రదాయ ప్రకారం పూజలు చేస్తున్న నటి సుమంత



ముస్లీం మహిళ హిందూమత విశ్వాసానికి ప్రతీకగా నాగులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం.

ప్రముఖ నేపథ్యగాయకుడు ఏసుదాస్ ఇటీవల హిందూమతాన్ని స్వీకరించారు. అయ్యప్ప స్వామి ఆలయాన్ని ఇటీవల దర్శించుకున్నారు.





క్రిస్టియానిటీకి చెందిన సటి సుమంత అక్కినేని నాగేశ్వరరావు కుమారుడు నాగచైతన్యను వివాహం చేసుకోవడం నిశ్చయం కావడంతో హిందూమత ప్రకారం వేదపండితులచే పూజలు చేయించుకుని హిందూమతాన్ని స్వీకరిచారు.



మన రాష్ట్రంలోని ఒక దేవాలయంలో తండ్రికి చేదోడువాదోడుగా అర్చకత్వం చేస్తున్న 6ఏళ్ళ బాలుడు. భక్తుల గోత్రనామాలు, అష్టోత్తరం ముద్దుమాటలతో వల్లెవేస్తున్న బుల్లి పూజారి. ముచ్చటపడి మీకందిస్తున్నాం. ఇది ఫెస్‌బుక్‌లో వచ్చిన వీడియో తాలూకు ఫోటో. ఏ దేవాలయమో,ఏ ఊరో, అబ్బాయి పేరుగానీ,తండ్రి పేరుగానీ తెలయదు.

## పద్మభూషన్ శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య 111వ జన్మదినోత్సవ వేడుకలు



సత్తెనపల్లిలో శ్రీవావిలాలగోపాలకృష్ణయ్య 111వ జన్మ దినోత్సవ వేడుకలు సెప్టెంబరు 17వతేదీన ఘనంగా జరిగాయి. ఈసభకు ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్. కృష్ణారావు హాజరుకాగా,సమాజిక బాధ్యత-దాని ఆవశ్యకత అను అంశముపై ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి డా॥ కోడేల శివప్రసాద్,నరసరావు పేట పార్లమెంటు సభ్యులు రాయపాటి సాంబశివరావు, మధ్యనిషేదం-ఈ తరుణంలో దానిఆవశ్యకతఅను అంశముపై గుంటూరు ప్రభుత్వశాల డా॥ విజయ సారధి,సత్తెనపల్లి మున్సిఫల్ చైర్మన్ ఎనిమిడి రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదమహిళకు చెందిన కబ్జా భూమిని బ్రా.కార్పొరేషన్ చొరవతో సాధించిన విజయం




20-9-2016వతేదీన పటికలవారి సహకారంతో వెలుగులోకి వచ్చినటువంటి వెలగపూడి సత్యవతి భూ వివాదం విషయం బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై. ఆర్.కృష్ణారావు ఆదేశం మేరకు ప్రకాశం జల్లా కో-ఆర్డినేటర్ కె.కుసుమకుమారి ప్రకాశంజిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి టంగుటూరి మండలం రెవిన్యూ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కరింపబడినది. ఆమె స్థలమును ఆమెకు అప్పగించబడినది. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ చైర్మన్ కృష్ణారావుకు,కలెక్టర్‌కు, ఆర్.డి.ఓకు, టంగు టూరు యం.ఆర్.ఓ సిబ్బందికి, బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ కుసుమకుమారికి ధన్యవాదాలు చెప్పారు. లాండ్ ప్రొటెక్షన్ లీగల్ సెల్‌ను బ్రాహ్మణ కార్పొరేస్ తరుపున ఏర్పాటుచేయబడిందని కుసుమకుమారి తెలిపారు.

# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## శ్రీరాముడు

శ్రీమద్రామాయణ మహా కావ్యానికి నాయకుడు శ్రీరాముడు. రాక్షస సంహారార్ధమై శ్రీమహావిష్ణువే సాక్షాత్తు రామునిగా జన్మించెను. అయితే ఈ జన్మలో నరునిగానే సాధారణమైన కుటుంబాలలో పడే బాధలు, భార్యాభర్తల సంబంధాలు, తల్లితండ్రుల యెడ అనురాగ వాస్తవ్యాలు, బంధు మిత్రలు యెడ ప్రీతి, గురువుల మరియు బ్రాహ్మణుల యెడల గౌరవాలు, ప్రజల యెడ బాధ్యతను కలిగి సమిష్టి కుటుంబానికి పెద్దయై తండ్రి తర్వాత తండ్రి అంతటివాడై అనుంగు సోదరుల యెడల గొప్ప ప్రేమను ప్రకటిస్తూ,సకల శాస్త్రముల పారంగతుడై ధనుర్విద్యా విశారదుడై,సత్యధర్మ పరాక్రమ శీలుడై ధర్మమే రాముని పోలియుండునట్లు **"రామో నిగ్రహవాన్ ధర్మః"** అని జీవించెను. ప్రజల వాక్యములను తూచా తప్పక ఏ కరువూ కాటకాలు లేని సుభిక్ష పాలన గావించెను.తనపాలనలో ఎలాంటి దారిద్ర్యము,దొంగతనం, అనర్ధాలు,కుత్సితాలకు తావివ్వక రాజు-పేద తార తమ్యం లేకుండా పాలించెను. ఇన్నివేల సంవత్సరాలు గడిచినా సుభిక్ష పాలనకు శ్రీరామ రాజ్యం అని నానుడి వాడుకలో గలదు.

వాల్మీకి మహర్షి రామాయణంను రచించుటకు మునుపు కిరాతకుడై జీవించెను. నారదుని బోధ వలన బోయవాడు మహర్షిగా మారెను. భారద్వాజ మహర్షి తోడు రాగా,తమసా నదీ తీరంలో గల ఆ వనములలో సంచరించి నపుడు వేటగాడి చేతిలో గాయపడి మరణించిన కౌంచపక్షుల జంటను చూచి తీవ్రముగా దుఃఖితుడయ్యెను. ఆ దుఃఖమే శ్లోకమయ్యెను.మనసు వికలం కాగా,బ్రహ్మదేవుని మనసులో స్మరించెను. అంత ఆతడు రామాయణం గ్రంథము రచించ మని ఆదేశించెను.అయితే ఈ మహత్తర గ్రంథ రాజానికి నాయకుడెవరా? అని ఆలోచించుచుండగా నారదుల వారు శ్రీరాముని గుణగణములను ఆకార విశేషా లను, సత్యనిష్ఠ గలవాడు, కరుణాంత రంగడు, విద్యా పారంగతుడు,లోకో త్తర గుణములు కలిగినవాడు శ్రీరాముడిగా ఎన్ను కొని రామచరితము విరచించమని కోరెను.ఆ స్పూర్తియే వాల్మీకి ఆరు కాండలు గల భక్తి, ముక్తి, శక్తి దాయకుడు రామాయణ రచన చేసెను. సూర్యవంశములో పూర్వీకులకు ఏమాత్రం తీసివేయనివాడై మహావీరుడైన రావణకుంభకర్ణాధి కాక్షసులతోపాటు భూమికి భారం హింసాయుతులు,అశాంతి కారకులైన వేలాది మంది రాక్షసులకు సంహరించి భూమాత భారము తీర్చెను. ఉత్తర రామాయణం ఉత్తరాకాండ అనే సాహిత్యం వాల్మీకి మహర్షి రచించి యుండ లేదని ఆతని తర్వాత వారెవరో అనుబంధంగా రాసివుంటారని ప్రముఖుల వాదన. వివిధ భాషలలో పలు రకాల రామాయణాలు కలవు. వేలాది సంవ్సరాలు గడిచినా రామాయణ పాత్రలు సుపరి చయములై నేడు సమాజంలో సజీవములైన కీర్తిని పొందుతునే ఉన్నాయి.

శ్రీరాముడుగా,సామాన్య మానవుడిగా భార్య వియోగం చెందినపుడు నేలమీదపడి పొర్లి,పొర్లి యేడ్చెను. వానరులు సహాయంతో సత్యాన్వేషణ గావించెను. హనుమంతుడి పరాక్రమము వలె సీత జాడ తెలుసుకొని లంకకు వారధి కట్టి రావణునిపై యుద్ధం ప్రకటించెను. యుద్ధ నియమాలు పాటించెను. రాక్షస ప్రభావతంబుడైన విభీషణుని శరణాగతిని ఔదార్యంతో స్వీకరించెను. రావణుని సంహరించక ముందే విభీషనుని లంకకు మహారాజుగా పట్టాభిషేకం చేసెను. యుద్ధరంగంలో లక్ష్మణుడు నాగాస్త్రములతో మూర్ఛితుడైనపుడు తన తమ్ముని కొరకు విలపించెను. యుద్ధ అనంతరం రావణుని శవాన్ని చూచి తమ్ముడు విభీషణుడు విలపించడం చూచి,అతడిని ఓదార్చి మరణంతోనే నా శతృత్వం పోయినది. ఈ మహావీరునికి అంత్యక్రియలు ఘనంగా నిర్వహించమని విభీషణునికి ఆదేశించెను.లోకోపవాదులకు భయపడి ప్రియురాలు, తన జీవప్రాణం,తన సఖియైన సీతాదేవిని కఠినముగా అగ్ని ప్రవేశం చేయవమనెను. ఆమె శీల పరిక్ష చేసెను. ఒకమారు తన రాజ్యంలో చాకలివాడు తాగి మాట్లాడిన మాటలకు ప్రజల వాక్యముగా భావవించి,సీతాపరిత్యాగం చేసెను. భాగీరథీ నదీతీరాలలో వాల్మీకి ఆశ్రమ ప్రాంతంలో సీతను విడచి వేసెను. అశ్వమేథయాగం నాడు బంగారు సీతను పీటలపై కూర్చుండ బెట్టుకుని యాగ పరిసమాప్తి చేసెను. **ఒకటేమాట,ఒకటే బాణం,ఒకటే సతియను వాక్యాలకు ప్రాణ ప్రతిష్ట శ్రీరాముడు.**

మిగతావచ్చే సంచికలో . . .

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. ***పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.***

ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

# అభిషేకానికి రూ. ఐదు వేలు

- రోజుకు 24 టిక్కెట్లు మాత్రమే
- సామూహిక అభిషేకం రూ.1500
- స్పర్శ దర్శనం రూ.500
- ఖరీదవుతున్న మల్లన్న పూజలు
- రేపటి నుంచి అమలు


శ్రీశైల ఆలయం(ఫైల్)

**శ్రీశైలం:** మల్లన్నకు భక్త సులభుడని పేరు. శ్రీశైలంలో మాత్రమే మహా శివుని స్పృశించి మొకరిల్లే అవకాశం ఉంది. ఇక నుంచి స్పర్శ దర్శనం, గర్భాలయ అభిషేకాలు అంత సులభం కాదు. భక్తుడికి-భగవంతుడికి మధ్య వందల, వేల రూపాయల టికెట్లు వచ్చేస్తున్నాయి. డబ్బులున్నవారికే మల్లన్న పూజలు. ఇంతక ముందు కంటే టికెట్ ధరలు పెంచుతూ, సేవల సమయాలు మార్చుతూ దేవస్థానం అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైలాన్ని అభివృద్ధి చేయడం అంటే ఇదే మరి. మంగళవారం నుంచి స్వామి అమ్మవార్ల ఆర్జిత సేవలు, దర్శనాల కొత్త టికెట్ ధరలు అమలులోకి వస్తాయని దేవస్థానం అధికారులు తెలిపారు. గర్భాలయంలో ఆర్జిత అభిషేకాల నిర్వహణ కష్టమవుతోందని భావించిన దేవస్థానం ఈవో భరత్‌గుప్తా సామూహిక అభిషేకాలను ప్రవేశపెట్టారు. రూ.1500 అడ్వాన్స్ అభిషేకం టిక్కెట్‌నే సాధారణం చేశారు. రూ.1500 టిక్కెట్‌తో జరిపే సామూహిక అభిషేకాలు ఉదయం 6.30-7.30, 8.30-9.30, 10.30-11.30 గంటల్లో స్వామివారి నిత్య కల్యాణ మండపంలో నిర్వహిస్తారు. ఆ తర్వాత సామూహిక అభిషేక జలాన్ని గర్భాలయంలో స్వామివారికి సమర్పిస్తారు. అయితే గర్భాలయంలో మూలవిరాట్టుకు అభిషేకం చేయాలంటే టిక్కెట్ రూ.5వేలుగా నిర్ణయించారు. ఈ అభిషేకాలు రోజుకు 24(ఉదయం 18, సాయంత్రం 6)మాత్రమే ఉంటాయి. ఈ టిక్కెట్లు ఆన్‌లైన్, లేదా కౌంటర్లలో తీసుకోవచ్చు. ఈ అభిషేకాలు కూడా కల్యాణ మండపంలో సామూహిక అభిషేకాలు జరిగే సమయాల్లోనే నిర్వహిస్తారు. స్వామివారి స్పర్శ దర్శనానికి టిక్కెట్ రూ.500గా నిర్ణయించారు.

సామూహిక అభిషేకాలు జరిగే సమయంలో మాత్రమే రూ.500 స్పర్శ దర్శనానికి అనుమతిస్తారు. ఇక స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొనాలంటే టిక్కెట్ రూ.500, మహామంగళహారతి టిక్కెట్ రూ.500గా నిర్ణయించారు. క్యూలైన్ ద్వారా శీఘ్ర దర్శనానికి రూ.100 టిక్కెట్ కేటాయించారు.

హిందూమత విశ్వాసాలను దేవాదాయ శాఖ సొమ్ముచేసుకోవడమంటే ఇదే! పీఠాధిపతులు,మఠాధి పతులు, విశ్వహిందూపరిషత్ వంటి సంస్థలు ఏమిచేస్తున్నాయో ఏ హిందువుకూ బోధపడడం లేదు.ఇదే టిక్కెట్లు మసీదు లోను ,చర్చిల్లోను పెట్టండి. దేవాదాయశాఖ సొమ్ము సెక్యులిజం పేరుతో ప్రభుత్వం ముస్లీములకు మక్కా మసీదుకు పంపేందుకు రాయితీలు,క్రిష్టియన్లు వారి చర్చికి పోవడానికి రాయితీ. .అయితే. . హిందువూ ఏ అమరనాథ్, మానససరోవరం వెళ్ళడానికి మాత్రం రాయితీలు వుండవు. ఇది మన హిందువుల పరిస్థితి.

## వార్తలు


తెలుగువాణి (అరణి) TELUGUVANI (Trust)
1-8-522/7, Chikkadpally, Hyderabad-500020. Telefax : 040-27624224, e-mail :info@teluguvani.org
తెలుగు ఒరపురేకు Certificate in Telugu
పేరు Name ఇంటిపేరు Surname
తండ్రి/పెనిమిటి Father/Husband
తెలుగువాణి నడిపిన తెలుగు తరగతులలో పాలుగొని తెలుగును చదివేది, రాసేది నేరుచుకొని తొలి తేరువులో తేరినారు. has undergone training in reading and writing Telugu and passed in the preliminary examination conducted by TELUGUVANI
తరగతి తేదీలు : Training Dates
తరగతి తావు Training Centre : P.S.G.Sarvajana Higher Sec. School, Coimbattore.
ఒసగిన వారు Sponsored by : Kamma Maha Samajam, Coimbattore
అరణరి Trustee
అరణరి Trustee

### తమిళనాడు తెలుగువారు మనకు ఆదర్శప్రాయం

తమిళనాడులో వున్న తెలుగువారు మనకు ఆదర్శ ప్రాయులు!! ఎందుకంటారా? తమిళులకు భాషాభిమానం ఎక్కువ. వారి నడుమ ఉంటున్న తమిళనాటి తెలుగువారు వారికి కూడా తమ నుడి పై మక్కువ ఎక్కువ. గత 3 నెలల నుంచి కోయంబత్తూరు చుట్టుప్రక్కల ఉన్న తెలుగువారు కొంతమంది తెలుగును నేర్చుకున్నారు. వారికి సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. ఆ సర్టిఫికెట్ తెలుగులో కలుపు మాటలు లేకుండా వారు ఎంత గొప్పగా చేశారో మనం చూస్తే అర్ధమవుతుంది.మనం కూడా వారిని చూసి పెరమాటల వాడకాన్ని తగ్గించడం నేర్చుకోవాలి.ఎంతైనా తమిళనాటి తెలుగువారు మనకు ఆదర్శప్రాయులు అనడానికి ఇదే ఒక ఉదాహరణ.

చదవండి! సాయిసన్నిధి

# భారతదేశంలో హిందువులకు జరుగుతున్న అన్యాయం

1.ప్రపంచంలో దాదాపు 52వరకు ఇస్లామిక్ దేశాలున్నాయి. దానిలో ఏ ఒక్క దేశమైనా "మజ్‌యాత్ర"కు సబ్సిడీ ఇస్తుందా? లేదే!

2.మనదేశంలో ముస్లింలకు ఇస్తున్నట్లు,హిందువులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్న ఇస్లామిక్ దేశం ప్రపంచంలో లేదే!

3.ప్రపంచంలో ఏ ముస్లీం దేశమైనా ముస్లీమేతరుడైన వ్యక్తి ప్రధానిగా, రాష్ట్రపతిగా అయ్యాడా? లేదే!

4.తీవ్రవాదానికి వ్యతిరేకంగా ఏ ముల్లా కాని మౌల్వి కాని "ఫత్వా"ను జారీచేశారా?

5.హిందువులు మెజారిటీగా ఉన్న మహారాష్ట్ర,బీహార్,కేరళ,పాండిచ్చేరి మొదలైన రాష్ట్రాలలో అనేక పర్యాయాలు ముస్లీం మతస్తులు ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు.ముస్లీంలు మెజారిటీగా ఉన్న జమ్మూ-కాశ్మీర్‌లో కాని,క్రైస్తవులు మెజారిటీగా ఉన్న నాగాలాండ్,మిజోరాం లాంటి రాష్ట్రాలలో ఒక హ ఇందువును ముఖ్యమంత్రిగా ఊహించుకోగలమా?

6.దేశంలో ఉన్న 85శాతం హిందువులు సెక్యులర్ కాకపోతే మసీదులు, మదర్సాలు ఎలా మనగలుగుతున్నాయి?ముస్లీములు రోడ్డుపై ఎలా నమాజు చేయగలుగుతున్నారు. రోజుకు 5పార్లు "అల్లాహ" మరెవరూ దేవుడుకాదని స్పీకర్లు పెట్టి మరీ ఎలా చెప్పగలుగుతున్నారు.

7.ముస్లీముల కోరికమేరకు భారత్‌లోని 30శాతం భూభాగాన్ని హిందువులు వాడుకున్నప్పుడు అయోధ్య,మధుర,కాశీ లాంటి పుణ్య స్థలాల కోసం వారిని అడుక్కోవలసిన కర్మ హిందువులకు ఎందుకు?

8.హిందూదేవాలయాల ఆదాయాన్ని మైనార్టీ సంక్షేమం కోసం కర్చు పెడుతున్న ప్రభుత్వం,వారి ప్రార్ధనా స్థలాల ఆదాయాన్ని ముట్టే సాహసం చేయగలరా?

9.భారత స్వాతంత్ర ఉద్యమానికి ఏమాత్రం సంబంధంలేని ఖిలాపత్ ఉద్యమానికి గాంధీజీ ఎందుకు మద్దతు ఇచ్చారు?

10.క్రైస్తవ,ముస్లీం పాఠశాలలో బైబిలు,ఖురాన్ బోధనలు నేరం కానప్పుడు,భగవద్గీత బోధన తప్పు ఎలా అవుతుంది.

11.హజ్ యాత్రకు సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం అమర్‌నాథ్,మానస సరోవరం యాత్రలను రెట్టింపు పన్నులు విధిస్తుంది.ఇదెక్కడి న్యాయం?

12.కేరళలో యం.యల్.ఏ.యం.పి,మంత్రులు అల్లాహ్,క్రీస్తు పేరుతో ప్రమాణ స్వీకారం రాజ్యాంగ విరుద్ధమైనా చేస్తున్నారు.

13.అస్సాంలో బంగ్లాదేశ్ చొరబాటు దారులు స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి ఐ.యం.పి.డి.చట్టం ఊతమిచ్చింది. కానీ భారతీయులైనప్పటికీ జమ్ముకాశ్మీర్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడం సాధ్యంకాదు. ఎందుకీ ద్వందనీతి.

14.భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలాగానే జమ్ముకాశ్మీరు ఒక రాష్ట్రం.అలాంటప్పుడు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి ఎందుకు?

15.పాఠశాల విద్యార్ధులకు సైతం యూనిఫారం ఉండే మన దేశంలో దేశ పౌరులందరికీ ఉమ్మడి పౌర స్మృతి ఎందుకు సాధ్యంకావడం లేదు?

16.దీపావళి లాంటి పండుగలను వైట్‌హౌస్,బ్రిటన్ పార్లమెంటు ఘనంగా జరుపుకుంటున్నాయి. అలాంటప్పుడు మన పార్లమెంటులో మనం ఎందుకు జరుపుకోకూడదు?

17.ఇస్లాం శాంతి కాముక మతమైతే,ఖురాన్‌ను చదివి ఉగ్రవాదులుగా ఎందుకు మారుతున్నారు?

18. ఈశ్వర అల్లాతేరేనామ్ దీన్ని ఒప్పుకొనే ఒక్క మౌల్విని చూపండి.

19.దేశ జనాభాలో 10శాతం కంటే తక్కువగా ఉన్నవారినే మైనార్టీలుగా పరిగణించాలని ఐక్యరాజసమితి సూచించింది. అలాంటప్పుడు 15శాతం కన్నా ఎక్కువగా ఉన్న ముస్లీములు మైనార్టీలుగా ఎలా పరిగణింపబడతారు.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావందన పుస్తకమును ఉచితంగా పంపబడును.**

**ఓర్పు,జ్ఞానం అన్యోన్య మిత్రులు.**

# వీధులలో బిచ్చమెత్తుకున్నవ్యక్తి–రూ.30టన్నోవర్ కలిగిన యజమాని అయ్యాడు!



ఒక లక్ష్యం– దాన్ని సాధించేందుకు సంకల్పం. అందుకు అనుగుణంగా పట్టుదల,దీక్ష,అంకిత భావం,శ్రమ ఇవి ఉంటే చాలు ఏవ్యక్తి అయినా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా,జీవితంలో ఉన్నత స్ధానాలకు చేరుకుంటారు. అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుతారు.ఇలా కష్టపడి ఉన్నత స్ధానాలకు ఎదిగిన వారిని,అనుకున్న లక్ష్యాలను శ్రమతో సాధించిన వారిని మనం ఇప్పటివరకు అనేక మందిని చూచాము.ఇపుడు చెప్పబోయే వ్యక్తి కూడా అలాంటి మరోవ్యక్తి గురించే–అతనే రేణుక ఆరాధ్య.

రేణుకా ఆరాధ్యది చాలా నిరుపేద కుటుంబం. తినడానికి తిండి కూడా లేని అత్యంత ఖటిక పేద కుటుంబంలో పుట్టాడు. తండ్రి స్ధానిక ఆలయంలో పూజారి.ఆలయానిక వచ్చే భక్తులు ఇచ్చేది అంతంత మాత్రంగానే వుండడంతో రేణుక తండ్రి ఊర్లో యాచన చేసి ఇంటికి ఇంత తిండి తెచ్చేవాడు. దానితోనే రేణుక,అతని కుటుంబ సభ్యులు సరిపుచ్చుకొనేవారు. రేణుకకు ఓ అన్నా,ఓ చెల్లి కూడా వున్నారు. ఈ క్రమంలో అతను ఒక్కోసారి తండ్రితోపాటు ఊర్లోకి వెళ్ళి అందర్నీ యాచించే వాడు. అయినప్పటికీ రేణుక చదువును మాత్రం మానలేదు. అక్కడా,ఇక్కడా చిన్న చిన్న పనులు చేస్తూ చదువును కొనసాగించేవాడు. అలా 10వ తరగతికి వచ్చాడు కానీ, అప్పటికే అతని కుటుంబ పరిస్ధతి మరింత దిగజారి పోయింది. దీంతో అతని తండ్రి సరిగ్గా తినేవాడు కాదు. ఈ క్రమంలో 10వ తరగతి ఫెయిల్ అయ్యాడు. అనంతరం కుటుంబ భారం నెత్తిన వేసుకున్నాడు.

అలా రేణుకా ఆరాధ్య కుటుంబ భారాన్ని మోస్తూ ఎన్నో కంపెనీల్లో పనిచేశాడు. అయినా చాలీ చాలని జీతం వస్తుండటంతో డ్రైవర్‌గా జీవితాన్ని ప్రారంభించాడు. ఇందులో, భాగంగా అతను కొన్నేళ్ళపాటు ఫ్యాక్సీ కంపెనీలో పనిచేశాడు. ఆ క్రమమంలోనే పెళ్ళి కూడా చేసుకున్నాడు. తాను టాక్సీ డ్రైవర్‌గా సంపాదించే డబ్బుతో పాటు భార్య సంపాదించే కొద్దిపాటి డబ్బుతో **"ప్రవసి క్యాబ్స్"** అనే పేరుతో సొంతంగా ట్రావెల్ కంపెనీని ఏర్పాటు చేశాడు.అది అలా అలా పెరిగి వృద్ధిలోకి వచ్చింది. మొదట అతని కంపెనీలో మూడు కార్లు మాత్రమే క్యాబ్‌లుగా వుండేవి. కానీ ఇపుడు వాటి సంఖ్య 500కు చేరుకుంది. అంతేకాదు పలు కార్పోరేట్ సంస్ధలకు,స్కూళ్ళు, కాలేజీలకు నెలవారీ అద్దె ప్రాతిపదికన బస్సులను కూడా నడపడం మొదలు పెట్టాడు. దీనితో అతని టన్నోవర్ ఇపుడు సంవత్సరానికి 30కోట్లగా మారింది. అయితే ఇంత సంపాదించినా రేణుకా ఆరాధ్య మాత్రం ఒకప్పుడు చేసిన డ్రైవర్ వృత్తిని మరిచి పోలేదు. **తనలా ఉద్యోగం చేసుకొని బ్రతకాలను కుంటున్న ఎంతో మంది నిరుద్యోగ యువతీ యువకులకు డ్రైవర్ కమ్ ఓనర్ పథకం ద్వారా మూడేళ్ళలో క్యాబ్ స్వంతం అయ్యేలా రూ.50వేల డిపాజిట్ తో కార్లను అందిస్తూ తనకు చేతనైన సహాయం చేస్తున్నాడు. వారి జీవితాలను ఆర్థిక ప్రగతి దిశగా తీర్చిదిద్దు తున్నాడు. ఇపుడు రేణుకా ఆరాధ్యకు 50సంవత్సరాల వయసు అయినా తన వ్యాపారాన్ని ఇంకా వృద్ధి చేస్తానని, రూ.100కోట్ల రూపాయల టన్నవర్‌ను తీసుకొని వచ్చి ఇంకా ఎందరో నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పిస్తానని ధీమాగా చెబుతున్నాడు. అతని కల నెరవేరాలని మనం ఆశిద్ధాం!**

## చాగంటి కోటేశ్వరరావు ఒక ఆధ్యాత్మిక వేత్తే అనుకున్నాం కానీ ఆయన లౌకిక వ్యక్తి అని వెల్లడయ్యింది !




పై విషయం ఆయన సెప్టెంబర్12వతేదీన ఏ.బి.యన్ ఆంధ్రజ్యోతి యం.డి. ఆర్.కేకి ఇచ్చిన ఓపన్‌హార్ట్‌లో వెల్లడయ్యింది. ఇది కూడదు.ఇది చెయ్యాలని స్పష్టంగా తన ప్రవచనాల్లో వెల్లడించే చాగంటివారు. ఆర్.కే.ఓపన్ ఆర్ట్‌లో చాగంటివారు ఓపన్ హార్ట్ చేయలేదనే చెప్పాలి. ఆస్తికత్వం పట్ల ఆర్.కె.వెల్లడించిన విషయాలను డైరెక్టుగా ఆయన సమాధానమివ్వకుండా లౌకిక పథంలో దాటవేశారు. నిర్ధిష్ఠంగా ఆయన అభిప్రాయాలను వెల్లడించలేదనే చెప్పాలి.లౌకిక ప్రంపంచంలో సామాన్యుడిలా ఆయన స్వంత అభిప్రాయాలను వెల్లడి చేయలేదు.అలాగే షిర్డీసాయిని చాగంటి వారు విమర్శించగా భారీస్ధాయిలో ఆయనపై విమార్శశ్రాలురాగాఈ విషయం ఆర్.కె.అడగలేదు. ఇది ఓపన్‌హార్ట్‌కాదని వెల్లడయ్యింది.

**ఓర్పు ఉండాలే కానీ నత్త కూడా కాశీకి చేరుకోగలదు.**

# సోదరి బృందంతో కృష్ణవేణి

–శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,శ్రీమున్నలూరి బోస్,

*గత సంచిక తరువాయి. . .*

నదీనదాలు కన్న తల్లులు.అవి ఉన్నది ఇతరులను ఉద్ధరించడానికే.సూర్యునికి తన వెలుగు అవసరం లేదు. అది ఇతరులను ఉద్ధరించడానికే. ఈ దేశంలో లోకోద్ధరణకు ఎందరో మహాత్ములు పుట్టారు. వారు అవతార సమాప్తి చేయ దలచుకున్నపుడు అందుకు రకరకాల మార్గాలను ఎంచుకు న్నారు. వాటిలో నదుల్లో దిగి అవతార పరిసమాప్తి చేసిరవారు కొందరు.

**శ్రీరాముడు**

తమసానదీ తీరంలోనే రామాయణ రచనకు శ్రీకారం చుట్టడం జరిగింది.రామాయణ కథా నాయకుడైన శ్రీరాముడు సరయూ నదిలో తన సోదరులతో దిగాడు.నిజధా మం చేరాడు.సరయూ నది పుణ్యమే పుణ్యం.

**ఏకనాథుడు**

భగవన్నామ సంకీర్తనం చేయండి. తోటివారి పట్ల దయ చూపండి అన్నాడు.మహానుభావుడైన ఏకనాథుడు ఇదే ఆయన అంతిమ సందేశం.తన అవతార సమాప్తిని ముందు గానే తెలిపారు. ఏకనాథుడు పాల్గుణ కృష్ణ షష్ఠినాడు పైఠాన్ నగరం భగవన్నామ ఘోషతో నిండిపోయింది.

ఏకనాథుడు చివరి అమృతవాక్కులు విన్న భక్తులు పరవశించిపోయారు. హారతి అయిపోయింది.ప్రసాద పంప కం కూడా పూర్తయింది. ఏకనాథుడు గోదావరిలో దిగాడు. చక్కగా స్నానం చేశాడు. బయటకు వచ్చాడు. మనసులో కించిత్తు అలజడి లేదు. అంతరంగంలో హరి తిష్ఠ వేసుకూర్చు న్నాడు. గోదావరి వైపు ముఖం పెట్టి పద్మాసనంలో కూచుని కృష్ణ స్వరూపాన్ని ధ్యానిస్తూ,పరమానందంలో నిమగ్నమై దేహాన్ని వదిలాడు.ఏకనాథుడు గోదావరిలోని లక్ష్మీ తీర్థంలో స్నానం చేసి జల సమాధి పొందాడని కొందరు అంటారు.ఏ విధంగా చూసినా ఆయన దేహాన్ని వదిలింది గోదావరి ఒడిలోనే.

**త్రిలింగ స్వామి**

తెలుగు వాడయినందున త్రిలింగస్వామిగా పేరు పడి ఉత్తర భారతంలో అఖండ కీర్తిని సాధించుకున్న ఆయన అసలు పేరు శివరామయ్య. మహా సమాధికి ఆరేళ్ల ముందే సర్వజిత్ నామ సంవత్సర పుష్యశుద్ధ ఏకాదశి సోమవారం నాడు తన లీలానాటక ప్రదర్శనను చాలించారు.మధ్యాహ్నం 3గంటల వరకూ యోగ సమాధిలో ఉన్నారు.

సమాధి నుంచి బయటకు వచ్చి సైగలతో వీడ్కోలు చెప్పా రు. తిరిగి యోగాసనంలో కూర్చుని సాయంకాలం బ్రహ్మరంధ్రం పీల్చుకుని విశ్వచైతన్యంలో లీనమయ్యారు. ఆయన తన మరణానికి ముందు నిర్దేశించిన ప్రకారం ఆయన భౌతిక కాయాన్ని చెక్క పెట్టెలో పెట్టి,తాళం వేసి,అస్సీ నుంచి వారణ దాకా గంగలో తిప్పి సూచించిన ప్రదేశంలో ఆ పెట్టెను గంగా ప్రవాహంలో విడిచారు. ప్రజల జయ జయ ధ్వానాలు మిన్నుముటాంటయి. హర హర మహాదేవ శంభో ! కాశీ విశ్వనాథా ! నమో భగవతే త్రిలింగనాథా!

నదీ జలాలలో ప్రవేశించి తనువు చాలించిన మహాత్ములు ఎందరో ఉన్నారు.వారు భక్తులు కావచ్చు.సిద్ధిపురుషులు కావచ్చు.

**రామ్‌ప్రసాద్**

భక్త రామ్ ప్రసాద్ ఒకరు. రామకృష్ణపరమహంస ఎక్కువగా రామ్‌ప్రసాద్ గీతాలు ఆలపిస్తుండేవారు. ఆ గీతాలు విని శ్రోతలు పరవశులయ్యేవారు.రామ్ ప్రసాద్‌కు స్వయంగా కాళీమాతే బాల రూపంలో సాయపడేది. ఆయన స్వయంగా కాళిమాత ప్రతిమను తయారు చేసి దీపావళి రోజు రాత్రి వైభవంగా పూజ నిర్వహించేవారు. దీపావళి వచ్చింది యథాతథంగా ప్రతిమ చేసి పూజచేశారు.కానీ ఎందుకో ఆ సంవత్సరం ఆయనలో ఎంతో మార్పును భక్తులు చూశారు. ఎందుకో ఆ ఏడాది ఆయన ఉదాసీనంగా ఉండిపోయారు. దీపావళి పూర్తయంది. ఇక విగ్రహాన్ని నిమజ్జనంచేయాల్సి ఉంది. కలశాన్ని తానే తలపై పెట్టుకొని శ్రావ్యంగా పాటలు పాడుతూ నడుస్తున్నారు. గంగానదిలో తనకు మరణకాలం ఆసన్నమయిందని గ్రహించాడు. 'కాళికాదేవి కృపా కటాక్షం వల్ల నా మనస్సు దృఢంగా ఉంది.జగజ్జననీ! నా కాలం ముగిసింది.అప్పులన్నీ తీర్చేశాను.అని పాడుతూ తన్మయుడయ్యారు.

ఒక దివ్య తేజపుంజం ఆయనను ఆవరించింది.బ్రహ్మ రంధ్రం గుండా ప్రాణాలు బయటకు వచ్చి దేవి పాదాల వద్ద ప్రణమి ల్లాయి.కాళీమాతతోపాటు గంగానదిలో నిమజ్జనమయ్యారు రామ్ ప్రసాద్.

**తెలుగునాట కృష్ణానదిలో శ్రీపాదవల్లభుడు**



తెలుగునాట పుట్టిన శ్రీపాదశ్రీవల్లభుడు దత్త పంచకంలో ప్రథమావతారంగా పూజింపబడుతున్నాడు. ఆయన చాలా కాలం మహబూబ్‌నగర్ మక్తల్ సమీపం లోని కురుగడ్డ (కురువపురం)లో వున్నారు.కురుగడ్డ కృష్ణానది మధ్య లో ఉంది. ఆయన కృష్ణానదిలో ఆశ్వయుజ బహుళ ద్వాదశి నాడు అంతర్ధానమయ్యారు. అలా అంతర్ధాన మవడం వారి ఇచ్చాను సారం

మిగతా ప్రక్కపేజీలో. . .

మీరు ఎంత నెమ్మదిగా ప్రయాణిస్తే అంత త్వరగా మీరు గమ్యస్థానం చేరుకుంటారు.

21వ పేజీ తరువాయి . ..

జరిగే క్రియ. ఆయన అంతర్ధానమైన కురువగడ్డ నేటికీ పరమ పావన తీర్థక్షేత్రంగా విరాజిల్లుతోంది.

**నృసింహ సరస్వతి:–** దత్తుని ద్వితీయావతారం నృసింహసరస్వతి. ఆయన జన్మించినది కంజియా అనే గ్రామం. ఈ గ్రామంలో అంతర్వాహినిగా 'బేంబ్రా' అనే నది ప్రవహించేది. అయినప్పటికీ ఆ గ్రామం నీటి ఎద్దడితో బాధపడేది. దానిలో కరంజ్ అనే రుషి స్వయంగా అక్కడ ఒక తటాకాన్ని ఏర్పరిచాడు. ఆయమన గ్రామస్థులకు చేసిన ఈ ఉపకారానికి సంతసించిన దేవత రేణుకామాత ఆ తటాకం గంగ,గోదావరి,సరయు,తాపీ వంటి నదుల పవిత్ర జలములను కలిగి ఉంటుందని,ఆ నీరు తాగిన వారికి మోక్షం సిద్ధిస్తుందని వరాన్ని ప్రసాదించింది. ఆ పవిత్ర తటాకం ఉన్న కరంజి గ్రామంలో నృసింభసరస్వతి జన్మించారు. ఆయన అంతర్థాన మైనది కృష్ణానదిలోనే.



శ్రీశైలం వద్ద కృష్ణనదిలో తన శిష్యులు తయారు చేసిన పూల పగవ ఎక్కి ఆయన అంతర్థానమయ్యారు. ఆ రోజు బహు ధాన్య నామ సంవత్సర,మాఘ కృష్ణ పాద్యమి శుక్రవారం. ఈ విధంగా శ్రీపాద శ్రీవల్లభులు,నృసింహ సరస్వతులు కృష్ణానదిలో అంతర్థానం కావటం తెలుగువారి భాగ్యం.

ఎన్నో పూజాపునస్కారాలకు ఎంతో మంది మహనీయు ల అభిషేకాలకు మన దేశంలో నదీనదాల నీరే శ్రేష్ఠంగా భావిస్తారు.మనదేశ నదీనదాలకు ఆ ప్రాముఖ్యత ఉంది.

**మేఘశ్యాముడు:–** సాయిబాబా గోదావరీ జలాలను 'గంగ' అనేవారు. ఆయనకు మేఘశ్యాముడు అనే గుజరాతీ బ్రాహ్మణ భక్తుడు ఉండేవాడు. అతడు బ్రహ్మచారి. సాయికి సేవ చేయమని హరి వినాయకసాఠే అనే డిప్యూటీకలెక్టరు తన వంటవాడయిన మేఘ శ్యాముని సాయి వద్దకు పంపే ఏర్పాటు చేశాడు. కాని మార్గ మధ్యంలో సాయిబాబా ముస్లీం అని ఎవరో చెప్పగా అది మేఘ శ్యాముని మనసులో నాటుకుపోయింది. కాని కొద్ది కాలానికి సత్యం అవగతమయింది. సాయి శివుడే అని ఆయన భావించేవాడు. సాయిపై భక్తి పెరగసాగింది. సాటిలేనిదయింది అని కూడా అనవచ్చు. శివుణ్ని బిల్వదళాలతో పూజించడం వల్ల ఆయన సంతోషిస్తాడని,సాయి శివ స్వరూపుడే కనుక సాయి పూజకు బిల్వదళాలను ఎంతో శ్రమించి తెచ్చేవాడు.

బిల్వపత్ర పూజతో పాటు శంకరునకు గంగాజలంతో అభిషేకం చేద్దామని అతనికి కోరిక కలిగింది. సాయిని ఒప్పిం చాడు మేఘునుడు. ఒక సంక్రాంతి దినాన 8మైళ్ళు చెప్పులు లేకుండా ,ఎండ మండిపోతున్నా ఎంతో సంతోషంతో గోదావరి జలాలు బిందెను భుజంపై పెట్టుకుని తెచ్చి సాయికి అభిషేకం చేశాడు మేఘుడు.

తన గురువుగాని,దైవము గాని శివుడు అయినప్పుడు గంగా జలాలతో పూజించటం ఎంతో ఆనందదాయకమో ఆ భక్తునికే తెలుసు. ప్రతి ఫలము ఆశించని పూజ అతనిది.



**దయానంద సరస్వతి:–** దయానందసరస్వతి ఒక సద్గురు వును పొందడానికి ఎంతో శ్రమించాడు. కొన్ని సంవత్స రాల పాటు చివరకు విరజానంద సరస్వతి అనే సద్గురువు దొరికాడు. విరజా నందుల వారు అంధుడు. దయానం దులవారి గురుసేవ ఆదర్శమయినది. తన గురువును పూజించుటకు గంగకు పోయి జలాన్ని తెచ్చేవాడు. పూజకే కాదు.తన గురువు గంగా జలాన్నే ప్రతిరోజూ వాడేలగ,అందుకు సరిపడ గంగా జలాన్ని తెచ్చేవాడు దయానంద సరస్వతి.

**అమర్‌దాస్:–** గురుసంప్రదాయం సనాతనధర్మాల్లో ఒకటే. గురు సంప్రదాయం పాటించే మతాలలో సిక్కుమతం ఒకటి. అమర్‌దాస్ తన 62వ ఏట గురు అంగడ్‌కు శిష్యుడయ్యాడు. అమర్‌దాస్ తన గురువును నీతి నిజాయితీలతో నిండు ప్రేమతో సేవించేవాడు. తన గురువు కోసం ప్రతిరోజూ 8మైళ్ళు నడచి బియాస్ నది నుంచి పవిత్ర జలాలను తెచ్చి గురువుకు ఇచ్చేవాడు. ఇలా కొన్ని సంవత్స రాలు ఒక్క రోజు కూడా మానకుండా చేశాడు. అయితే తన సేవలో మరో విశేషం కూడా ఉంది. నదికి వెళ్ళడం కూడా తన గురువును చూస్తూ,వెనుకకు నడుస్తూ,ఆ నదికి వెళ్లి జలాన్ని తెచ్చేవాడు. బిందెను పట్టుకుని గురు నివాసాన్ని చూస్తూ వెనుకకు నడవడం కష్టం.

చలిగా ఉన్నా,వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా ఆ పవిత్ర నదీజలాలను తెచ్చి సమర్పించేవాడు. ఒక పర్యాయం చీకటిలో నీరు తెస్తూ ఒకరి ఇంట ముంగిట ఉన్న కొయ్య తగిలి కిందపడ్డాడు. ఈ శబ్దం విన్న ఆ ఇంటి యజమాని అదేమిటని భార్యను ప్రశ్నిం చాడు. యజమానిభార్య ఇంకేముంది ఆ కూడు గూడు లేని వాడు ఆ గురువుకు చేసే సేవ ఇదంతా కూలి కోసమే అంటూ మాట్లాడింది. ఆ మాటలు విన్నాడు అమర్ దాస్. తలుపు తట్టాడు.వారు తలుపులు తెరిచారు. అమ్మా నన్ను ఏమైనా అను ఫర్వాలేదు.నేనేమి అనుకోను. నా గురువును మాత్రం పల్లెత్తు మాట అనవద్దు అని పలికాడు అమర్‌దాస్.ఈ విషయం ఆ నోటా,ఈనోటా గురు అంగడ్ చెవికి చేరింది. దానిపై ఆయన స్పందించి 'అమ్రూ (అమర్ దాస్)ఏమీ లేనివాడు.అతడు గృహం లేని వారికి నీడ,బలహీనులకు బలం, అతనిని అనుసరించేవారు దైవ నివాసంలోనే ఉంటాడు అని పలి కాడు. అమర్‌దాస్ సేవ ఐరికే పోలేదు. సిక్కుల మూడవ గురువు అయ్యాడు. ఇక బియాస్ నది పరవశమే కదా. గంగోదకం గాని,ఏ నదీ నదం గాని అందుబాటులో ఉండకపోవచ్చు. ఆ నీరు తెచ్చేందుకు వీలు లేకపోవచ్చు. ఏ నదీ జలానైనా గంగోదకంగానే భావించి పూజా దికాలు,స్నాన సంధ్యలు మొదలైనవి ఇక్కడి ప్రజలు ఆచరిస్తారు. ఇవి భారతదేశంలో అన్ని ప్రాంతాల వారిని కలిపే సాధనాలు.

మిగతా వచ్చే సంచికలో...

విజ్ఞుడు గడ్డిపోచలా ఒంగి వుండాలి.

# భారతదేశంలో రాష్ట్రాలవారిగా బ్రాహ్మణ జనాభా వివరాలు



*గత రెండునెలల క్రితం బ్రాహ్మణజనాభాపై సర్వే చేయగా ఈ క్రింది విధంగా జనాభా ఉన్నది. దీనివల్ల భారతదేశంలో మన జనాభా వివరాలను బట్టి మన స్థితిగతులు వెల్లడవుతాయి. భీరతదేశంలోని వివిధరాష్ట్రాల వారిగా ప్రస్తుతం ఉన్న జనాభా:-*

| రాష్ట్రంపేరు | జనాభా |
|---|---|
| జమ్మూ అండ్ కాశ్మీర్ | 2లక్షలు |
| గతంలో 4లక్షల మంది ఈ ప్రాంతం నుండి వెళ్ళిపోయారు. | |
| పంజాబ్ | 9లక్షలు |
| హర్యానా | 14లక్షలు |
| రాజస్తాన్ | 78లక్షలు |
| గుజరాత్ | 60లక్షలు |
| మహారాష్ట్ర | 45లక్షలు |
| గోవా | 5లక్షలు |
| కర్ణాటక | 45లక్షలు |
| కేరళ | 12లక్షలు |
| తమిళనాడు | 30లక్షలు |
| ఆంధ్రప్రదేశ్(తెలంగాణా కలిపి) | 24లక్షలు |
| ఛత్తీస్‌ఘడ్ | 24లక్షలు |
| ఒరిస్సా | 37లక్షలు |
| జార్ఖండ్ | 12లక్షలు |
| బీహార్ | 98లక్షలు |
| పశ్చిమ బెంగాల్ | 18లక్షలు |
| మధ్యప్రదేశ్ | 42లక్షలు |
| ఉత్తరప్రదేశ్ | 2కోట్లు |
| ఉత్తరాచల్ | 20లక్షలు |
| హిమాచల్ ప్రదేశ్ | 45లక్షలు |
| సిక్కిం | ఒక లక్ష |
| అస్సాం | 10లక్షలు |
| మిజోరాం | లక్షా20వేలు |
| అరుణాచల్ ప్రదేశ్ | ఒకలక్ష |
| నాగాల్యాండ్ | 2లక్షలు |
| మణిపూర్ | 7లక్షలు |
| మేఘాలయ | 9లక్షలు |
| త్రిపుర | 2లక్షలు |

బ్రాహ్మణులు ఎక్కువ జనాభా కలిగిన రాష్ట్రం-**ఉత్తరప్రదేశ్.**

అతి తక్కువ బ్రాహ్మణులు కలిగిన రాష్ట్రం-**సిక్కీం.**

ఎక్కువ మంది బ్రాహ్మణ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్న రాష్ట్రం -**పశ్చిమ బెంగాల్**

ఉత్తరాఖండ్ జనాభాలో 20శాతం బ్రాహ్మణులు నివసిస్తున్నారు.

కేరళా మరియు హిమాచల్ ప్రదేశ్‌లో ఎక్కువ శాతం బ్రాహ్మణులు నిరక్షరాస్యులు ఉన్నారు.

అస్సాంలో ఎక్కువ శాతం మంది బ్రాహ్మణులు మంచి స్థితిలో ఉన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువశాతం మంది బ్రాహ్మణులు చదువుకున్నవారు ఉన్నారు.

లోక్‌సభలో ప్రాతినిధ్యం ఇస్తున్న బ్రాహ్మలు-48శాతం

రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రాహ్మణులు-36శాతం.

భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో గవర్నర్లగా ఉన్న బ్రాహ్మణులు-50శాతం

క్యాబినేట్ సెక్రటరీలుగా ఉన్న బ్రాహ్మణులు-33శాతం

మంత్రి కార్యదర్శులుగా పనిచేస్తున్న బ్రాహ్మణులు -54 శాతం

అడిషనల్ సెక్రటరీలుగా పనిచేస్తున్న బ్రాహ్మణులు -62శాతం

పర్సనల్ సెక్రటరీలుగా పనిచేస్తున్న బ్రాహ్మణులు-70శాతం

విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్లగా ఉన్న బ్రాహ్మణులు -51శాతం

సుప్రీంకోర్టు జడ్జీలుగా ఉన్న బ్రాహ్మణులు-56శాతం

హైకోర్టు జడ్జీలుగా ఉన్న బ్రాహ్మణులు-40శాతం.

భారత అంబాసిడర్లగా ఉన్న బ్రాహ్మణులు-41శాతం

పబ్లిక్‌సెక్టార్‌లో పనిచేస్తున్న బ్రాహ్మణులు

కేంద్ర ప్రభుత్వ అండర్‌టేకింగ్ సంస్థల్లో పనిచేస్తున్న బ్రాహ్మణులు-57శాతం

రాష్ట్రప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న బ్రాహ్మణులు-82శాతం

బ్యాంకుల్లో-57శాతం.

ఎయిర్‌లైన్స్‌లో పనిచేస్తున్నవారు-61శాతం

ఐ.ఏ.యస్‌లు-72శాతం

ఐ.పి.యస్‌లు-61శాతం.

టి.వి.మరియు బాలిఉడ్‌లో -53శాతం

సిబిఐ/కస్టమ్స్‌లో-72శాతం

వాట్స్‌ప్‌లో గ్రూపులు నిర్వహిస్తున్న బ్రాహ్మణులు-89శాతం.

ఫేస్‌బుక్ ఉపయోగిస్తున్న బ్రాహ్మణులు-50శాతం.

ప్రపంచంలో 500ప్రతిష్టాకరమైన కంపెనీలలో బ్రాహ్మణులు కీలక పదవులు నిర్వహిస్తున్నారు.

**"ప్రౌడ్ టు బి ఏ బ్రాహ్మిణ్"**

**బ్రాహ్మణుడిగా గర్వపడు మహాశయా!**

# రామాయణంలో సుందరకాండ-మానసిక విశ్లేషణా శాస్త్రం




*బుద్ధిర్బలం యశో ధైర్యం,నిర్భయత్వ మరోగతా।*
*అజాడ్యం వాక్పటుత్వంచ హనుమత్ స్మరణాద్భవేత్॥*

అసలు పూర్తిగా రామాయణమే ఒక సంపూర్ణ మానసిక శాస్త్రం.అందునా సుందరాకాండ బహు సుందరంగా మానసిక సంఘర్షణను చూపించి,విజయానికి ఎలా పయనమవ్వాలో నిరూపిస్తుంది.అసలు రామాయణమే ఒక ఒక జీవిత ఆధ్యాత్మిక జీవితానికి దర్పణం. అయోధ్యలో ప్రజలు ఎంత గొప్పవారో వివరిస్తారు. ధర్మం గురించి చెబుతారు. అదే లంకలో నగరం ఎంత సుందరమో చెబుతారు. అక్కడ భౌతికంగా ఎంత ఉన్నతంగా ఆనగరం వుందో విశ్లేషణ చేస్తే అయోధ్యలో ధార్మికత,ఆధ్యాత్మికత గురించి చెబుతారు. వాల్మీకి మహర్షి దశరధుడు అన్నదే పంచకోశ పాంచభౌతిక శరీరం,అతడు ముగ్గురు భార్యలు ఆ జీవికి సంబంధిత ప్రారబ్ద,సంచిత ఆగామి కర్మలతో యజ్ఞం చేసి ధర్మార్ధకామ మోక్షములనే చతుర్విద పురుషార్ధాలు పాటించడం. అదే లంకలో రజోగుణ దశకంఠ రావణుడు,తమోగుణ కుంభకర్ణుని మట్టుబెట్టి సత్త్వ గుణ విభీషణుని నిలబెట్టడం. మన మనస్సులో ఆలోచనలే ఒక పెద్ద వానర సమూహం. దాన్ని నియంత్రించి కామం దాచిన జీవాత్మను పరమాత్మకు చేర్చడమే లంకా పయన రావణ సంహార ఘట్టం.

నూరు యోజనాలు దాటడానికి తనకున్న బలం మీద నమ్మకం లేకపోతే జాంబవంతుడు అతడికి తన బలం గురించి తెలియ చేస్తే, రివ్వున లంకకు పయనమయ్యాడు పవనసుతుడు. ఆయన ఎన్నో చోట్ల తల్లి కోసం వెతుకుతాడు. చూడరాని ఎన్నో సన్ని వేశాలను చూస్తాడు. కానీ తనకు మానసిక దౌర్భల్యం,లౌల్యం లేదని సమాధానపడి సీతమ్మ కోసం వెతుకుచూ తిరుగుతుంటాడు స్వామి హనుమంతుడు. ఎంత వెదకినా తల్లి కనబడక ఎంతో నిరాశకు గురవుతాడు. అసలు తల్లి దొరకకపోతే తాను అక్కడే వుండి తపస్సు చేసుకుందామని లేదా ప్రాయోప్రవేశం చేసి తనువు చాలిద్దామని ఎన్నో ఆలోచనలు.అందునా కొన్ని కొన్ని సందర్భాలలో ఎంతో నిస్పృహకు గురయ్యి సాక్షాత్తు హనుమంతులవారే ఆత్మహత్య గురించి ఆలోచిస్తారు. దాని నుండి ఎలా బయటపడాలో ఆయన ద్వారా చూపెడతారు.

ఎక్కడికక్కడ సమాధానపరుచుకుంటూ ముందుకు కదులుతాడు. జీవించి వుంటే ఎప్పటికైనా విజయం సాధ్యం అవుతుంది. హనుమంతుని ఆలోచన ద్వారా మనకు సందేశం ఇస్తాడు మహర్షి.ఒకానొక సమయంలో ఈ రాక్షసులు సీతమ్మను తినేసారా అని భీతిల్లి తనక్కడ నిరాహారంగా నిర్యాణం పొందుదామని ఆలోచిస్తాడు. ఇంతలో వివేకం తొంగి చూసి అసలు దీనికి కారణం అయిన రావణుని చంపి పాతేద్దామని లేదా కట్టి తీసుకెళ్ళి రాముని ముందు పడేద్దామని మరల రోమాంచితుడవుతాడు. చివరకు హనుమంతుడు సీతమ్మ దర్శనం అవుతుంది.ఎంత గొప్ప వారికైనా క్లేశాలు తప్పవు.అసలు ఇటువంటి స్థితికి వచ్చిందంటే కాలం ఎంత బలీయమైనదో అని అనుకుంటాడు.ఇక్కడ ఒక కార్యం సాధించవలసి వచ్చినప్పుడు మనకు కూడా ఎదురయ్యే సంగతులే ఎంతో ప్రయత్నం చేసినా కొన్ని సార్లు ఎక్కడా కూడా మనం ఆ ఫలితం కనబడడం లేదని ఢీలా పడిపోతాము. మరికొంత ప్రయత్నం చేస్తే సాధించవచ్చు అన్నధైర్యాన్ని కోల్పోతాము.మనవంటి వారికి ధైర్యం చెప్పడానికి అతి బలవంతుడైన హనుమంతుడే ఎదురుగా పెట్టి మనకు పాఠం నేర్పుతాడు.ఎన్నటికీ ధైర్యం కోల్పోకూడదని,సమయం ఆసన్నమైనప్పుడు మన ప్రయత్న లోపం ఏమీ లేనప్పుడు తప్పక మనకు ఫలితం దక్కుతుంది.మన వాగ్మయం మనకు ధైర్యాన్ని నేర్పుతుంది. స్వామి వివేకానందుల వారు అన్నట్టు మన వేదం మొత్తం కేవలం ధైర్యం.సంకల్ప బలం గురించి మాత్రమే చెబుతుంది. దైవం మీద భారం వేసి త్రికరణ శుద్ధిగా మనం ప్రయత్నిస్తే తప్పక విజయం సాధిస్తాం. ఎప్పుడైనా కొంత మనకు నమ్మకం సన్నగిల్లినప్పుడు,ఎంత ప్రయత్నం చేస్తున్నా ఫలితం రానప్పుడు పెద్దలు **సుందరకాండ పారాయణం చెయ్యమంటారు.** పారాయణం వలన ఆ మంత్రరాజ ఫలితంగా అది దైవిక అడ్డంకులు ఏమున్నాయో అని తొలగిపోతాయి.ఆ ఘట్టాలు మనం పూర్తిగా చదవడం వలన తత్వం బోధపడి మనమీద మనకు నమ్మకం కుదిరి మన ప్రయత్నాలను మరింత జాగ్రత్తగా పదును పెట్టి ముందుకు వెళ్ళి విజయాన్ని సాధించగలుగుతాము.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

**ప్రశ్న: ప్రతి హిందువు తెలుసుకొని ఆచరించవలసిన విషయములు ఏమిటి? జ్యోతిశాస్త్రం చదవాలి అంటే ఏ గ్రంథాలు చదవాలి?**

**జవాబు:** హిందువు అయిన ప్రతివాడు నేను భారత సంస్కృతికి అద్దం పట్టే హిందూ మత గ్రంథాలు ఏమి చదివాను? ఎంత వరకు తెలుసుకున్నాను అని తనకు తాను ప్రశ్న వేసుకోవాలి. హిందూ ధర్మం నాకు తెలియకుండా నేను హిందువునవుతానా అనే ప్రశ్న వేసుకోవాలి. ఇతర మతస్తులు వారి వారి మత సంరక్షణ,పోషణ నిమిత్తంగా వారి మత గ్రంథాలు చదవడం తప్పనిసరిగా దేవాలయ ములకు వెళ్ళడం చేసుకుంటారు. మరి మన మతాచారములను మనం పాటిస్తున్నామా? లేదా? అనే ప్రశ్న అందరిలోను రావాలి. రామాయణ,భారత,భాగవత గ్రంథాలు చదవాలి. లేదా ప్రవచనాలు జరిగే చోట తప్పని సరిగా వినడానికి వెళ్ళాలి. ధర్మ విషయాలు ఉపన్యాసం జరుగుతుంటే వాటిని ప్రోత్సహించాలి. అవకాశం కుదిరితే పురాణములు కూడా చదువ వలెను. కనీసం ఆ గ్రంథాలను ఇంట్లో సంరక్షణ చేస్తే మనకు ఎప్పటికైనా చదివే బుద్ధి కలుగవచ్చు. జ్యోతిషం నేర్చుకోవడానికి బృహత్ సంహిత, జాతక పారిజాతం, సారావళి, ఫలదీపిక, ఫలదీపిక, పరాశరీహోరాశాస్త్రం, సర్వార్థ చింతామణి,వాస్తు సుధ,ముహూర్తసుధ,గ్రహచార దర్పణం, ముహూర్త దర్పణం, కాలా మృతం,ముహూర్త చింతామణి వంటివి చదవాలి.

**ప్రశ్న:శంకుస్థాపనలో ఏమి యంత్రాలు వేయాలి?**

**జవాబు:** ఏ యంత్రమునూ వేయకూడదు. యంత్రం పూజచేసి ఏర్పాటు చేస్తారు. శంకుస్థాపన దగ్గర నుండి గృహనిర్మాణం పూర్తి అయ్యేవరకు కూడా ఆ గృహంలో అందరూ నియమబద్ధమైన సంచారం చేయరు. అంతేకాక యంత్రం వేసిన ప్రదేశం కాంక్రీటుతో పూడ్చబడి వుంటుంది. దాని మీద నడుస్తూ వుంటారు. పూజ చేసిన యంత్రాన్ని కాళ్ళతో త్రొక్కకూడదు కదా! అందుకని గృహ ప్రవేశం దాకా యంత్రాలు వేయకూడదు. మరో కోణంలో ఆలోచిస్తే, యంత్ర మును పూజయంత్రంగా చేస్తే నిత్యం పూజ చేయాలి. ప్రతిష్ఠా యంత్రం అయితే అక్కడ శంకుస్థాపన చేయుచోట ప్రతిష్ఠా కలాపన చేయుటకు అనుకూలం కాదు. కావున శంకుస్థాపన సమయంలో యంత్రాలు వేయుట చేయకూడదు.

**ప్రశ్న: పూజాయంత్రాలు,ప్రతిష్ఠాయంత్రాల తేడా ఏమిటి? నియ మాలు ఏమిటి?**

**జవాబు:** ప్రతిష్ఠాయంత్రాలు రెండు రకాలు. దేవాలయాలలో విగ్రహా లకు చైతన్యం కోసం ప్రతిష్ఠించేవి. మరొకటి గృహాలలో మత్స్య యంత్రం వంటివి ప్రతిష్ఠ చేస్తారు. అయితే దేవాలయాలలో చేసే ప్రతిష్ఠ యంత్రాలకు ఏ విధంగా కలాపం జరుగుతుందో అదే విధంగా ఇళ్ళలో వేయు యంత్రాలకు కూడా కలాపం జరిపించాలి. ఇళ్ళలో యంత్రాలు ప్రతిష్ఠ జరిగిన తర్వాత ప్రత్యేక నియమాలు వుండవు. పూజా యంత్రాలు దేవతా మందిరాల్లో ప్రతి ఇంట ఉండదగినవి. వీటిని కొన్ని ప్రత్యేక నియమాలు ఉన్నాయి. నియమబద్ధంగా యంత్రాలను పూజిస్తే ఆ మంత్ర దేవతల అనుగ్రహం తప్పక లభిస్తుంది. యంత్ర దేవతను యంత్రరూపంలో నిత్యం అర్చించవలెను. నిత్యం ధూప,దీప.నివేదనలు సమర్పించవలెను. అలా చేసి సదాచార సంపత్తితో జీవనం చేసిన యింటికి దేవత అనుగ్రహం వలన అష్టైశ్వర్యములతో తులతూగే అవకాశం కలుగుతుంది. అంతే కాకుండా యంత్రం ద్వారా ఫలితాలు త్వరగా అందుతాయి.

**ప్రశ్న:వెండి విగ్రహాలకు పూజలు చేయవచ్చా?**

**జవాబు:** మట్టి,రాగి,ఇత్తడి,వెండి,బంగారం వంటివి అన్ని దేవతా విగ్రహాలు చేయడానికి ఉపయోగించవచ్చును. అయితే ఏ విగ్రహం అయినా లోపల వైపు డొల్ల (ఖాళీ)లేకుండా వుండే లాగ గట్టిగా చేయించి పూజలు చేసుకోవాలి. డొల్ల విగ్రహాలకు పూజలు చేయరాదు. ఫోటో ఫ్రేమ్స్ కేవలం అలంకరణ కోసమే కానీ పూజార్థం పనికిరావు. వాటికి మేకులు ఉంటాయి కదా!

**ప్రశ్న:వెండి ఆభరణాలు ధరించవచ్చా?**

**జవాబు:** ధరింప కూడదు. వెండి లోహం కేవలం పాత్రలకు మాత్రమే. లేదా విగ్రహాలకు,పూజా సామాన్లకు వాడుకోవాలి. అంతేకాని ఆభరణాలుగా వెండి వస్తువులు వాడరాదు. బంగా రం, రాగి వస్తువులను ధరింపవచ్చు. కానీ వెండి వస్తువులు మాత్రం ధరింప కూడదు. **వెండి వస్తువుల ధారణ మూలంగా ఐశ్వర్యం పోతుంది అని పెద్దలు చెబుతారు.** మగవారికి మొల తాడు,ఆడవారికి కాలికి మెట్టెలు మాత్రం వెండివి ధరించింది.

**ప్రశ్న: పెండ్లి చూపుల సమయంలో పెండ్లి కుమార్తె తరపు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు?**

**జవాబు:** పిల్లను తూర్పుముఖంగా మాత్రమే కూర్చుండపెట్టి చూపించాలి. అమ్మాయికి తారాబలం లేని రోజులలో చూప రాదు. మంగళవారం పెళ్ళిచూపులు పనికిరాదు. మూఢమి రోజు లలో పెళ్ళిచూపులు పెట్టవలసి వస్తే దేవాలయముల్లో చూప వచ్చు. దుర్ముహూర్తం,వర్జ్యం వంటివి లేని సమయాల్లో పెళ్లి చూపులు చూపాలి. నలుపు రంగు బట్టలు ధరించి పెళ్ళిచూపు లకు కూర్చుండ పెట్టరాదు. అలంకారములు లేకుండా కాళ్ళకు పసుపు,నుదుట కుంకుమ లేకుండా పెళ్ళిచూపులకు కూర్చుండ బెట్టరాదు. సంక్రమణ దినములు,ఆబ్దీక దినములలో పెళ్ళి చూపులు పనికిరాదు.

# సమాజానికి బ్రాహ్మణులు చేసిన సేవ

## బ్రాహ్మణులు ఏమిచేశారో గమనిద్దాం!

పాణిని సంస్కృత వ్యాకరణం వ్రాశాడు. ఆయన వ్రాసిన పద్ధతిలో కొన్నిబాషలకు వ్యాకరణం వ్రాసారని తెలుస్తుంది.
కణాధ మహర్షి వైశేషిక తర్క శాస్త్రం రచించాడు.దానిలో ప్రపంచం పరమాణువులతో నిర్మింపబడిందని తెలిపాడు.
గౌతముడు వ్యవసాయం చేసి కరువుతో బాధపడేవారికి అన్నం పెట్టాడు.ఆయన కార్యకారణ భాగాన్ని,పదార్ధ లక్షణాలను తెలిపే న్యాయశాస్త్రం రచించాడు.పతంజలి యోగ సూత్రాలు వ్రాసి ఆరోగ్యం పొందడానికి దారి చూపాడు.
చరకుడు ఆయుర్వేదం ద్వారా ప్రజల ఆరోగ్య రక్షణకు బాట ఏర్పరచాడు.
సుశ్రూతుడు శస్త్ర చికిత్స ద్వారా ఆరోగ్య రక్షణకు ప్రయత్నించాడు.
ధన్వంతరీ ఆయుర్వేద మూల పురుషుడు.
అగ్నివేశుడు వైద్య గ్రంథకర్త.
అష్టాంగ హృదయకర్త వాగ్భటుడు.
అత్రి,భరద్వాజుడు,ఆత్రేయుడు,గౌతముడు మొదలైనవారు ఆయుర్వేద ప్రవర్తకులు.
ఆంగ్లేయ వైద్యం భారతదేశంలో ప్రవేశించడానికి పూర్వం ఈ ఆయుర్వేదమే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడింది.
అత్రి ముని అందరూ సుఖంగా ఉండాలి, అందరూ ఆరోగ్యంతో వుండాలి,అందరూ సుఖం పొందాలి. ఒక్కరు కూడా దు:ఖ: పొందకూడదని బోధించారు.దానికనుగుణంగా ఆయన భార్య అనసూయ కరువు కాలంలో పంట పండించి అన్నదానం చేసింది.
వ్యాస్కుడు పదాల ఉత్పత్తిని తెలిపే నిరుక్తం రచించాడు.
ఆర్యభటుడు ఖగోళానికి చెందిన అనేక విషయాలను తెలిపాడు.భూమి తిరుగుతుందని చెప్పిన శాస్త్ర వేత్త ఆయన.
లీలావతి గణిత శాస్త్రాన్ని రచించారు. చాణుక్యుడు అర్ధశాస్త్రం రచించాడు.జ్ఞానంతో మౌర్య చంద్రగుప్తుడు ప్రభువుగా చేశాడు.
మహామంత్రి తిమ్మరసు విజయనగర సామ్రాజ్యానికి చేసిన సేవలు ప్రసిద్దాలు.
ఇక లోకానికి ఆనందాన్ని కలిగించే కావ్యాలు,నాటకాలు,కృతులు రచించిన మహానుభావులు సంస్కృతంలోనూ దేశభాషలలోనూ వందల సంఖ్యలో వున్నారు.
ధ్వనిమార్గాన్ని కనుగొన్న ఆనందవర్ధనుడు,ఔచిత్య విచార చర్చ చేసిన క్షేమేంద్రుడు.
అభిజ్ఞాన శాకుంతలం వ్రాసిన కాళిదాసు.నాట్యశాస్త్రాన్ని రచించిన భరతుడు. నీతి శాస్త్రం రచించిన శుక్రుడు.కామ శాస్త్రం రచించిన వాత్స్యాయనుడు.
పంచతంత్ర ద్వారా నీతి బోధలు చేసిన విష్ణుశర్మ వారందరూ బ్రాహ్మణులే. కృషి పద్దతిని రచించిన వాడు పరాశరుడు.
సుధన్వోపాధ్యాయుడు ధనుర్వేద గురువులలో ఒకడు.కృష్ణమాచార్యుడు ధనుర్విద్యా విలాసమునకు రచయిత.
సంగీత రత్నాకరాన్ని రచించిన వాడు శార్ధరదేవుడు.వృద్ధ భట్టు స్వర నిర్ణయం రచించాడు. శిల్పశాస్త్రం గర్గపరాశరుల వలన విశ్వకర్మకు లభించింది. నీలకంఠ భట్టు ,విశ్వనాధ దేవుడు,నరహరి భట్టు,విశ్వనాధ దివ్వేది శిల్పశాస్త్ర గ్రంథాలు వ్రాశాడు.
మానసార ముని రచించినది మానసారం.ఇది గృహనిర్మాణ విషయాలనేకం తెల్పింది. ఇక తెలుగులో నన్నయ్య భట్టు మొదలైన కవుల గురించి తెలిపితే అదో గ్రంథమవుతుంది. ఇవన్నీ సమాజానికి మేలు కలిగించేవి కావా? రూపాయి చేతితో తాకకుండా సాధన చేసే ఏ మతం ద్వారానైనా పరతత్వాన్ని పొందుతారని నిరూపించి విశ్వమత ప్రవక్త వివేకానందుని తయారు చేసిన రామకృష్ణ పరమహంస. అమెరికాలో యోగమార్గం ప్రచారం చేసిన పరమహంస యోగానంద భారతదేశంలో యోగ గంగను ప్రవహింపచేసిన రామ్‌లాల్ ప్రభూజీ బ్రాహ్మణులే. గడిచిన శతాబ్దాలలో సంఘసంస్కర్త మహారచయిత కవి కందుకూరి వీరేశలింగం పంతులు తన సర్వస్వం దేశంకోసం సమర్పించిన టంగుటూరి ప్రకాశం పంతులు,వావిలాల గోపాల కృష్ణయ్య,
శాస్త్ర విజ్ఞాన ప్రచారకులు కొమర్రాజ్ లక్ష్మణరావు పంతులు,ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య,గొప్ప ఇంజీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ఆయుర్వేద వైద్యులు బహుగ్రంథ కర్త పండిత గోపాలాచార్యులు ఇలా ఎందరిపేర్లనో చెప్పవచ్చు. ప్రతిరంగంలో వారి కృషి తరువాతి వారికి మార్గదర్శకంగా ఉండేలా చేసిన వారేందరో.ఆధునికులలో .. గేయ కవులలో గురజాడ,శ్రీశ్రీ,ఆరుద్ర సాంప్రదాయ కవులలో కవిసామ్రాట్ విశ్వనాధసత్యనారాయణ. సరస్వతీ పుత్ర పుట్టపర్తీ నారాయణ చార్యులు,ఇలా ఎందరినో పేర్కొనవచ్చు.

మిగతా ప్రక్కపేజీలో . . .

26వ పేజీ తరువాయి. . .

భారతదేశంలో ఏ పార్టీకి మెజారిటీ రాని పరిస్థితుల్లో ప్రతిపక్షాల మద్దతు కూడగట్టి ఐదు సంవత్సరాలు పాటు ఎన్నికలు రాకుండా నెట్టుకువచ్చిన పి.వి.నరసింహారావు ఇలా ప్రతిరంగంలోనూ సమాజానికి మేలు చేసిన ఎందరినో చెప్పవచ్చు.

పత్రికా రంగంలో ముట్నూరి కృష్ణారావు,నీలంరాజు వెంకట శేషయ్య,భావరాజు నరసింహరావు మొదలైనవారు అంకిత భావంతో పనిచేసినవారే.

మచిలీపట్నంలో ముట్నూరి కృష్ణారావు,డాక్టర్ పట్టాభి సీతారామయ్య,కోపల్లె హనుమంతరావు ఆంధ్రజాతీయ విద్యాపరిషత్ నెలకొల్పి ఒకప్రక్క స్వాతంత్రోద్యమ కృషి కొనసాగిస్తూ,జాతీయ విద్యావ్యాప్తికి కృషిచేశారు.ఆ ఊరిలో రాంజీ పంతులు హరిజనులలో విద్యావ్యాప్తికి అంకితమయ్యారు. ఆయన స్థాపించిన పాఠశాల ఇప్పటికీ నడుస్తున్నది.

ఇంతెందుకు లోకమాన్య బాల గంగాధర్ తిలక్,మోతీలాల్ నెహ్రూ,జవహర్‌లాల్ నెహ్రూ,మహాత్మాగాంధి ఆశయాలకు అంకితమైన భూ దానోద్యమం నిర్వహించిన తపశ్వి వినోబావే.ఆ కాలంలోనే బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నెలకొల్పిన మదనమోహన మాలవ్య కూడా బ్రాహ్మణులే కదా! వీరందరూ సమాజానికి చేసిన సేవ చాలదంటారా? ఇంతకీ ఆ విమర్శకులు వర్గం సమాజానికి చేసిన అధికమైన మేలు ఏమిటి?

పూర్వం చేసారు కానీ,ఇపుడు ఏమి చేస్తున్నారని ప్రశ్నించవచ్చు. ఇపుడు బ్రాహ్మణులు జీవన పోరాటంలో వున్నారు.కాబట్టి ఎలాగో శ్రమపడి ఏదో దేశానికి వెళ్ళి తన చాకచక్యం,కృషి,పట్టుదలతో జీవిస్తున్నారు.అలా వెళ్ళలేనివారు బ్రతుకు బండి భారంగా ఈడుస్తున్నారు. మేధావి,సంపన్నుడూ ఎలాగూ జీవిస్తాడు. సామాన్యుడి మాటేమిటి?

## రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



నెల్లూరు బాలాజీనగరులోని బ్రాహ్మణ సంఘజీవిత సభ్యులు, ఉపాధ్యాయ వృత్తి చేయుచున్న సంఘు బోట్ల నరసింహ మూర్తికి రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని బాలాజీ నగర్ బ్రాహ్మణ సంఘం వారిని ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు స్వయంపాకులు శ్రీనివాసులు,ఐ.కె.ప్రసాద్,జి.వాసుదేవరావు,కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. సంఘ అధ్యక్షులు శనగవరపు సత్యనారాయణ, కార్యదర్శి మామిళ్లపల్లి కాంతారావు ఉపాధ్యక్షులు వంకా శ్రీహరిప్రసాదరావులు వారిని సన్మానించిన వారిలో ఉన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణి



నెల్లూరు లోని పేద బ్రాహ్మణ విద్యార్థులకు 13మందికి ఉపకారవేతనాలు బాలాజీనగర్ బ్రాహ్మణ సంఘంవారు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శనగవరపు సత్యనారాయణ, కార్యదర్శి యం.యల్.కాంతారావు, కార్పోరేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. డా॥మాధవ్ దేశాయ్ సంస్థ విద్యార్థినిధికి రూ.15వేల విరాళహు ప్రకటించగా, కనుపర్తి బాల సుబ్రహ్మణ్యం రూ.5వేల విరాళం అందజేశారు.వంకా శ్రీహరి ప్రాదరావు వందనసమర్పణ చేశారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

నెల్లూరు బ్రాహ్మణ సంఘ ప్రముఖులు మరియు ఇటీవల నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన దేశబొట్ల ఫణిరత్నంకు ఇటీవల స్థానిక బ్రాహ్మణ సంఘం వారు ఘనంగా సన్మానించారు. (వంకా)


**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా**

**గర్వపడండి!**

**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను**

**వినియోగించుకొని**

**తలెత్తుకు జీవించండి!**


**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**


## భార్యల పొగడ్తల దినోత్సవం

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఒక రెస్టారెంటు సెప్టెంబర్ 18వతేదీన భార్యల పొగడ్తల దినోత్సవాన్ని నిర్వహించారు.భార్యలను పొగడడం కేవలం ఇంటికి,బెడ్‌రూంలకు పరిమితమవుతున్నారు. "మీ ఆవిడను పొగడండి!,డిస్కౌంట్ పొందండి!!"అంటూ నినాదం చేశారు. ఎల్లారెడ్డిగూడ నాగార్జుననగర్ కాలనీకి చెందిన తాళింపు రెస్టారెంటు ప్రకటించింది.భార్యను పొగుడుతూ కవిత రాసి బహిరంగంగా చదివితే ఆరోజు అయ్యే బిల్లులో భారీ డిస్కౌంట్ ఇచ్చారు.

వ్యక్తిత్వ వికాసం

# భగవద్గీత అంటే ఏమిటి?






**జీ**వితమంతా అయిపోయిన తర్వాత చదువుకోవలసిన పుస్తకమా? రిటైర్‌మెంటు రోజు సహోద్యోగులు ఇచ్చే బహుమతా? ఎవరైనా మరణించినపుడు ప్లే చేసే సి.డీనా? అది కేవలం హిందువులదా? పనీ పాట వదిలేసి సన్యసించమని చెబుతుందా అది. కాదు.. ఇవన్నీ అపోహలు.

ఒక్కముక్కలో చెప్పాలంటే– భగవద్గీత **"డైనమిక్ ప్రిస్క్రిప్షన్ ఫర్ లైఫ్"** సంతృప్తి సంతోషాల నిండిన జీవితం గడపాలంటే చేస్తున్న పనిలో విజయం సాధించాలంటే భగవద్గీతను అర్థం చేసుకోవాలి.భగవద్గీత హిందువులది. కనుక నేను దాన్ని చదువను నాకు దాని అవసరం లేదని చెప్పేవారు ఎలాంటివారంటే.. భూమ్యాకర్షణ సిద్దాంతం బ్యూటన్ కనిపెట్టాడు. అది బ్రిటీషు వారిది మనం దాని జోలికి పోవద్దు అనే వారికి సమానం.గీత భారతీయులందరిది. సంతోషంగా వుండాలని ఏవేవో చేస్తుంటాం. వాస్తవానికి కోరికలను అధికమించినపుడు మీరు సంతోషంగా వుంటారు. **ఉదాహరణకు–** ప్రమోషన్ కావాలి కావాలి అనుకొని నిరంతరం దాన్ని గురించే ఆలోచించే వ్యక్తికి చింత తప్ప ఏమీ మిగలదు. అదే తన పని తాను నిజాయితీగా సమర్ధవంతంగా చేసుకపోయే వ్యక్తికి ఆలోచించనవసరం లేకుండా ప్రమోషన్ లభిస్తుంది. **గీత చెప్పేది అదే. నీ పని నీవు చేయి. ఫలితం గురించి ఆలోచించకు అని.** సన్యాసం అనేది కాషాయ దుస్తులతో రాదు. అదొక మానసిక స్థితి. వందమంది మధ్యన ఉన్నా, వంద పనులున్నా కూడా తామరాకుమీద నీటి బొట్టు మాదిరిగా వుండడమే సన్యాసం అంటే.ఇంద్రియాలను అదుపులో పెట్టుకోవాలంటే దాని అర్థం అన్నిటినీ వదిలేసి మిమ్మల్ని మీరు ఇబ్బంది పెట్టుకోవడం కాదు. ప్రపంచం అందిస్తున్న అన్నిటినీ ఇంద్రియాల సహాయంతో తెలివిగా వాడుకోమని. అలావాడుకుంటే ప్రశాంతత ద్వారా విజయం లభిస్తాయి.ఒక క్రీడాకారుడు ఉన్నాడనుకోండి. అతని సామర్థ్యం ఫిట్‌నెస్ అన్నీ ఒకేలా ఉన్నప్పటికీ ఒకరోజు విజయం సాధిస్తాడు. మరుసటి రోజు చిత్తుగా ఓడిపోతాడు. ఆ మర్నాడు మామూలైన ఆటతీరును ప్రదర్శిస్తారు. ఎందుకలా? ఆదే మైండ్ చేసే మ్యాజిక్. మైండ్ ప్రశాంతంగా,ఉత్సాహంగా ఉంటే దేన్నైయినా సాధించవచ్చు. ప్రశాంతతను సాధించమెలాగో భగవద్గీత చెపుతుంది. కేవలం మీకోసమే అనుకొని మీరు చేసే పనులలో రాణించలేకపోవచ్చు. నేను అన్నదాన్ని అధికమిస్తే నీకు కొత్తశక్తి వస్తుంది. **ఉదాహరణకు**–కేవలం నా ఆనందం కోసమే ఆడుతున్నాను అనే క్రీడాకారుడి భవిష్యత్తు అక్కడితో ఆగిపోతుంది.అదే దేశంల కోసం ఆడాలని అనుకుంటే వెంటనే అతడిలో కొత్త ఉత్సాహం వస్తుంది. ఏకాగ్రతతో ఆడతారు. అతడ్ని విజయం వరిస్తుంది. నాకోసం కాదు అని అనుకొని చూడండి. ఏ పనిలోనైనా నీకు బాధ్యత పెరుగుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది.భగవద్గీత చెప్పేది అదే.

## అసలు భగవద్గీత ఏమి చెబుతుంది?

ధర్మాధర్మాల గురించి చెబుతుంది. నాగరికత అంటే కోర్కెలను తీర్చుకోవడమే కాదు. అదుపులోకి పెట్టుకోవడమేనని చెబుతుంది.ఆనందంగా జీవించడం ఎలాగో చెబుతుంది. సుఖం,శాంతి, త్యాగం, యోగం అంటే ఏమిటో చెబుతుంది. ఏది శాశ్వతమో, ఏది అశాశ్వతమో చెబుతుంది. పాప పుణ్యాల వివరణ ఇస్తుంది. ఆత్మ తత్వ నిరూపణ ఇస్తుంది. స్వకళ్యాణం కోసం కాక లోక కళ్యాణం కోసం జీవించమని చెబుతుంది. జ్ఞానం,మోక్షం,బ్రహ్మం,ఆధ్యాత్మం ఏమిటో చెబుతుంది. ఎవడు పండితుడో,ఎవడు స్థితప్రజ్ఞుడో చెబుతుంది. ప్రతిఫలాపేక్ష లేకుండా కర్మ చేయడంలో ఉండే ఆనందం ఏమిటో చెబుతుంది. మంచి పనులు చేసేవారికి అభించే శాశ్వత కీర్తి ఎంతో చెబుతుంది. పరమాత్ముడికి ఎవరు ఇష్టుడో చెబుతుంది. ఆయన్ను చేరే మార్గాన్ని చూపిస్తుంది. కర్మ,భక్తి,జ్ఞాన మార్గాల ద్వారా వేలు పట్టుకుని నడిపించి మనిషిని దైవాన్ని చేస్తుంది. నీలానే ఇతర ప్రాణకోటిని ప్రేమించమని చెబుతుంది. అనారోగ్యపరమైనా భావోధ్వేగాలను నియంత్రిస్తుంది. అందుకే భగవద్గీత సర్వమానవాళి కోసం అని అర్థం చేసుకొనేవారు ధన్యులు. వేరే మత గ్రంధంలా అన్య సాంప్రదాయాలను ఆచరించేవారిని చంపమని భగవద్గీత చెప్పదు. నిన్ను,నన్ను మనందరి గురించి మాట్లాడుతుంది. మానవుడు ఎలా అభ్యున్నతి సాధించాలో చెబుతుంది.

**గీత చదువ్వుకో– రాత మార్చుకో.**

**భ్రాంతిలో జీవించే వ్యక్తి అజ్ఞాని.భ్రాంతి లేని వ్యక్తి జ్ఞాని.**

# విద్యా,ఉద్యోగ సమాచారం

## కేంద్రప్రభుత్వనోటిఫికేషన్లు

ఐబిబియస్ ఆర్.ఆర్.బి నోటిఫికేషన్
వివిధ రీజనల్ రూరల్ బ్యాంక్‌లో 16,500 పోస్టుర్లకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 10-10-2016 ముగింపుతేది.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసర్ పోస్టులు:
61 క్రెడిట్ ఆఫీసర్,రిస్క్ మేనేజర్ పోస్టులు.దరఖాస్తు చివరితేది అయిపోయింది. 30-9-2016.
నవోదయ విదాత్యలయ సమితిలో 2072పోస్టుల నోటిఫికేషన్ వెలువడింది.దరఖాస్తుకు చివరి తేది: 9-10-2016
యు.పియస్.పి.
23-10-2016- యుపీ ఎస్సీ- సి.డి.సి పరీక్ష
12-11-2016 యు.పి.యస్సీ-ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ మెయిన్ ఎగ్జామ్
12-11-2016 యూపీయస్సీ -ఐ.ఎస్.ఎస్ (మెయిన్ ఎగ్జామ్)
3-12-2016 యూ.పి.యస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్-2016. మెయిన్ ఎగ్జామ్.
8-1-2017 యూపీయస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిమిలినరీ ఎగ్జామ్.

### ఆంధ్రప్రదేశ్‌లో...

ఆంధ్రప్రేద్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సబ్ ఇన్‌స్పెక్టర్స్ నోటిఫికేషన్ విడుదల చేసింది.
ఖాళీల సంఖ్య: 707 పోస్టులు.
దరఖాస్తు చివరి తేది: 24-10-2016ప్రాథమిక పరీక్ష: 27-11-2016.దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా పంపుకోవాలి.
ప్రాథమిక పరీక్ష: మొత్తం 200మార్కులు.అందులో రెండు పేపర్లు వుంటాయి.ఒక్కోపేపర్‌కు 100మార్కుల చొప్పున రెండు పేపర్లకు 200మార్కులు.అన్నీ ఆబ్జెక్టివ్ పద్ధతిలో వుంటాయి.
ఈ పరీక్షలో అర్హత మార్కులు సాధిస్తే రాత పరీక్ష నిర్వహిస్తారు. దేహదారుఢ్య పరీక్ష,తుది రాత పరీక్ష లో అభ్యర్ధుల చూపిన ప్రతిభను బట్టి ఎంపిక జరుగుతుంది.
ఓ.సిలకు కనీసం: 40శాతం మార్కులు ప్రాథమిక పరీక్షలో రావాలి.
పంచాయితీ సెక్రటరీలకు త్వరలో నోటిఫికేషన్ విడుదల కావచ్చు.

### తెలంగాణాలో...


త్వరలో పంచాయితీ సెక్రటరీలు,జె.యల్.డి.యల్,డైట్ లెక్చరర్స్, డియస్సీ, గురుకుల పాఠశాల టీచర్లకు నోటిఫికేషన్ విడుదల కావచ్చు.


యస్.యస్.సి
11-12-2016 జూనియర్ ఇంజనీర్ (సివిల్,ఎలక్ట్రికల్, మెకానికల్ ఎగ్జామ్).
22-1-2017 ఎస్.ఎస్.సి మల్టీ టాస్కింగ్(నాన్ టెక్నికల్) సాఫ్ట ఎగ్జామ్-2016.
4-3-2017 కానిస్టేబుల్స్(ఎగ్జిక్యూటివ్) మేల్ అండ్ ఫిమేల్ పరీక్ష.
ఏ.పి.ఎగ్జామ్ టైమ్‌టేబుల్
6-11-2016 ఏ.పి.పోలీస్ కానిస్టేబుల్,వార్డన్(ప్రిలిమ్స్)
3నుంచి 5-11-2016 ఏ.పి.పి.యస్సీ -ఏ.ఈ.ఈ.
27-11-2016 ఏ.పి.పోలీస్ యస్.ఐ.జైలర్,అసిస్టెంట్ మాట్రాన్ (ప్రిలిమ్స్)
తెలంగాణాలో. . .
నవంబర్ 12,13తేదీలలో గ్రూప్-2 (సప్లిమెంటరీ నోటిఫికేషన్)

### ఆంధ్రప్రదేశ్‌లోప్రైవేట్ ఉద్యోగాలు

కర్నూలు నగర బ్రాహ్మణ యువతీయువకులకు ఉద్యోగవకాశాలు:-
హాస్టల్‌వార్డన్:-జీతం రూ. 11,500/-వయసు: 35సం॥ ఎత్తు: 5.5",
డేటాఎంట్రీ కొరకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను
ఆఫీస్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను.
క్యాంటిన్ యందు పనిచేయుటకు సూపర్‌వేజర్ కావలెను.
వంట చేయుటకు ఆసక్తిగా ఉన్న యువకులు కావలెను.
నెలకు రూ.10,000/-
పైన పేర్కొన్న ఉద్యోగ అవకాశాల కొరకు ఆసక్తికలవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు-
సెల్: 9441358888,9618089999.

# నిత్యసాధన





శరీరానికి,మనసుకు అనుకూలమైన స్థితినే సుఖమంటారు. అది శాశ్వతంగా వుండేది కాదు. ఒక్కోసారి మనసును,శరీరాన్ని కలవరపరిచే అనుభవం ఎదురు కావచ్చు. అదే దు:ఖం. అదీ శాశ్వతంగా వుండదు. పరమ యోగులు సుఖదు:ఖాలను వేరు వేరుగా గుర్తించరు. వాటిని తటస్తంగా స్వీకరిస్తారు. దాన్ని ముక్త స్థితి అంటారు. సాధన పరమ గమ్యమే ముక్తి.జీవించి ఉండగానే ముక్త స్థితిని కైవసం చేసుకొనే ధీరోదాత్తుల్ని ముక్త జీవులుగా పరిగణిస్తారు. మనసు కోరికల పుట్ట. అది కోరని వస్తువు ఉండదు. నైజాన్ని బట్టి మనిషి కోరికలు వైరుధ్యంగా ఉంటాయి. తర,తమ బేధాలు అనుసరించి కోరికలు వాటివల్ల సుఖాలు లభ్యమవుతాయి. పరమ యోగీశ్వరుడైన రామకృష్ణ పరమహంసను ఒకమారు ఏక కాలంలో మూడు కోరికలు ఆవగించాయట. జరీ అంచులున్న వస్త్రాన్ని ధరించి,చక్కని ఉంగరం వ్రేలికి పెట్టుకొని,హుక్కా గొట్టం పీల్చాలనేదే ఆ మూడు కోరికలు. అది కలిగిన వెంటనే ఆయన అలంకారాలను సమకూర్చుకున్నాడు. ఆ తర్వాత ఓ మనసా! నీ కోరికలు తీరాయి కదా! అంటూ ఒక్కొక్కటీ త్యజించి దూరంగా పారవేశారు. అనంతరం తన మనసు ఎటువంటి గొంతెమ్మ కోరికలు కోరలేదని ఆయన వెల్లడించడం విశేషం. త్యాగ గుణాన్ని అలవర్చుకునే ప్రయత్నంలో ఆయన ఆ రకమైన సాధన చేశారని చెబుతారు.

ఆనందానికైనా,విషాదానికైనా కారణం మనసే. ఒక విషయాన్ని మనసు తప్పించుకున్నప్పుడు అనేకం కలుగుతాయి. గమనింపు లేనపుడు ఏది ఎదురుగావున్నా మనకు తెలియక పోవచ్చు. మహాసముద్రపు లోతుల్లో విలువైన పగడాలు,రత్నాలు వుంటాయి. మనసు ఓ అగాధమైన జల నిధికి సంకేతం. తరచి చూసే కొద్దీ అపూర్వ కైవల్య సంపద నిక్షిప్తమై ఉంటుంది. దాన్నే సిద్ధులు స్వంతం చేసుకుంటుంటారు. జపం,ధ్యానం,,తీర్థ క్షేత్ర దర్శనం ఇలాంటి సాధనలు చేసేవారే సాధకులు. ఇందులో పరిణితి చెందిన వారే సిద్ధులు అని పురాణాలు చెబుతున్నాయి.

తాత్మి రాజస తామస భావాలు అంతరించి సుఖం అనుభవంలోకి రావడం పరిపాటి. సాత్వికుడికి సాత్వికాహారం,సాత్విక కర్మలు,సాత్విక చింతనతో సుఖం అనుభవంలోకి వస్తుంది. అలాగే రాజస,తామస భావాల ప్రకారం ఎవరికవారికి అనుభూతి కలుగుతుంది. త్రిగుణాలకు అతీతుడైన దైవం భక్తునికి భగవదారాధనలో వైభవ శ్రవణంలో ప్రచారంలో సదా పరమాత్మ నామాన్ని చింతన చేయడంలో సుఖానుబూతి ఏర్పడుతుంది.తామస,రాజస భావాలతో ఉన్నవారికి నిరంతరం తత్వగుణ శోభితమైన దైవాను భూతుల్ని సుఖంగా స్వీకరించగల సన్నద్దత ఉండదు. మంచి పని ఆచరించడంలో త్యాగగుణం అంతర్లీనంగా వుంటుంది. నిధికంటే రాముని సన్నిధే సుఖమని త్యాగరాజు భావించడం ఆ కోవకు చెందినదే.భౌతిక వస్తువులు ఆ అవసరాలు తీర్చడానికి ఉద్దేశించినవి. అవి ఆధ్యాత్మిక అవసరాల సైతం తీరుస్తున్నప్పుడు పుట్టుకవచ్చే ఆనందమే సుఖభావనకు పరాకాష్ట. ఎటువంటి కష్టమైనా ఎదుర్కొని లక్ష్యం దిశగా పురోగమించే జీవుడికి ఆ సాధనలోని ప్రతిమెట్టూ పరమసుఖ శోపానమే. భగవంతుడి పట్ల నమ్మకంతో జీవయాత్ర సాగించే భక్తుడికి అంతా సుఖమే. భగవంతుడి లీలా వైభవాన్ని భక్తులకు చేరవేసే కార్యక్రమంలో అతడు అందరికీ ఆనందప్రాప్తి కలిగిస్తాడు. భగవత్ అనుభవమనే ఆనందాన్ని సుఖంగా భావించి,ఒకటొకటిగా సాధన మెట్లు ఎక్కే ముముక్షువుల చరితలే ధన్యమవుతాయి. ఏదేవతలను పూజిస్తే ఎలాంటి సమస్యలు తొలగిపోతాయంటే–

1.వ్యాధులు,అనారోగ్య సమస్యలే దరి చేరకుండా ఉండాలంటే– శ్రీధన్వంతరీ దక్షిణామూర్తిని పూజించాలి.

2.గృహము,భూమిని కొనాలంటే సుబ్రహ్మణ్యస్వామి,అంగారకుడ్ని పూజించాలి.

3.ఆయురారోగ్యాల కోసం రుద్రుడిని పూజించాలి.

4.మానసిక బలం,శరీరధృడత్వం కోసం శ్రీరాజరాజేశ్వర,శ్రీ ఆంజేయ స్వామిని ప్రార్థించాలి.

5.విద్యారంగంలో రాణించాలంటే శ్రీసరస్వతీ దేవిని కొలవాలి.

6.వివాహ అడ్డంకులు తొలగిపోవాలంటే శ్రీకామాక్షీ దేవిని,దుర్గాదేవిని పూజించాలి.

7.మాంగల్యదోషాలు తొలగిపోవాలంటే దీర్ఘసుమంగళీ ప్రాప్తి కోసం మంగళ గౌరీ దేవిని పూజించాలి.

8.సంతాన ప్రాప్తి కోసం సంతాన కృష్ణ,సంతాన లక్ష్మిని పూజించాలి.

9.వ్యాపారంలో లాభం కోసం తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామిని పూజిస్తే శుభం.

10.కొత్త వ్యాపారం ప్రారంభించాలంటే శ్రీగజలక్ష్మిని పూజించాలి.

11.వ్యవసాయంలో వృద్ధి చెందాలంటే శ్రీధాన్యలక్ష్మిని పూజించాలి.

12.దారిద్ర్యం తొలగిపోవాలంటే శ్రీఅన్నపూర్ణా దేవిని పూజించాలి.

13.కోర్టు వ్యవహారాలలో విజయం కోసం వినాయక స్వామిని.

14.శని దోషాల నివృత్తికోసం శ్రీ అయ్యప్ప స్వామిని. శ్రీ ఆంజనేయస్వామిని కొలవాలి.

15.శత్రుబాధలు తొలగిపోవాలంటే తిరుచందూర్ కుమారస్వామిని పూజించాలి.

మంత్రశక్తులు,దుష్టశక్తునుంచి విముక్తికోసం గ్రామదేవతలను,శ్రీనరసింహస్వామిని పూజించాలి. తరగని సంపద, జ్ఞానం, శక్తి పొందాలంటే శివస్తుతి తప్పని సరి అని జ్యోతిష నిపుణులు సూచిస్తున్నారు.

**సత్యాన్వేషణ కోసం నిరంతరం శ్రమించే కంటే నీ భావాలను స్వేచ్ఛగా ప్రకటించు.**

# చండీ హోమ విశిష్టత





మాత చాలా ప్రచండ శక్తి. ఒక్క భూగ్రహమే కాకుండా విశ్వాంతరాళాలని అంటిపెట్టుకునే ఉంటుంది సృష్టి జరగడానికి. అది వృద్ధి చెందడానికి, తిరిగి లయం కావడానికి అవసరమైన శక్తి అంతా ఆమెలోనే ఉంది. ఆమె ఆదిశక్తి, పరాశక్తి, జ్ఞాన శక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, కుండలినీ శక్తి. అందుకే ఆమెకు అంత ప్రాధాన్యం. లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటి. లోక కళ్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోంది. ఆదితత్వాన్ని నేత్రమూర్తిగా భావించి చేసే ప్రకృతి ఉపాసన శ్రీవిద్య అది. లలితా పారాయణం, చండీ పారాయణం అని రెండు రకాలు బ్రహ్మాండ పురాణం. దేవీ భాగవతం లలితాదేవి మహిమలను చెబితే మార్కెండేయ పురాణం, చండీ మహత్యాన్ని వివరిస్తుంది. చండీ లేదా దుర్గాదేవి విజయాలను వివరించడంతోపాటు బ్రహ్మాది దేవతలు ఆమె వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ లేదా దుర్గా సప్తశతి.

## చండీ హోమంలో ఉన్న మంత్రాలు మరియు అధ్యాయాలు:-

చండీ సప్తశతిలో 700 మంత్రాలు ఉంటాయని ప్రతీతి. అయితే ఇందులో ఉన్న మంత్రాలు 578 మాత్రమే. ఉవాచ మంత్రాలు అర్థశ్లోక, త్రిపాద శ్లోక మంత్రాలతో కలిపి మొత్తం 700 మంత్రాలయ్యాయి. బ్రాహ్మీ, నందజా, రక్తదంతికా, శాకంబరీ, దుర్గా, భీమా, భ్రామరీ అనే ఏడుగురు దేవతా మూర్తులకు సప్తసతులు అని పేరు. వాకి మహత్మ్య వర్ణనతో కూడిన మంత్రాలు కాబట్టి దీనికి చండీ సప్తసతి అనే పేరు వచ్చింది. ఇది శాస్త్రీయ హోమం కనుక నిష్ఠగా చేయాల్సి ఉంటుంది. దుర్గ లేదా చండీ సప్తసతి మూడు చరిత్రలుగా ఉంటుంది. తొలి భాగంలో ఒకే అధ్యాయం ఉంటుంది. రెండో భాగంలో మూడు అధ్యాయాలు, మూడో భాగంలో తొమ్మిది అధ్యాయాలు ఉన్నాయి. వీటిలో మధుకైలభ వర్ణన. మహిషాసుర సంహారం, శుంభనీ శుంభుల వధతో బ్రహ్మాది దేవతలు చేసిన పవిత్ర దేవీ స్తోత్రాలు ఉంటాయి. సప్తశతి మూడు పద్ధతుల్లో ఆచరిస్తారు. పూజా, పారాయణ, హోమం ఈ మూడు పద్ధతుల్లో జగన్మాతను ప్రశన్నం చేసుకుంటారు. పారాయణలో దశాంశ హోమం, దశాంశ తర్పణం ఇస్తారు. చండీ హోమానికి సంబంధించి నవ చండీయాగం, శత చండీ యాగం, సహస్ర చండీ యాగం, అయూత (పదివేలు) చండీయాగం, నియూత(లక్ష) చండీయాగం, త్రయుత(పది లక్షలు) చండీయాగం చండీ పారాయణం వలన సమాజానికి జరిగేమేలు. ఎక్కడ చండీ ఆరాధనలు జరుగుతాయో అక్కడ దుర్భిక్షం ఉండదు. అక్కడ దు:ఖం అనేది రాదు. ఆ ప్రాంతంలో అకాల మరణాలు ఉండవు. లోక కళ్యాణం, సర్వజనుల హితం కోసం పరబ్రహ్మ స్వరూపిణి అయిన చండికా పరమేశ్వరులను పూజించాలని సూత సంహిత ఉద్ఘాటిస్తుంది. **కలియుగంలో చండీ పారాయణకు మించిన శక్తివంతమైన ఫలసాధనం మరొకటి లేదని శాస్త్ర వచనం. ఇహ పర సాధనలకు చండీ హోమం ఉత్తమం.** ఏడువందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హోమం నిర్వహించమే చండీహోమం. దేశోపద్రవాలు శాంతించడానికి గ్రహాల అనుకూలతకు భయభీతులు పోవడానికి, శత్రుసంహారానికి, శత్రువులపై విజయం సాధించడానికి తదితర కారణాలతో చండీ యాగం చేస్తారు. వీటిలో నవచండీయాగం చేస్తే-వాజపేయం చేసినంత ఫలం వస్తుందట, ఏకాదశ చండీ చేస్తే- రాజు వశమౌతాడని, ద్వాదశ చండీ చేస్తే- శత్రునాశనం అని, మనుచండీ(చతుర్దశ చండి)తో శత్రువు వశమౌతాడని మార్కెండేయ పురాణం చెప్పినట్లు శాంతి కమలాకరంలో ఉంది. ఇక శత చండీ చేస్తే కష్టాలు, వైద్యానికి లొంగని అనారోగ్యం, ధన నష్టం తదితరాలు తొలగుతాయి. సహస్రచండీతో లక్ష్మీదేవి వరిస్తుంది. కోర్కెలు నెరవేరుతాయి. లక్ష చండీ చేస్తే -చక్రవర్తి అవుతారని మార్కెండేయ పురాణంలో వుంది. దీనినే నియుత చండీ అంటారు. ప్రయుత చండీ అంటే పదిలక్షల చండీ సప్తసతీ పారాయణాలు. వీటిలో చండీ హోమం, నవ చండీ, శత చండీ యాగాలను తరచుగా సహస్రచండీ యాగాలను అరుదుగా చేస్తుంటారు. అయిత చండీయాగాలను చేయడం చాలా అరుదు.

రెగ్యులర్

చిన్నారుల పేజి

# రఘుమహారాజు-కౌత్సుడు

కాళీదాసకృత రఘువంశంలోని కథ



**పూ**ర్వం శ్రీరామచంద్రుని తాతగారైన రఘువహారాజు ధర్మవర్తనుడై ప్రజలను పాలించు చుండెడివాడు. ఆ మహానుభావుని రాజ్యంలో అనేక గురుకులాలు వుండేవి. ఒక్కొక్క గురుకులంలో వెయ్యి తక్కువ కాకుండా శిష్యులు వుండేవారు. ఆకాలంలో గురుశిష్యుల అనుబంధం చాలా విశేషంగా వుండేది. వరతంతుడు అనే ముని యొక్క గురుకులంలో ఓ శిష్యుని శిక్షణ పూర్తి అయ్యింది. వరతంతుడు **నాయనా! నాకు తెలిసిన విద్యలన్నీ నేర్పాను. నీవు శ్రమించి శ్రద్ధగా విద్యను అభ్యసించావు. ఇక గృహస్థాశ్రమంను స్వీకరించి సమాజ కళ్యాణానికి ఉపకరించు. స్వాధ్యాయం (శాస్త్ర పఠనం మొదలైనవి) ఎప్పటికీ మరువకు అని అన్నాడు.**

శిష్యుడైన కౌత్సుడు వినయపూర్వకంగా ఇలా జవాబిచ్చాడు. అయ్యా! నాకు విద్యాబుద్ధులు నేర్పించి సంస్కారవంతుడ్ని చేశారు. తల్లితండ్రులను మరిపించే ప్రేమాభిమానాలు చూపారు. కృతజ్ఞతా చిహ్నంగా గురు దక్షిణను ఇచ్చే అవకాశాన్ని ప్రసాదించండి. నిరుపేదవు నీవు ఏమి ఇచ్చుకుంటావు నాయనా ఆయన అంటూ ఏమీ వద్దని ఎంతో నచ్చ చెప్పాడు గురువు. ఎంత చెప్పినా వినని కౌత్సునితో విసిగి ఈతని పరిక్షిద్దామని గురువు ఇలా అన్నాడు.నీకు 14 విద్యలు నేర్పాను. ఒక మంచి ఏనుగుపై నిలబడి రివ్వున ఓ రాయి విసిరితే ఎంత ఎత్తు వెళు తుందో అంత ధనరాశులు పద్నాలుగు ఇమ్ము.

గురుదక్షిణ ఇద్దామన్న సంకల్పమే కానీ అవి ఎలా నేరవేర్చాలో తెలియలేదు కౌత్సునికి. రాజు తండ్రి వంటి వాడని తలచి రఘుమహారాజు వద్దకు వచ్చాడు కౌత్సుడు. అంతకుముందు రోజే రఘుమహారాజు విశ్వజిత్ అనే మహాయజ్ఞం చేశాడు. ఆ యజ్ఞయాగాలలో తనకు ఉన్న సర్వస్వం సుమారు 14కోట్ల దీనురాలు దానం చేశాడు. కౌత్సుడు వచ్చేసరికి ధనమంతా దానాలలో ఖర్చు చేసిన రఘుమహారాజు మట్టి పాత్రలలో పుష్పములు పెట్టుకొని దైవపూజ చేస్తున్నాడు. రఘుమహారాజు దానగుణాన్ని చూచి ఆశ్చర్యపోయాడు కౌత్సుకుడి. శాస్త్ర జ్ఞానంచే ప్రకాశిస్తున్న కౌత్సుని చూచి రఘుమహారాజు అతిధికి స్వాగత సత్కారాలు చేశాడు. ఉన్నత ఆశసంపై కౌత్సుని కూర్చుండబెట్టి దానిప్రక్కన చేతులు జోడించి నిల్చుని వచ్చిన కారణమేమని అడిగాడు రఘుమహారాజు. రాజా అది కష్టంలే అంటూ వెళ్ళిపోతున్న కౌత్సుని పిలిచి రాజు ఒట్టిచేతులతో వెనుదిరిగిపోవటమా! సంశయింపక అడుగు నాయనా! అని అన్నాడు. వచ్చిన పని చెప్పి తలదించుకుని నిలుచున్నాడు కౌత్సుడు. రేపొద్దునరా! కోరిన ధనమిస్తాఅని చెప్పి పంపాడు రఘుమహారాజు.

పురత:(అందరికంటే ముందుగా) హితం చేసేవాడు పురోహితుడని యెరిగిన రఘుమహారాజు తన గురువైన వశిష్ట మహర్షివద్దకు వెళ్ళి సమస్యను వివరించారు. మహాజ్ఞాని అయిన వశిష్టుడు మీరు సంపాదించి ఇచ్చుటకు వ్యవధి లేదు. ఇంద్రునిపై దండెత్తు అని హితం చెప్పాడు. విజయభేరీలు మ్రోగాయి. ఆభీకర భేరీ నినాదాలు వజ్రి చెవులకు వినిపించాయి. రఘుమహారాజు రాజ్యం నుంచి వస్తున్నాయని తెలుసుకొని దేవేంద్రుడు ఎంతో ధర్మాత్ముడు.రఘుమహారాజు ఆయన కోశగారాలన్నీ ధనంతో నింపమని ఆజ్ఞాపించాడు. రాజబంట్లు కోశాగారాలన్నీ నిండివున్నాయని రఘుమహారాజుతో విన్నవించాడు.దండయాత్రకు స్వస్తి చెప్పి కౌత్సుకుడు రాగానే నీ ధనం కోశాగారాల్లో వుంది తీసుకవెళ్ళండి అన్నాడు. తను అడిగిన దానికంటే ఎక్కువ వున్నదని తెలిసిన కౌత్సుడు నాకు కావలసినది 14రాశులే. మిగతా ధనం నాది కాదు అని వెళ్ళిపోయి గురుదక్షిణ చెల్లించుకుంటాడు. మరి ఈ ధనం ఎవరిదని రఘు మహారాజు మిగిలినదంతా దేవేంద్రునికి పంపివేశాడు. అంతటి ధర్మాత్ముడు కాబట్టి పరమాత్మ అతడిని పౌత్రునిగా పుట్టినాడు.

**పిల్లలూ! ఈ కథలోని నీతులను మరొక్కమారు చూద్దాం:-**

**1.** గురుశిష్యుల అన్యోన్యసంబంధం ఈకథలో మనకు తెలిసింది. ప్రతిఫలం ఆశించకుండా సర్వవిద్యలూ నేర్పే గురువులు,గురువుని దైవంగా పూజించి,కృతజ్ఞత తెలియజేయాలను కొనే శిష్యులూ వున్న భారతదేశం భూలోకం స్వర్గం.

**2.** రఘుమహారాజు యొక్క దాన గుణం ఈ కథలో వ్యక్తమైనది.అతడు సంపాదించిందంతా దానం చేశేవాడు. దానం చేయడానికి మళ్ళీ సంపాదించేవాడు.

**3.** కౌత్సుడి యొక్క రఘుమహారాజు యొక్క నిజాయితి శ్లాఘనీయం.ధర్మపరంగా తనకెంత కావాలో అంతే తీసుకొని మిగిలినది ఇంద్రునికి ఇచ్చివేశాడు.

# ఈ ట్రిక్స్ పాటిస్తే కళ్ళద్దాలు వాడాల్సిన అవసరం ఉండదు.

ఆరోగ్య యజ్ఞం





కళ్ళు భగవంతుడు ప్రసాదించిన ఓ వరమనే చెప్పవచ్చు. ఎందుకంటే కళ్ళతో మనం ఈ సృష్టిని చూస్తున్నాం. ఎన్నో విషయాలను తెలుసుకో గలుగుతున్నాం. చెవులతో వినలేని,మాటలతో చెప్పలేని ఎన్నో భావాలను కళ్ళద్వారా తెలుసుకుంటున్నాం. అలాంటి భావాలను నేర్చుకుంటూ వున్నాము. ఈ క్రమంలో అలాంటి కళ్ళను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా రక్షించుకోవాలి. లేదంటే అనేక దృష్టి సంబంధ సమస్యలు వస్తాయి. ఇపుడైతే చాలామంది అనేక కంటి సమస్యలతో సతమతమౌతున్నారు. చిన్న వయసులోనే పెద్ద సైటు కలిగిన అద్దాలను వాడాల్సిన పరిస్థితి వచ్చేసింది. ఈ క్రమంలో అలాంటివారు తమ కంటి సమస్యలను తొలగించుకోవాలన్నా క్రింద ఇచ్చిన కొన్ని టిప్స్ పాంటించండి చాలు. కొద్దిరోజులు లేదా నెలల్లోనే మీ కంటి సమస్యలు పోతాయి. దృష్టి బాగా వస్తుంది.

**1.** 100గ్రాముల బాదం పప్పు, 100గ్రాముల సోంపు, 100గ్రాముల చెక్కెర అన్నింటినీ కలిపి మెత్తగా పౌడర్‌లా చేయాలి. ఈ పొడిని రెండు స్పూన్ల మోతాదులో ఒక గ్లాసు వేడిపాలలో కలిపి ప్రతిరోజూ రాత్రి పూట నిద్రించే ముందు త్రాగాలి. దీంతో దృష్టి సంబంధిత సమస్యలు పోతాయి. కంటి చూపు మెరుగుపడుతుంది.

**2.** 8 నుంచి 10 బాదం పప్పులను తీసుకుని రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. ఉదయం ఆ బాదం పప్పు పొట్టును తీసివేయాలి. అనంతరం వాటిని మెత్తగా పేస్ట్‌లాగా చేసుకోవాలి. ఆపేస్ట్‌ను ఒక టీ స్పూన్ మోతాదులో తీసుకొని వేడి పాలల్లో కలిపి, ఉదయాన్నే తాగాలి. 1,2నెలల పాటు ఇలా తాగితే చూపు బాగా వస్తుంది. కంటి సమస్యలు పోతాయి.

**3.** 6 నుంచి 8 పచ్చి ఉసిరికాయలు తీసుకుని బాగా కడిగి, వాటిలోంచి విత్తనాలను వేరుచేసి ఆ కాయలను చిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఆ ముక్కలు మిక్సీలో వేసి, మిశ్రమంగా చేశాక, దాన్నించి జ్యూస్‌ను తీయాలి. ఈ జ్యూస్‌ను తేనెతో కలిపి నిత్యం ఉదయాన్నే త్రాగాలి. దీనివల్ల కంటి సమస్యలు పోయి దృష్టి బాగా వస్తుంది.

**4.** అరకిలో వాల్‌నట్స్, 300గ్రాముల తేనె, 100గ్రాముల కలబంద గుజ్జు లేదా జ్యూస్ లేదా 4 నిమ్మకాయలను తీసుకోవాలి. నిమ్మకాయలను పిండి వాటినుంచి రసం తీసి దాన్ని మిగిలిన పదార్థాలకు బాగా కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. మిశ్రమాన్ని రోజుకు మూడు సార్లు తీసుకోవాలి. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్‌కు ముందు మిశ్రమాన్ని సేవిస్తుంటే క్రమంగా కంటి చూపు మెరుగవుతుంది.

**ఆరునెలలు గర్భం దాటిన మహిళలు, కిడ్నీలు, గ్యాస్ సమస్యలు వున్నవారు దీనిని తీసుకో కూడదు.**

**5.** విటమిన్ ఏ ఎక్కువగా వుంటే యాపిల్, క్యారట్, పాలకూర వంటి ఆహారాన్ని ఏదో ఒక రూపంలో తీసుకుంటూవుంటే కంటిచూపు మెరుగుపడుతుంది.


**6.** ఉదయం నిద్రలేవగానే చల్లని నీటితో కళ్ళను కడుక్కోవాలి. కళ్ళు బాగా వత్తిడికి గురై మంటలుగా వున్నప్పుడు కూడా చల్లని నీటితో కడుక్కోవచ్చు. లేదంటే రెండు బాగా రుద్ది కళ్ళపై పెట్టుకోవాలి. దీనివల్ల వేడి కళ్ళకు తాకి కంటి నరాలు రిలాక్స్ అవుతాయి.

**7.** ఒక కొవ్వొత్తిని వెలిగించి దాన్నే తదేకంగా చూస్తూ నెమ్మదిగా కళ్ళు మూసుకోవాలి. కళ్ళు నెమ్మదిగా కళ్ళు తెరవాలి. కనీసం 5సార్లు చేయాలి. దీంతో కళ్ళ సమస్యలు పరిష్కారమవుతుంది.

## పూజకు దీపం,అగర్‌బత్తీ,కర్పూరహారతి ఎందుకు వెలిగిస్తారు?


దేవుళ్ళకు పూజ చేసే విషయానికి వస్తే దీపం,అగర్‌బత్తీ వెలిగించడం,కర్పూరంతో హారతి ఇవ్వడం మామూలే. అయితే మన పూర్వీకులు చెప్పిన ఏ ఆచారం వెనుకైనా సైటిఫిక్ కారణాలు ఉంటాయి. హారతి కర్పూరం వెలిగించడం వెనుక ఉన్న శాస్త్ర విజ్ఞానం తెలస్తే ఆశ్చర్యపోతారు.1.కర్పూరం వాసనను స్వర్గానికి చెందినదిగా అభివర్ణిస్తారు.మండిస్తే ఎలాంటి బూడిద రాకుండా పూర్తిగా మండిపోతుంది.కనుక దీన్ని దేవుళ్ళకు పూజలు చేయడంలో వినియోగిస్తారట.2.కర్పూరాన్ని వెలిగించడం వల్ల దాని చుట్టూ ఉన్న వాతావరణంలో పాజిటివ్ ఎనర్జీ వచ్చి,ఈ క్రమంలో ఆ ఎనర్జీ అంతా మనలోకి వెళ్ళి మనకు అంతా మంచే జరుగుతుందట.3.సీనామోనుమ్ కంపోరా అనే వృక్షం నుంచి తీసే పదార్థాలతో కర్పూరం తయారు చేస్తారు.దీని నుంచి వచ్చే పొగను పీల్చడం వ్ల మనకు ఎన్నో రకాల ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయట.4.కర్పూరం వెలిగించడం వల్ల పొగతో ఆస్తమా,టైపాయిడ్,తట్టు,ఆందోళన,తత్తరపాటు,హిస్టీరియాచకీళ్ళ నొప్పులు,వంటి సమస్యలు తొలిగిపోతాయట.5.హారతి పొగవల్ల చుట్టూ వాతావరణంలో ఉండే బాక్టీరియా,క్రిములు,వైరస్‌లు తొలగిపోతాయట.6.అంతేకాకుండా దీని నుంచి జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుందట. చర్మ సంబంధ సమస్యలు తొలగిపోతాయట.7.కర్పూరాన్ని వెలిగిస్తే అది ఎలాగైతే పూర్తిగా మండిపోతుందో అలాగే దానికి ఎదురుగా నిలబడి పూజ చేసిన వారిలో ఉన్న ఈగో కూడా అలాగే మండిపోతుందట. ఈ క్రమంలో అలాంటి వారు పరిశుద్ధులవుతారట.

**మనం జీవించి ఉండగానే భౌతిక జగత్తు నుండి ఆత్మిక జగత్తులోకి ప్రవేశించడం సాధ్యమే.**



# అక్టోబర్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రివమ్ సౌజన్యంతో)

| | |
|---|---|
| **మేషం :**  | **ర**విగ్రహ శుభస్థితి వల్ల ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ ఆత్మస్థైర్యంతో అనుకున్నది సాధిస్తారు. దేహారోగ్యం కలదు.వస్త్ర,ధాన్యాధి లాభాలు కలవు.కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. ప్రతీ విషయంలోనూ ఆచీ, తూచి వ్యవహరించాలి.ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోంచి చూడకండి. ఆ ధోరణి అపార్థాలకు దారి తీస్తుంది.కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి.కుజ,బుధ,శుక్ర గ్రహాల ధ్యానశ్లోకాలు పఠించి,ఉత్త ఫలితాలు అందుకోండి. |
| **వృషభం:**  | **బు**ధుని శుభస్థితి వల్ల మాతృసౌఖ్యం,సంతోషం,ధనధాన్య వృద్ధి,బుద్ధిబలం,కార్యసిద్ధి,రవి,కుజ,శుక్ర గ్రహాల దోషం ఉంది.బంధుమిత్రులతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.చంచలబుద్ధి స్వభావం ఇబ్బంది పెడుతుంది. రవి,కుజ,శుక్ర గ్రహాల ధ్యానశ్లోకాల స్తోత్రం కారణంగా విచారపరమైన ఆస్థి స్వాధీనంలోకి రావడమే గాక సత్ఫలితాలకూ దారి చూపుతుంది. |
| **మిధునం:**  | **శు**క్రగ్రహ శుభస్థితి వల్ల లాభం,సుఖం,భోజన సౌఖ్యం ఉంటుంది. రవి,కుజ,బుధ గ్రహాల వల్ల కుటుంబ వ్యక్తులతో సమాచార లోపం రాకుండా చూసుకోవాలి.మోసకారి మనుషులకు దూరంగా ఉండాలి.మనోవిచారం కలుగుతుంది. ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి.ఎలాటి పరిస్థితుల్లోనూ బుధ గ్రహాల ధ్యానశ్లోకాల స్తోత్ర కారణంగా విచారపరమైన మనసు స్వాధీనంలోకి రావడమే గాక సత్ఫలితాలకూ దారి చూపుతుంది. |
| **కర్కాటకం:**  | **ర**వి,కుజ,బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల ఆరోగ్యం సహకరిస్తుంది.బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. కుటుంబసభ్యులకు మంచి జరుగుతుంది.అనుకున్న పని నెరవేరుతుంది.వస్త్రలాభం,ధన,ధాన్య లాభాలు కలవు. యశస్సు,మనోల్లాసం,ధర్మసిద్ధి కలుగుతాయి.గొప్పవారిని కలుస్తారు.మీ బుద్ధిబలంతో అందరి ప్రశంసలు అందు కుంటారు. గౌరవ సన్మానాలు పొందుతారు. |
| **సింహం :**  | **శు**క్ర గ్రహ శుభస్థితి వల్ల వ్యాపారంలో రాణిస్తారు.ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.శత్రువులపై విజయం సాధిస్తారు. రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. గౌరవం తగ్గుతుంది. చెడు సావాసాల వల్ల ఇబ్బందులు వస్తాయి,స్వల్ప అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.మనసు చెడుదారి వైపు మళ్లుతుంది.అయినవారే ఇబ్బంది పెడతారు.మనస్తాపం చెందు తారు.వివాదస్పద విషయాల్లో పాల్గొనడం సరి కాదు.రవి,కుజ,బుధ గ్రహాల స్తోత్ర పఠనం వల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథం వైపు వెళ్లగలుగుతారు. |
| **కన్య :**  | **శు**క్ర గ్రహ శుభస్థితి వల్ల కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు.కీర్తి పెరుగుతుంది.వస్త్రలాభం ఉంది. రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. బంధుమిత్రులతో వైరం సూచికం.ఖర్చులు పెరుగుతాయి.విచారం,చిన్నపాటి అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ఆవేశపూరిత నిర్ణయాలు వద్దు. రవి, కుజ, బుధ గ్రహాల ధ్యానశ్లోకాలు పఠించి ఉత్తమ ఫలితాలు అందుకోండి. |
| **తుల :**  | **కు**జ,బుధ గ్రహాల శుభస్థితి వల్ల ఉత్సాహంతో పనిచేసి తలపెట్టిన కార్యాల్లో విజయం సాధిస్తారు.ధనలాభం పరిపూర్ణంగా ఉంది.సంతోషకరమైన వార్తను వింటారు.ఆత్మీయుల సలహాలు ప్రశాంతతను ఇస్తాయి.రవి గ్రహ దోషం ఉంది.స్థాన చలన సూచన.దైవానుగ్రహంతో ఆపదల నుండి బయటపడతారు. రవి గ్రహ ధ్యాన శ్లోకం చదివితే మంచి జరుగుతుంది. |
| **వృశ్చికం:**  | **ర**వి గ్రహ శుభస్థితి వల్ల ఆచార సంప్రదాయాలను గౌరవిస్తారు.ఇంట్లో శుభ కార్యాలు జరుగుతాయి.ఆకస్మిక ధనలాభం కలుగుతుంది.కుజ,బుధ,శుక్ర గ్రహ దోషం ఉంది. పనుల్లో వేగం అవసరం.లక్ష్యసాధనలో నలుగురిని కలుపుకు పోవాల్సిన అవసరం ఉంది. చిన్నపాటి అనారోగ్య సమస్యలు వంటివి బాధిస్తాయి.చెడు సాహవాసాలకు దూరంగా ఉండండి.కుజ,బుధ,శుక్ర గ్రహాల ధ్యాన శ్లోకాల స్తోత్ర పఠన కారణంగా విచారపరమైన మనసు స్వాధీనంలోకి రావడమే గాక,సత్ఫలితాలకూ దారి చూపుతుంది. మిగతా ప్రక్క పేజీలో . . . |


34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు :**



రవి,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల గత మాసం కంటే మెరుగైన ఫలితాలుంటాయి. ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది.పెద్దల అండదండలు లభిస్తాయి.అనుకున్న పనిని విజయవంతంగా పూర్తి చేస్తారు.ధన లాభం కలుగుతుంది. బంధుమిత్రులను కలుస్తారు.ఆరోగ్యం బాగుంటుంది.కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాలు పఠించి,ఉత్తమ ఫలితాలు అందుకోండి.

**మకరం :**



రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. చేపట్టే పనిలో ఆటంకాలు ఎదురైనా అధిగమించే ప్రయత్నం చేస్తారు. సంబంధంలేని విషయాల్లో తల దూర్చరాదు.మనశ్శాంతిని మింగేసే సంఘటనలు చోటుచేసుకుంటాయి.బంధువులతో విభేదాలు రాకుండా చూసుకోవాలి.ధనం పొదుపుని పాటించాలి.రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల స్తోత్ర పఠనం వల్ల విజయపథం వైపు వెళ్ళగలుగుతారు.

**కుంభం :**



కుజ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల పనిలో శీఘ్ర విజయం లభిస్తుంది.చిత్తశుద్ధితో పనిచేసి ప్రశంసలు అందుకుం టారు.ధర్మబద్ధంగా ముందుకెళతారు.కొన్ని విషయాల్లో ధైర్యంగా వ్యవహరిస్తారు.రవి,బుధ గ్రహాల దోషం ఉంది.ఆచీ తూచి నిర్ణయాలు తీసుకోవాలి.శత్రువులు పెరుగుతారు.ప్రయాణాలకు సమయం వృథా అవుతుంది.దుర్వార్తలు వినాల్సి వస్తుంది.ఆర్థిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడాలి.ఆరోగ్యం ఫర్వాలేదు.రవి,బుధ గ్రహాల ధ్యానశ్లోకాలు పఠించి ,ఉత్తమ ఫలితాలు అందుకోండి.

**మీనం :**



బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల మనోధైర్యంతో అద్భుతమైన విజయాలు సాధిస్తారు.వస్త్ర,ధాన్య లాభాలు ఉం టాయి.పండితులతో విజ్ఞాన సంబంధమైన విషయాలు చర్చిస్తారు.ఆలోచనా పరిధి పెంచుకుంటారు.బంధుమిత్రులను కలుస్తారు.రవి,కుజ గ్రహాల దోషం ఉంది.బద్ధకాన్ని విడనాడాలి.చైతన్యవంతంగా పనిచేయాలి.అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి.చిరునవ్వుతో కష్టాలను దూరం చేసుకోవచ్చని మరకండి.రవి,కుజ స్తోత్ర పఠనం వల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథం వైపు వెళ్లగలుగుతారు.




# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.** మహేష్‌కుమార్, 23-9-1884, కౌండిన్య, పుబ్బా-1వ పాదం, యం. యస్.సి., (ఫిజిక్స్),6.0",చామనచాయ,ఫిజిక్స్ లెక్చరర్, నెలకు రూ. 35 వేలు,నవోదయ,గూడూరు,**కా.వి:** డిగ్రీ, **కాంటాక్టు:** జె.వి.యస్.యస్.శాస్త్రి, ఏ.యస్.ఐ.పోలీస్,ఏ.పి.పోలీస్ కమ్యునికేషన్స్,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912890847,జె.వి.ఆర్.కే.మూర్తి: 9866862915.

**2.** మామవరం వేంకట సింధితా కుమార్‌శర్మ,13-5-1990,వైదీకులు, కౌండిన్యస,మూల-1వ పాదం,




యం.ఏ.,( ప్రైవేట్)అర్చకత్వము-శ్రీఆంజనేయ స్వామి గుడి,నెలకు.రూ. 30వేలు,5.5",ఎరుపు రంగు,**కా.వి:** ఇంటి పని చేసుకోగల,పదవ తరగతి చదివినా చాలును,**కాంటాక్టు:** మాయవరం వేంకట సింధతా కుమార్‌శర్మ, ఆంజనేయ స్వామి గుడి పూజారి,రైల్వే రోడ్డు,నరసరావుపేట, గుంటూరుజిల్లా, సెల్:99899 60869, 9963507941.

**3.** ఆరువేల నియోగి,డా॥ బండారుపల్లా ప్రసాదరావు,10-12-1985,ఉ॥10.15,ఉత్తర-3వ పాదం, కన్యా,5.5",చామనఛాయ,బి.కామ్,టైప్ హయ్యర్,యం.యస్.ఆఫీస్,ఎలక్ట్రీషియన్,కాంటాక్టు లేబర్, నెలకు.రూ. 15వేలు,**కా.వి:** ఇంటర్/డిగ్రీ,మంచి,మంచి కుటుంబం,**కాంటాక్టు:** బి. సత్యనారాయణ,రిటైర్డ్ యం.ఆర్.ఓ,4-4-10/1,యస్.బి.ఐ.దగ్గర,పుట్టంవారి వీధి,సత్తెనపల్లి-522403.సెల్:9959027778, ఫోన్:08641-233589.



**4.** చింతకుంట కనమనపల్లి శ్రీనివాసమూర్తి విజయకుమార్,13-11-1979, నియోగి,నందవరీక, గౌతమస,ముఖ-1వ పాదం,బి.యస్.సి,కంప్యూటర్ డిప్లొమా,5.8",చామనచాయ,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నెలకు.రూ.లక్షా యాభై వేలు,**కా.వి:** ఏదైన డిగ్రీ,ఉద్యోగి,ఉద్యోగం లేకపోయినా ఫర్వాలేదు, **కాంటాక్టు:** కె.యస్.శ్రీనివాసమూర్తి,4047,23వక్రాస్,బెంగళూరు-78,ఫోన్: 080-26719019, సెల్: 9845695248.

**5.** పిసుపాటి సోమశేఖరశర్మ,9-3-1978,వెలనాడు,భరద్వాజస,పూర్వాభద్ర, బి.ఏ.,5.7",తెలుపు, వాస్తు,



జ్యోతిష్యం,నెలకు రూ. 50వేలు,**కా.వి:** కనీస విద్యార్హత (పదవ తరగతి),**కాంటాక్టు:** పి.వి.క్రిష్ణ మూర్తి,30-265/5/8,దీనదయాళ్ నగర్,పాత సఫిల్ గూడ,ఆర్.కె.పురం,సికింద్రాబాద్-500056, తెలంగాణ రాష్ట్రం,సెల్:9245709127,9493055732.

**6.** కాశావర్ఝుల వెంకట లక్ష్మీనరసింహమూర్తి,7-12-1979,ఉదయం.7.15,పునర్వసు-4వ పాదం,కర్కాటక రాశి,నల్లగొండ,చామనచాయ,5.4",యం.కామ్,మల్టీనేషనల్ కంపెనీ,ఎకౌంట్సు ఆఫీసర్,(ఇన్‌కంటాక్స్), హైదరాబాద్, నెలకు.రూ.45వేలు,**కా.వి:** డిగ్రీ చదివిన అమ్మాయి,సంఅంప్రదాయం కలిగిన మంచి కుటుంబం,శాఖాభేదం లేదు, **కాంటాక్టు:** కె.ఆంజనేయులు,ప్లాట్ నెం.44,పద్మావతి కాలని,పానగల్ రోడ్,నల్లగొండ- 508001.సెల్: 916004 2991,ఫోన్:08682-225418.

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్

శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.



## వరులు:

**1.ఆత్రేయస,**వివైదికి,గోపకృష్ణ,1-8-1982,5.7", బి.యస్.సి., ఈ.సేవ కౌంటర్,యల్.ఐ.సి.ఏజెంటు, పౌరోహితం, నెలకు.రూ.30వేలు ఆదాయం,**కా.వి:** 10నుండి డిగ్రీ వరకు,శాఖాబేదం లేదు,**కాంటాక్టు:** ఇరువంటి మోహన్‌శాస్త్రి,అచ్చంపేట,మహబూబ్ నగర్,సెల్:9490204296.

**2.హరితస,**వైదీకి,తెలగాణ్య,తిప్పావఝ్ఝుల పవన్ కుమార్, 3-11-1980,ఉత్తర,5.11",బి.ఏ., చామన ఛాయ,కంప్యూటర్ ఆపరేటర్,గృహిణి,**కా.వి:** గృహిణి, డిగ్రీ వరకు,శాఖ బేధం లేదు, **కాంటాక్టు:** సదాశివరావు, పాత గుంటూరు,సెల్:9291 6291 80.

**3.**దైవర్సీ,కౌశికస,వైదీకి,వెలనాడు,అంబడిపూడి శ్రీనివాసు,2-5-1987,ఉదయం.4గంటలకు, మంథని, మృగశిర-4,బి.టెక్,సాఫ్ట్‌వేర్,సొంత ఇఌ ౣకలవు,వ్యాపారం, **కావి:** శాఖాబేధం లేదుడిగ్రీ,. **కాంటాక్టు:** శివప్రసాద్,హైదరాబాద్,ఫోన్: 040 2762 6859,సెల్:9866828956.

**4.శ్రీవత్సస,**వైదీకి,వెలనాడు,పోతుకుచ్చి శ్రీరామ కుమార్ మల్లిక్,26-5-1974,5.8",సొంత వ్యాపారం, **కా.వి:** గృహిణి,శాఖా బేధం లేదు,,**కాంటాక్టు:** కామేశ్వరరావు,హైదరాబాద్,ఫోన్:040-23040201, సెల్: 9705191005.

.

## వధువులు:

**1.,వైదికి,వెలనాడు,**కామకాయన విశ్వామిత్ర, ఇరువంటి సౌందర్య,23-5-1995,ఉత్తరాభద్ర, బి.టెక్, 5.5" **కా.వి:** డిగ్రిపైన, గవర్నమెంటు లేక ఇతర ఉద్యోగం, **కాంటాక్టు:** మనోహరశాస్త్రి,అచ్చంపేట, మహబూబ్‌నగర్,సెల్: 9490204296.

**2.**కాశ్యపస, నందవరీక, సుంకేసుల అనూష ,30-10- 1995,5.0", స్వాతి-4, యం.టెక్,సాఫ్ట్‌వేర్,హైదరాబాద్,**కా.వి:** పి.జి.సాఫ్ట్‌వేర్,మంచి ఉద్యోగం, **కాంటాక్టు:** రాము, టెలిఫోన్ శాఖ,మహబూబ్‌నగర్,సెల్: 949130 7175, ఫోన్:08542-247577.

**3.**శ్రీవత్సస,మధ్వ,యు.స్వాతి,7-6-1992,రాత్రి.7.40ని॥లకు,పుబ్బ, 5.1",బి.టెక్,ఐ.టి,సాఫ్ట్‌వేర్,వార్షికంగా రూ.6. 30లక్షలు, **కా.వి:** శాఖ/ఉపశాఖ, సాఫ్ట్ వేర్,/ గవర్నమెంటు ఉద్యోగం, **కాంటాక్టు:** వి.వి. కృష్ణ,హైదరాబాద్,సెల్:9014120091,8700333.

**4.**జమదగ్ని,మధ్వ,అమిస ప్రతినిధి,19-2-1986,మృగశిర-3, బి.టెక్, కంప్యూటర్,యమ్.బి.ఏ.,హెచ్.ఆర్,డేటా,హైదరాబాద్,**కా.వి:** శాఖా బేధం లేదు,మంచి ఉద్యోగం,**కాంటాక్టు:** జి.యస్.ప్రతినిధి, హైదరాబాద్,సెల్: 9985190286,ఫోన్: 040-27731659.

**5.**శ్రీవత్సస,ఆరువేల నియోగులు,మల్లాప్రగడ దీపిక,6-1-91, రాత్రి. 11.45,ఉత్తర-4,5.4",యం.టెక్,ఐ.టి,హైదరాబాద్,సాఫ్ట్‌వేర్,వార్షికంగా రూ.13.2లక్షలు,**కా.వి:** తగిన ఉద్యోగం,శాఖబేధం లేదు,**కాంటాక్టు:** శోభ(తల్లి),ఉయ్యూరు,సెల్: 8676235017,970394 6662. 95028 89221.

**ఇంటర్‌నెట్‌లో**
**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**
యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో
"యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/
అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల
పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో
ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను
ఉచితంగా మీకు పంపబడుతుంది.
కేవలం **రూ.1050/-** మాత్రమే.
**వివరాలకు:** సెల్:9966250595

# వివాహ పరిచయవేదికల సమాచారం

ప్రకాశంజిల్లా కనిగిరి లోని జవహర్‌వీధిలోగల శ్రీహనుమాన్ బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం వారు అక్టోబరు 16వతేదీన ఉదయం.8గంటల నుండి సాయంత్రం.4గంటల వరకు అద్దంకి గోపాలరావు వీధిలోని గీతామందిరంలోగల శ్రీవేంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపంలో తృతీయ వార్షిక బ్రాహ్మణ వధూవర పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు కేంద్ర నిర్వాహకులు మంచెళ్ళ కామేశ్వర ప్రసాద్,జి.వి.మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు: 9885516603,

## వివాహ పరిచయవేదికల సమాచారం ఉచితంగా ప్రచురిస్తాం!

తెలంగాణ,ఆంధ్ర,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలలో వున్న తెలుగువారి వివాహపరిచయవేదిక నిర్వాహకులు వారి వివాహ పరిచయవేదికల వివరాలను పంపితే ఉచితంగా ప్రచురిస్తాం. నిర్వాహకులు వారు ప్రచురించిన కరపత్రం (పాంప్లెట్) లేదా తమ లెటర్ హెడ్‌పై వివరాలు వ్రాసి పంపితే మేము యజ్ఞోపవీతం పత్రికలో ప్రచురిస్తాం!

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి !!**

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-ఫోటోతో 6నెలలకు రూ.800/- చెల్లించాలి.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:..........................................................................................
పుట్టిన తేది:..........................
నెల:..............................సంవత్సరం:..................................
శాఖ.................................. గోత్రం:..............................
నక్షత్రం:...................................
చదువు:........................................
ఎత్తు:...................................రంగు:............................
ఉద్యోగ వివరాలు:.....................................................జీతం వివరాలు (నెలకు)రూ..................
కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.......................................................................
..........................................................................................................................
పూర్తి చిరునామా::-....................................................................................................
..........................................................................................................................
ఫోన్:.............................. సెల్:...................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# యజ్ఞోపవీతం

## ప్రకటనదారులకు అద్భుత అవకాశం !

ఒక ప్రకటన ధరకే రెండో మాసంలో ప్రకటన ఉచితంగా పొందండి !

ఇది మల్టీకలర్‌కు వర్తిస్తుంది. బ్లాక్ & వైట్ రూ. 250/-ల నుండి రూ. 10,000/-ల (కలర్) వరకు అవకాశం కలదు. (వెనుక పేజీ మినహా)

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595

## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




\+




=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licensed to Post Without Prepayment No. PMGK/RNP/Yagnopaveetham-2016-2018 Despatch Date : every Month 4th
October 2016 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. LPNP/YY/NDL-2/1-1-2014 to 31-12-2016

# బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్

రిజిష్టర్డు : 1996

మచిలీపట్నం - 521 001. కృష్ణా జిల్లా.

Website : www.brahmined.org

పేదలు, ప్రతిభావంతులునగు బ్రాహ్మణ బాలబాలికలకు గత 19 సంవత్సరములుగా మా సంస్థ ఆర్థిక సహాయమునందించుచున్నది. ఈ సంవత్సరము కూడా మార్చి - ఏప్రియల్ 2016 సం॥లో జరిగిన ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారముగా ప్రస్తుతము విద్యనభ్యసించుచున్న విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనములు అందజేయగలము. వైద్య విద్యార్థులు, పోస్టు గ్రాడ్యుయేషన్ తర్వాత రీసెర్చి చేయుచున్న బ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులు కూడా సహాయము పొందగలరు. 2015-2016 విద్యా సంవత్సరములో వేదములో క్రమపాఠీ/ఘనాపాఠీ పట్టా పొందిన బ్రాహ్మణ బాలకులు, సంగీతములో డిప్లొమా/డిగ్రీ పొందిన బ్రాహ్మణ బాలబాలికలకు కూడా ఆర్థిక సహాయము లభించును.

అదే విధముగా సంస్కృతములో మరియు ఆంగ్లములో ప్రత్యేక ప్రతిభగల విద్యార్థులు, సంస్కృత కళాశాలలలో ఉత్తమ విద్యార్థులు కూడా ఉపకార వేతనములు పొందగలరు. దరఖాస్తు పత్రములకై ఈ క్రింది చిరునామాకు ది.22-11-2016 లోపున రూ.5/-లు విలువ గల స్టాంపుల కవరును పంపి పొందవచ్చును.

దరఖాస్తు పత్రము కోరు అభ్యర్థులు తమ పేరు, తండ్రి పేరు (తండ్రి లేని యెడల సంరక్షకుడు) చదువుచున్న తరగతి, విద్యాలయము పేరు తెలియజేయవలెను. ఉత్తర ప్రత్యుత్తరములు పోస్టు ద్వారా జరుపవలెను, కొరియర్ ఉపయోగించరాదు.



అడ్రసు :
**బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్**
4-371, శివరామకృష్ణ నిలయం, గొడుగుపేట, మచిలీపట్నం-521 001. కృష్ణా జిల్లా.
ఫోన్ : 08672-224967 Website : www.brahmined.org

**గమనిక :**

- రీసెర్చ్ విద్యార్థులు తమ గైడ్ వద్ద నుండి పరిశోధన సంతృప్తిగా జరుగుచున్నట్లు సర్టిఫికేట్ జతపర్చవలెను.
- ఉద్యోగము చేయు అభ్యర్థులు ఈ సహాయమునకు అర్హులుకారు.

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK.